జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | శుక్రవారం 17 అక్టోబర్ 2025 | సంపుటి: 18 | సంచిక: 222 | పేజీలు: 12 | వెల: రూ.5

RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , ఆశ్వయుజ మాసము , దక్షిణాయణము , శరద్ రుతువు , సూర్యోదయం : 06:09 AM , సూర్యాస్తమయం : 06:00 PM. దిన ఆనందాది యోగము : కాలయోగము , ఫలితము: అవమానములు, పనికిరాని వాళ్ళ పరిచయాలు

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

రష్యా నుంచి ఇక భారత్ చమురు కొనదు

మోడీ నాతో చెప్పి..హామీ కూడా ఇచ్చారు

మరోమారు ట్రంప్ సంచలన వ్యాఖ్యలు

వాషింగ్టన్,అక్టోబర్16(ప్రజాజ్యోతి): రష్యా నుంచి భారత్ చమురు కొనుగోళ్లపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇకపై రష్యా నుంచి

మిగతా 1 2లో..

జూబ్లీహిల్స్‌లో బోగస్ ఓట్లపై విచారణ

ఇప్పుడు ఈసీకి ఆదేశాలు ఇవ్వలేం: హైకోర్టు

హైదరాబాద్,అక్టోబరు16(: జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో బోగస్ ఓట్లపై మాజీ మంత్రి కేటీఆర్, జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత దాఖలు చేసిన పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టులో వాదనలు ముగిశాయి. పిటిషన్లపై న్యాయస్థానం కీలక

మిగతా 2లో..

జీఎస్టీ సంస్కరణలతో పేదలకు మేలు

ఓకల్ ఫర్ లోకల్ నినాదంతో సాగాలి

- డ్రోన్ టెక్నాలజీలో కర్నూలుకు స్థానం
- ఆవిష్కరణలకు కేంద్రంగా ఆంధ్రప్రదేశం
- గూగుల్ రాకతో విశాఖ దశ మారతుంది
- రాష్ట్రంలో బాబు, పవన్‌ల విజనరీ నాయకత్వం
- కర్నూలు సభలో ప్రధాని మోడీ ప్రసంగం
- సూపర్ జీఎస్టీ.. సూపర్ సేవింగ్స్ ప్రారంభం
- 21వ శతాబ్దం మోడీదే.. సందేహం లేదు
- మోడీలాంటి నేత ఉండడం మన అదృష్టం
- కర్నూలు సభలో సీఎం చంద్రబాబు ప్రశంసలు
- శ్రీశైలంలో స్వామి అమ్మవార్లను దర్శించుకున్న మోడీ
- ప్రత్యేక పూజల్లో పాల్గొన్న స్వామికి రుద్రాభిషేకం
- పూర్ణకుంభంతో స్వాగతించి.. ఆశీర్వించిన పండితులు

కర్నూలు,అక్టోబరు16:
జిఎస్టీ సంస్కరణలతో పేదలకు మేలు జరుగుతోందని, అయితే అది ఓకల్ ఫర్ లోకల్ కావాలని ప్రధాని మోడీ అభిలషించారు. డ్రోన్ టెక్నాలజీకి కర్నూలు కేంద్రం కాబోతోందన్నారు. మరోవైపు.. ఆపరేషన్ సిందూర్ ప్రపంచానికి మన సైనిక బలాన్ని నిరూపించింది. అందులో దేశీయ టెక్నాలజీ అద్భుతంగా పనిచేసిందన్నారు. ఇది మన ఆత్మనిర్భరతకు గర్వకారణమన్నారు. కర్నూలు శివారులోని నన్నూరు వద్ద 'సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్' పేరుతో ఏర్పాటు చేసిన బహిరంగ సభకు సీఎం చంద్రబాబు, గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, నారా లోకేశ్ తదితరులు హాజరయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల నిర్మించిన, నిర్మించబోతున్న రూ.13,429 కోట్ల విలువైన ప్రాజెక్టులకు ప్రధాని నరేంద్రమోదీ వర్చువల్‌గా ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ .. ఆత్మగౌరవం, సంస్కృతికి నిలయంగా ఆంధ్రప్రదేశ్ ఉందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. సైన్స్, ఆవిష్కరణల కేంద్రంగా ఆంధ్రప్రదేశ్ ఉంది.

మిగతా 2లో..

సుప్రీంలో చుక్కెదురు

బీసీ రిజర్వేషన్లపై ప్రభుత్వానికి దక్కని ఊరట

బీసీ రిజర్వేషన్లపై రాష్ట్ర ప్రభుత్వం వేసిన స్పెషల్ లీవ్ పిటిషన్ (ఎస్ఎల్పీ) విచారణకు సుప్రీంకోర్టు నిరాకరించింది. హైకోర్టులో పెండింగ్‌లో ఉన్నందున విచారణకు స్వీకరించలేమని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. సుప్రీంకోర్టు ఆదేశాలతో సంబంధం లేకుండా తదుపరి విచారణ చేపట్టాలని హైకోర్టుకు సూచించింది. మెరిట్స్ ప్రకారం విచారణ కొనసాగించాలని హైకోర్టుకు సుప్రీంకోర్టు సూచించింది. కావాలనుకుంటే ప్రభుత్వం పాత రిజర్వేషన్లపై ఎన్నికలకు వెళ్లవచ్చని సూచనలు చేసింది. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ జారీ చేసిన జీవో 9పై హైకోర్టు విధించిన స్టేను సవాల్ చేస్తూ తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టులో ఎస్ఎల్పీ దాఖలు చేసిన విషయం తెలిసిందే. హైకోర్టు ఈ నెల 9న జారీ చేసిన మధ్యంతర ఉత్తర్వులను సవాల్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం 13వ తేదీన పిటిషన్ దాఖలు చేసింది. అత్యవసర పరిస్థితుల దృష్ట్యా 16, 17వ తేదీల్లో ఏదో ఒకరోజు ఈ అంశంపై విచారించాలని మంగళవారం సుప్రీంకోర్టు రిజిస్ట్రార్ ముందు మెన్షన్ చేసింది. రాష్ట్ర ప్రభుత్వం కోరినట్లుగానే రిజిస్ట్రీ ఈ కేసును నేటి విచారణ జాబితాలో చేర్చింది. అయితే సుప్రీంకోర్టు దీనిపై విచారణకు నిరాకరించింది.

- స్పెషల్ లీవ్ పిటిషన్‌పై విచారణకు సుప్రీం తిరస్కరణ
- పాత పద్ధతిలోనే ఎన్నికలకు వెళ్లాలని సూచన
- హైకోర్టు విచారణపై జోక్యం చేసుకోలేమన్న ధర్మాసనం
- 50శాతం మించి రిజర్వేషన్లను ఆమోదించలేమని వ్యాఖ్య
- ప్రభుత్వం తదుపరి కార్యాచరణపై సర్వత్రా ఉత్కంఠ

న్యూఢిల్లీ,అక్టోబర్16(ప్రజాజ్యోతి): సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వానికి చుక్కెదురైంది. బీసీ రిజర్వేషన్లపై రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్ ఎస్ఎల్పీని సర్వోన్నత న్యాయస్థానం కొట్టేసింది. 50 శాతం రిజర్వేషన్లతోనే ఎన్నికలకు వెళ్లండని ప్రభుత్వానికి సుప్రీంకోర్టు సూచించింది. పాత రిజర్వేషన్లతో ఎన్నికలకు వెళ్లాలని సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించింది. సుప్రీంకోర్టు ఆదేశాలతో సంబంధం లేకుండా తదుపరి విచారణ చేపట్టాలని ధర్మాసనం హైకోర్టుకు సూచించింది. స్థానిక ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల అంశంపై తెలంగాణ ప్రభుత్వం దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్‌ను విచారణకు సుప్రీంకోర్టు నిరాకరించింది. ఈ అంశం హైకోర్టులో పెండింగ్‌లో ఉన్నందున విచారణకు స్వీకరించలేమని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. తమ ఆదేశాలతో సంబంధం లేకుండా తదుపరి విచారణ చేపట్టాలని.. మెరిట్స్ ప్రకారం విచారించాలని హైకోర్టుకు సూచించింది. కావాలనుకుంటే పాత రిజర్వేషన్ల ఆధారంగా స్థానిక ఎన్నికలకు వెళ్లవచ్చని పేర్కొంది. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ జారీ చేసిన జీఓ 9పై హైకోర్టు విధించిన స్టేను సవాల్ చేస్తూ తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టులో ఎస్ఎల్పీ దాఖలు చేసిన విషయం తెలిసిందే. హైకోర్టు ఈ నెల 9న జారీచేసిన మధ్యంతర ఉత్తర్వులను సవాల్‌చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం 13వ తేదీన పిటిషన్ దాఖలుచేసింది. అత్యవసర పరిస్థితుల దృష్ట్యా 16, 17వ తేదీల్లో ఏదో ఒక రోజు ఈ అంశంపై విచారించాలని మంగళవారం సుప్రీంకోర్టు రిజిస్ట్రార్ ముందు మెన్షన్ చేసింది. రాష్ట్ర ప్రభుత్వం కోరినట్లుగానే రిజిస్ట్రీ ఈ కేసును గురువారం విచారణ జాబితాలో చేర్చింది. అయితే సుప్రీంకోర్టు దీనిపై విచారణకు నిరాకరించింది. ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహతాతో కూడిన ధర్మాసనం గురువారం విచారణ జరిపింది. రాష్ట్ర ప్రభుత్వం తరఫున అభిషేక్ సింఘ్వీ వాదనలు

మిగతా 2లో..

విలువలు మరిచి..

- ఫ్యూస్, లైక్స్‌తో సోషల్ మీడియాలో ఫేమస్
- ఫ్యూస్ మాయలో విలువలు మరిచిపోతే ఎలా?
- చిన్నారుల భవిష్యత్‌ను పణంగా పెట్టడం సమంజసమా
- చిన్నారులతో అసభ్యకరమైన కంటెంట్ ఉంటే నేరం
- ఇలాంటి వాటిని తొలగించండి.. భవిష్యత్‌లో పెట్టకండి
- లేదంటే చట్టప్రకారం చర్యలు తప్పవని సిపి హెచ్చరిక

హైదరాబాద్,అక్టోబర్16(ప్రజాజ్యోతి): ఫ్యూస్ మాయలో పడి విలువలు మరిచిపోతే ఎలా అని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ యూ ట్యూబర్లను ప్రశ్నించారు. ఫ్యూస్, లైక్స్‌తో సోషల్ మీడియాలో ఫేమస్ అయ్యేందుకు చిన్నారుల భవిష్యత్‌ను పణంగా పెట్టడం

మిగతా 12లో..

మావోయిస్టులకు వరుస ఎదురుదెబ్బలు

ఛత్తీస్‌ఘడ్‌లో లొంగిన 170మంది మావోలు

లొంగినవారిలో వాసుదేవరావు తదితరులు

ఎక్స్‌వేదికగా వెల్లడించిన హోంమంత్రి అమిత్ షా

న్యూఢిల్లీ,అక్టోబర్16(ప్రజాజ్యోతి): మావోయిస్టులకు వరుసగా భారీ ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. మావోయిస్టు పార్టీకి దశాబ్దాలపాటు అత్యంత కీలక నేతగా వ్యవహరించిన

మిగతా 2లో..

స్కూలుకు కోటి విరాళం ఇచ్చిన మాజీ ఎమ్మెల్యే బిగాల

నిజామాబాద్,అక్టోబర్16(ప్రజాజ్యోతి): నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే బిగాల గణేశ్ గుప్తా మాక్లూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు రూ. కోటి విరాళం అందజేశారు. ఈ మేరకు గురువారం ఆయన తన సోదరుడు బిగాల మహేశ్‌తో కలిసి సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయానికి వచ్చి కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డికి కోటి రూపాయల విలువ గల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి అశోక్ పాల్గొన్నారు.

ప్రజాపాలన విజయోత్సవాలు..

- బీసీ రిజర్వేషన్లపై వెనక్కితగ్గేది లేదు
- న్యాయనిపుణులతో చర్చించి ముందుకు..
- స్థానిక ఎన్నికల్లో ముగ్గురు పిల్లల నిబంధన ఎత్తివేత
- కొత్తగా మూడు వ్యవసాయ కళాశాలు మంజూరు
- మెట్రో రెండోదశపై సీఎం ఆధ్వర్యంలో సబ్‌కమిటీ
- డిసెంబరు 1నుంచి ప్రజాపాలన విజయోత్సవాలు
- తెలంగాణ కేబినేట్ భేటీలో కీలక నిర్ణయాలు
- భేటీకి హాజరుకాని మంత్రి కొండా సురేఖ

హైదరాబాద్,అక్టోబర్16(ప్రజాజ్యోతి): బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల పెంపుపై సుప్రీంకోర్టులో వేసిన స్పెషల్ లీవ్ పిటిషన్ డిస్మిస్ కావడంతో తదుపరి కార్యాచరణపై కేబినెట్‌లో చర్చించారు. ఈ కేసును వాదించిన సీనియర్ న్యాయ వాదులు, న్యాయ నిపుణుల సలహాలు సూచనల మేరకు తదుపరి కార్యాచరణ చేపట్టాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. రెండు రోజుల్లో న్యాయ నిపుణుల అభిప్రాయాలతో నివేదిక ఇవ్వాలని అధికారులకు సీఎం రేవత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఈ విషయంలో వెనక్కి తగ్గేది లేదని, ముందుకు వెళ్లాలని కేబినేట్‌లో నిర్ణయించారు. ఇకపోతే స్థానిక ఎన్నికల్లో ముగ్గురు పిల్లలు ఉంటే పోటీ చేయకుండా తీసుకున్న నిర్ణయాన్ని ఎత్తివేస్తూ కేబినేట్ ఆమోదించింది. సిఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన గురువారం సచివాలయంలో జరిగిన కేబినేట్‌లోకీలక నిర్ణయాలు తీసుకున్నారు. వివరాలను సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మీడియాకు వివరించారు. ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు కావస్తున్నందున డిసెంబరు 1 నుంచి 9వ తేదీ వరకు ప్రజాపాలన - ప్రజా విజయోత్సవాలు నిర్వహించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. ప్రజా ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లయిన సందర్భంగా ఉత్సవాలు నిర్వహించాలని

మిగతా 2లో..

మీడియాకు ఎక్కి రచ్చ చేయవద్దు

- కొండాసురేఖకు మీనాక్షి సున్నిత హెచ్చరిక
- మహేశ్ గౌడ్, మీనాక్షిలతో సురేఖ భేటీ
- నా సమస్యలను కాంగ్రెస్ పెద్దలకు వివరించా
- పరిశీలించి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు

హైదరాబాద్,అక్టోబర్16(ప్రజాజ్యోతి): తెలంగాణ మంత్రి కొండా సురేఖతో ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ ఫోన్‌లో మాట్లాడారు. మీడియా ముందుకు వెళ్లవద్దని కొండా సురేఖకు ఆమె సూచించారు. కూర్చొని మాట్లాడదామని మీనాక్షి నటరాజన్ చెప్పినట్లు సమాచారం. మంత్రి కొండా సురేఖ ఓఎస్డీగా ఉన్న సుమంత్‌ను ఆ బాధ్యతల నుంచి ఇటీవల తప్పించిన విషయం తెలిసిందే. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని సిమెంటు కంపెనీల యాజమాన్యాలను ఆయన బెదిరించినట్లు ప్రభుత్వం దృష్టికి రావడంతో గట్టిగా వ్యవహరించాలని నిర్ణయించినట్లు

మిగతా 12లో..

సంపాదకీయం

తాయిలాలకు లొంగితే అంతే సంగతులు !

ఎన్నికల ముందు హామీలు ఇచ్చే వారిని ప్రజలు నమ్మడం మానేస్తే ప్రజాస్వామ్యం బోలపేతం అవుతుంది. అంతెందుకు అసలు నాయకుల హామీలను పట్టించుకోవద్దు. ప్రజలు ఈ విషయంలో చైతన్యం పొందాలి. ఉచిత పథకాలు, నగదు బదిలీల హామీలను దరిచేరకుండా చూసుకోవాలి. రాజకీయ నాయకులు హామీలు ఇవ్వడం కాదు..ప్రజలు తమ ఎజెండాను నాయకుల ముందు ఉంచాలి. గ్రామాల వారీగా ప్రజలే ఎజెండా విధించాలి. రోడ్లు వేస్తారా లేదా అడగాలి. మంచినీటి సరఫరా చేస్తారా లేదా నిలదీయాలి. ఇలాంటి సమస్యల ను ఏ గ్రామానికి ఆ గ్రామ ప్రజలే గుర్తించి నాయకులకు ఎజెండా నిర్దేశించాలి. కిలోరూపాయి బియ్యం, పెన్షన్లు, ఇందిరమ్మ ఇళ్లు వంటి వాటికి లొంగితే అంతే సంగతులు. అలా చేసి అధికారంలోకి వచ్చిన నేతలు రాష్ట్రాలను లూటీ చేసేస్తున్నారు.అందుకు తెలుగు రాష్ట్రాలు పక్కా ఉదాహరణ అని చెప్పవచ్చు. బీహార్‌లో పదేళ్లుగా అటుఇటుగా ఎన్‌డిఎ ప్రభుత్వమే నడుస్తోంది. నితీశ్ కుమార్ సిఎంగా పెద్దగా మార్పులకు శ్రీకారం చుట్టింది లేదు. అంతుకుముందు లాలూ ప్రసాద్ యాదవ్ కూడా కుటుంబ సంక్షేమానికే ప్రాధాన్యం ఇచ్చారు. లాలూ లేదా, నితీశ్ కుమార్‌లు పెద్దగా బీహార్‌లో ప్రభావితం చేసేంతగా పాలన సాగించలేదు. ఉత్తరాది రాష్ట్రాల్లో బీహార్ మొదటి నుండి రాజకీయంగా అత్యంత చురుకుగా ఉండే రాష్ట్రంగా గుర్తింపు పొందింది. బీహార్ ఓ రకంగా కళింగ రాజ్యంగా చెప్పుకోవాలి. పాటలీపుత్రాన్ని రాజధానిగా చేసుకుని మౌర్యులు పాలించారు. ఆర్య చాణక్యుడు అక్కడే ఉండేవారు. నలంద విశ్వవిద్యా లయం ఒకప్పుడు ప్రపంచానికి మార్గం చూపింది. ఇలాంటి నేల బీహార్‌లో ఇప్పుడు అరాచకం సాగుతోంది. ఇకపోతే రాజకీయంగా ఎంతో చైతన్యం కలిగిన నేల అది. అక్కడ చోటుచేసుకునే పరిణామాలు అనేక సందర్భాలలో దేశ వ్యాప్తంగా ప్రభావం చూపాయి. దేశ రాజకీయాలకు దిశా నిర్దేశం చేశాయి. బీహర్‌కు చెందిన జయప్రకాశ్ నారాయణ్ జనతా పార్టీని స్థాపించి దేశ రాజకీయాలను మలుపు తిప్పారు. ఈ నేపథ్యంలోనే అక్కడ జరగనున్న ఎన్నికలు ఆ రాష్ట్రానికే కాకుండా దేశానికే కీలకంగా మారాయి. మరోమారు ఎన్‌డిఎ అధికారం కోసం ఎత్తులు వేస్తోంది. వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ రాజకీయంగా తన అదృష్టాన్ని పరీక్షించుకోబోతున్నారు. బీహార్‌లో అధికారంలో కొనసాగడమే లక్ష్యంగా బిజెపి నేతృత్వం లోని ఎన్‌డిఎ కూటమి ఎన్నో అడ్డదారులు తొక్కుతోంది. హడావిడిగా చేపట్టిన ప్రత్యేక ఓటర్ల సవరణ (సర్)తో ఎన్నికల కమిషన్ స్వతంత్రత ప్రశ్నార్థకం గా మారింది. పెద్దఎత్తున ఓట్ చోరీ ఆరోపణలు వెల్లువెత్తాయి. వీటికి జవాబు ఇచ్చి, సందేహాలను నివృత్తి చేయాల్సిన ఎన్నికల కమిషన్ (ఇసి) గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రతిపక్షాలపై దాడికి దిగుతోంది. అయితే బంగ్లా చొరబాటు దారుల సమస్య కూడా తీవ్రంగా ఉంది. ఓటర్ల జాబితాపై కొనసాగుతున్న నిరసనల మధ్యే తుది జాబితాను, ఎన్నికల షెడ్యూల్‌ను ఇసి విడుదల చేసింది. ఈ షెడ్యూల్ ప్రకారం 243 మంది సభ్యులుగల బీహార్ శాసనసభకు నవంబర్ 6, 11 తేదీలలో పోలింగ్ జరగనుంది. 14వ తేదీన ఫలితాలు ప్రకటిస్తారు. మరోవైపు ఇసి విడుదల చేసిన ఓటర్ల తుది జాబితాపై కూడా దుమారం రేగుతోంది. ఈ జాబితాలోని చేర్పులు, తొలగింపులకు సంబంధించిన పూర్తి వివరాలను తమకు అందచేయడంతో పాటు, వాటిని క్షేత్రస్థాయి వరకు ప్రదర్శించాలని దేశ అత్యున్నత న్యాయస్థానం ఎన్నికల కమిషన్‌ను ఆదేశించింది. ఇకపోతే ఓట్ల తొలగింపు ఆరోపణలు చేస్తున్న రాహుల్ సక్రమంగా రుజువు చేయలేక పోయారు. సుప్రీం కూడా తొలగించిన ఓట్లకు సంబంధించి రుజువులతో అఫిడవిట్ వేయాలని సూచించినా వెనక్కి పోయింది. మరోవైపు ఎన్‌డిఎ కూటమిలో కీలక భాగస్వామిగా ఉన్న నితిష్ కుమార్ ఇప్పటికే 9 సార్లు ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. పదోసారి కూడా ఆ పదవిని ఆయన ఆశిస్తున్నారు. బిజెపి నేతలు ఆ విషయాన్ని తేల్చకుండా రాష్ట్రంలో ప్రభుత్వ వైఫల్యాలకు మాత్రం నితీష్‌ను పూర్తి బాధ్యుడిని చేస్తున్నారు. దీంతో క్షేత్రస్థాయిలో ఓటర్లను మభ్య పెట్టే కుతంత్రాలకు తెరతీస్తోందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. రాబోయే రోజుల్లో ఈ తరహా విన్యాసాలు మరింత జోరందుకోనున్నాయి. 2020లో జరిగిన ఎన్నికల్లో ఎన్‌డిఎ కూటమి కేవలం 0.2 శాతం ఓట్ల ఆధిక్యతను మాత్రమే సాధించింది. దీంతో త్వరలో జరగనున్న ఎన్నికలలో ప్రతి ఓటు కీలకంగా మారనుంది. అదే సమయంలో ప్రతిపక్షాల మధ్య గరిష్ట స్థాయిలో ఐక్యత పెరగాల్సి ఉంది. గత ఎన్నికల్లో చోటు చేసుకున్న తప్పులు మరోసారి జరగకుండా చూసుకోవడంతో పాటు, ప్రజలకు నమ్మకం ఇయ్యవలసిన బాధ్యత ప్రతిపక్షాలదే! అయితే అధికారమే పరమావధిగా అన్ని పార్టీలు విన్యాసాలు చేస్తున్నాయి. తాజాగా 7.42 కోట్ల మంది అర్హులైన ఓటర్లు ఉన్నట్లు ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ ప్రకటించారు. ఈ క్రమంలో బీహార్ అభివృద్ధికి ఏం చేస్తారన్న దానిపై రాజకీయ పార్టీల్లో స్పష్టత లేదు. కేవలం ఓట్లు కొల్లగొట్టి అధికారం దక్కించుకోవడం అందరిపనిగా మారింది. ఈ క్రమంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. నేతల కుయుక్తులను గమనించాలి. తమ ఓటును సక్రమంగా వినియోగించుకోవాలి. తాయిలాలు ఆశపడితే మరో ఐదేళ్లు లొంగిపోవాల్సి ఉంటుందని గుర్తించాలి.

జీఎస్టీ సంస్కరణలతో పేదలకు మేలు

మొదటిపేజీ తరువాయి..

ఏపీలో అనంత అవకాశాలతో పాటు యువతకు అపార శక్తి ఉంది. అహోబిలం నర్సింహస్వామి, మహానంది ఈశ్వరుడికి నమస్కరిస్తున్నా. మంత్రాలయం రాఘవేంద్రస్వామి అందరినీ ఆశీర్వదించాలని కోరుతున్నా. జ్యోతిర్లింగం సోమనాథుడి నేల అయిన గుజరాత్‌లో నేను జన్మించాను. విశ్వనాథుడి భూమి అయిన కాశీకి సేవ చేసే అవకాశం లభించింది. ఇవాళ శ్రీశైలం మల్లికార్జునస్వామి ఆశీస్సులు పొందానని అన్నారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్ రూపంలో ఏపీకి శక్తిమంతమైన నాయకత్వం ఉంది. ఏపీకి కేంద్ర ప్రభుత్వం పూర్తి మద్దతు ఉంది. 16 నెలలుగా రాష్ట్రంలో అభివృద్ధి శరవేగంగా జరుగుతోంది. డబుల్ ఇంజిన్ సర్కారు ఆధ్వర్యంలో రాష్ట్రం అపూర్వ ప్రగతి సాధిస్తోంది. దిల్లీ, అమరావతి వేగంగా అభివృద్ధి పథంలో సాగుతున్నాయి. 2047 నాటికి మన దేశం.. వికసిత్ భారత్‌గా మారుతుంది. 21వ శతాబ్దం.. 140 కోట్ల భారతీయుల శతాబ్దం అని ప్రధాని మోదీ అన్నారు. ప్రాజెక్టుల వల్ల రాష్ట్రంలో కనెక్టివిటీ బలోపేతం అవుతుంది. ప్రాజెక్టులతో పరిశ్రమలకు ఊతంతో పాటు జీవన ప్రమాణాలు మెరుగవుతాయి. ఏ దేశమైనా, రాష్ట్రమైనా అభివృద్ధి చెందాలంటే ఇంధన భద్రత కీలకం. ట్రాన్స్‌మిషన్ ప్రాజెక్టులతో దేశం ఇంధన సామర్థ్యం పెరుగుతుంది. గూగుల్ ఏఐ డేటా సెంటర్ ద్వారా సబ్ సీ గేట్‌వేగా ఏపీ మారుతుంది. ఈ ప్రాజెక్టు విశాఖను ఏఐ, కనెక్టివిటీ హబ్‌గా మారుస్తుంది. దీని ద్వారా భారత్‌తో పాటు యావత్ ప్రపంచానికి సేవలు అందుతాయి. భారత్ అభివృద్ధికి ఏపీ అభివృద్ధి చాలా అవసరం. అలాగే ఏపీ అభివృద్ధికి.. రాయలసీమ అభివృద్ధి అంతే అవసరం. ఈ ప్రాజెక్టులు రాయలసీమ లోని ప్రతి జిల్లాలో ఉద్యోగాలు సృష్టిస్తాయి. రాయలసీమ ప్రగతికి సరికొత్త ద్వారాలు తెరిపిస్తాయి. ప్రాజెక్టులతో పారిశ్రామిక అభివృద్ధి మరింత వేగవంతమవుతుంది. ఓర్వకల్లు, కొప్పర్తి పారిశ్రామిక కారిడార్లతో ఉపాధి అవకాశాలు పెరిగాయి. భారత్‌ను 21వ శతాబ్దపు తయారీ కేంద్రంగా ప్రపంచం చూస్తోంది. ఆత్మనిర్భర్ భారత్ సాధనకు ఆంధ్రప్రదేశ్ కీలకంగా మారనుంది. కాంగ్రెస్ ప్రభుత్వాలు ఏపీ సామర్థ్యాన్ని విస్మరించాయి. దేశాన్ని ముందుకు నడిపించే శక్తి ఏపీకి ఉంది. ఎన్‌డీఏ హయాంలో ఆంధ్రప్రదేశ్ ముఖచిత్రం మారుతోందని ప్రధాని అన్నారు. ప్రాజెక్టుల వల్ల రాష్ట్రంలో కనెక్టివిటీ బలోపేతం అవుతుందని.. ప్రాజెక్టులతో పరిశ్రమలకు ఊతంతో పాటు జీవన ప్రమాణాలు మెరుగవుతాయని వెల్లడించారు. ఏ దేశమైనా.. రాష్ట్రమైనా అభివృద్ధి చెందాలంటే ఇంధన భద్రత కీలకం అన్నారు ప్రధాని నరేంద్ర మోదీ.. ట్రాన్స్‌మిషన్ ప్రాజెక్టులతో దేశం ఇంధన సామర్థ్యం పెరుగుతుందన్న ఆయన గూగుల్ ఏఐ డేటా సెంటర్ ద్వారా సబ్ సీ గేట్‌వేగా ఆంధ్రప్రదేశ్ మారుతుందనే నమ్మకాన్ని వ్యక్తం చేశారు.. ఈ ప్రాజెక్టు విశాఖను ఏఐ, కనెక్టివిటీ హబ్‌గా మారుస్తుందని.. తద్వారా భారత్‌తో పాటు యావత్ ప్రపంచానికి సేవలు అందుతాయన్నారు.. భారత్ అభివృద్ధికి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చాలా అవసరం.. అలాగే ఏపీ అభివృద్ధికి.. రాయలసీమ అభివృద్ధి అంతే అవసరం అన్నారు భారత ప్రధాని.. అయితే, ఈ ప్రాజెక్టులు రాయలసీమలోని ప్రతి జిల్లాలో ఉద్యోగాలు సృష్టిస్తాయి.. రాయలసీమ ప్రగతికి సరికొత్త ద్వారాలు తెరుస్తాయని వెల్లడించారు.. ప్రధాని నరేంద్ర మోదీ సూపర్ జీఎస్టీ -సూపర్ సేవింగ్స్ సభా వేదికగా వివిధ ప్రాజెక్టులను వర్చువల్‌గా ప్రారంభించారు. రాష్ట్ర వ్యాప్తంగా రూ. 13,429 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు ప్రధాని మోదీ శ్రీకారం చుట్టారు. వర్చువల్ విధానం ద్వారా వివిధ అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు, రెండు ప్రాజెక్టులను జాతికి అంకితం చేశారు ప్రధాని. వీటిలో రూ. 9449 కోట్ల విలువైన 5 అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయగా.. రూ. 1704 కోట్ల విలువైన 8 అభివృద్ధి పనులను ప్రారంభించారు. రూ. 2276 కోట్ల విలువైన 2 ప్రాజెక్టులను జాతికి అంకితం చేశారు ప్రధాని మోదీ. వికసిత్ భారత్ లక్ష్యం సాధనకు.. మల్టీమోడల్ ఇన్‌ఫ్రా ప్రాజెక్టుల అభివృద్ధి. సబ్బవరం – షీలానగర్ హైవేతో కనెక్టివిటీ మరింత పెరుగుతుంది. ఓర్వకల్లు, కొప్పర్తి పారిశ్రామిక కారిడార్లతో ఉపాధి లభిస్తోంది. భారత్‌ను 21వ శతాబ్దపు తయారీ కేంద్రంగా ప్రపంచం చూస్తోంది. ఏపీ అభివృద్ధికి రాయలసీమ అభివృద్ధి చాలా ముఖ్యం. రాయలసీమ జిల్లాల్లో ఉపాధి కల్పించేలా పలు ప్రాజెక్టులు వస్తున్నాయి. ప్రజలే ప్రాధాన్యంగా మా ప్రభుత్వ నిర్ణయాలు, అభివృద్ధే మా విధానం. జీఎస్టీ భారాన్ని కూడా తగ్గించాం. జీఎస్టీ పొదుపు ఉత్సవాన్ని పండుగగా చేసుకున్నారు. మంత్రి నారా లోకేశ్ ఆధ్వర్యంలో ఉత్సవాన్ని జరుపుకోవడం ఆనందాన్నిచ్చింది. కాంగ్రెస్ ప్రభుత్వాలు ఏపీ సామర్థ్యాన్ని విస్మరించాయి. దేశాన్ని ముందుకు నడిపించే శక్తి ఏపీకి ఉంది. ఏపీ మాత్రం సొంత అభివృద్ధి కోసం పోరాడే దుస్థితి కలిగింది. ఎన్డీఏ హయాంలో ఏపీ ముఖచిత్రం మారుతోంది. నిమ్మలూరు నైట్ విజన్ పరికరాల తయారీ ఫ్యాక్టరీ.. రక్షణ రంగంలో కీలక పాత్ర పోషించబోతోంది. కర్నూల్‌ను డ్రోన్ హబ్‌గా మార్చాలన్నది ప్రభుత్వం సంకల్పం' అని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పేర్కొన్నారు. సూపర్ జీఎస్టీ ..సూపర్ సేవింగ్స్ ఇది ప్రారంభం మాత్రమే అని ఏపీ సిఎం చంద్రబాబు అన్నారు. కర్నూలులో 'సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్' పేరుతో నిర్వహించిన భారీ బహిరంగ సభలో ప్రధాని నరేంద్ర మోదీ, గవర్నర్ అబ్దుల్ నజీర్, సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్, నారా లోకేష్ సహా పలువురు కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ఇతర నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ.. జీఎస్టీ సంస్కరణల వల్ల ప్రజలందరూ ప్రయోజనం పొందుతున్నారు. మీరు జీఎస్టీ 2.0తో లబ్ధి పొందుతున్నారా? లేదా? అని సభకు హాజరైన ప్రజలను చంద్రబాబు అడిగారు. లబ్ధిపొందినవారు చప్పట్లు కొట్టాలంటూ వారిలో ఉత్సాహాన్ని నింపారు. సూపర్ సేవింగ్స్ అనేది ప్రారంభం మాత్రమే.. రాబోయే రోజుల్లో మరిన్ని అవకాశాలు ఉంటాయి. 25 సంవత్సరాలుగా నరేంద్ర మోదీ.. సీఎంగా, పీఎంగా ప్రజా సేవలో ఉన్నారు. 21వ శతాబ్దం మోదీదే అవుతుందనడంలో సందేహం లేదు. సరైన సమయంలో దేశానికి సరైన నాయకుడిగా ప్రధాని ఉన్నారని ప్రశంసలు కురిపించారు. ఇలాంటి నాయకుడు ఉండటం దేశం అదృష్టంగా అభివర్ణించారు. చాలా మంది ప్రధానమంత్రులతో నేను కలిసి పనిచేశాను. కానీ, నరేంద్ర మోదీ లాంటి నాయకుడిని నేను చూడలేదని.. ఆయన విశ్రాంతి లేకుండా నిరంతరం పనిచేస్తూనే ఉన్నారని చంద్రబాబు పేర్కొన్నారు. ఇక, 2047 నాటికి భారతదేశం ప్రపంచంలో అగ్రస్థానంలో ఉంటుందని తెలిపారు చంద్రబాబు అన్నారు. మరోవైపు.. ఆపరేషన్ సిందూర్ ప్రపంచానికి మన సైనిక బలాన్ని నిరూపించింది. మాటలతో కాదు.. చేతలతో చూపించే వ్యక్తి ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. జీఎస్టీ తగ్గింపుతో ప్రతి కుటుంబానికి ఏడాదికి రూ.10 వేలు ఆదా అవుతుందని వెల్లడించారు. సరైన సమయంలో ప్రధాని మోదీ.. దేశానికి సరైన నాయకుడిగా ఉన్నారని ప్రశంసలు కురిపించిన ఆయన.. ఇలాంటి నాయకుడు ఉండటం దేశం అదృష్టంగా అభివర్ణించారు.. చాలా మంది ప్రధానమంత్రులతో కలిసి పనిచేశారు.. కానీ, నరేంద్ర మోదీ లాంటి నాయకుడిని నేను చూడలేదని.. ఆయన విశ్రాంతి లేకుండా నిరంతరం పనిచేస్తూనే ఉన్నారని పేర్కొన్నారు చంద్రబాబు.. ఇక, 2047 నాటికి భారతదేశం ప్రపంచంలో అగ్రస్థానంలో ఉంటుందని తెలిపారు ఏపీ సీఎం చంద్రబాబు.. నరేంద్ర మోదీ దృఢ సంకల్పంతో మనం 11వ స్థానం నుండి నాల్గో స్థానానికి ఎదిగామన్నారు.. మరోవైపు.. ఆపరేషన్ సిందూర్ మన సైనిక బలాన్ని నిరూపించింది.. మాటలతో కాదు.. చేతలతో చూపించే వ్యక్తి ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు.. కర్నూలు పర్యటనకు వచ్చిన ప్రధాని నరేంద్ర మోదీ శ్రీశైలం క్షేత్రాన్ని దర్శించుకున్నారు. అర్చకులు, ఆలయ అధికారులు ఆయనకు వేదోక్తంగా స్వాగతం పలికారు. భ్రమరాంబ, మల్లికార్జున స్వామివారికి మోదీ పూజలు చేశారు. మల్లికార్జునస్వామికి పంచామృతాలలో రుద్రాభిషేకం, భ్రమరాంబదేవికి ఖడ్గమాల, కుంకుమార్చన పూజలు చేశారు. పూజల అనంతరం శివాజీ స్ఫూర్తి కేంద్రాన్ని సందర్శించారు. ఇక్కడి శివాజీ దర్బార్ హాల్, ధ్యాన మందిరాలను తిలకించారు. ప్రధానితో పాటు ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ శ్రీశైలం చేరుకున్నారు. స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు. ఉదయం ప్రత్యేక విమానంలో కర్నూలు చేరుకున్న ప్రధాని.. అక్కడి నుంచి సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో కలిసి హెలికాప్టర్‌లో సున్నిపెంటకు చేరుకున్నారు. అక్కడి నుంచి రోడ్డు మార్గంలో శ్రీశైలం వెళ్లారు. ఆలయానికి చేరుకున్న ప్రధానికి అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం దర్శన ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా సీఎం, డిప్యూటీ సీఎంతో కలిసి ప్రధాని మోదీ శ్రీభ్రమరాంబ, మల్లికార్జున స్వామివార్లను దర్శించుకున్నారు. మల్లికార్జునస్వామికి పంచామృతాలతో రుద్రాభిషేకం చేశారు. అమ్మవారి కుంకుమార్చన సేవలో పాల్గొన్నారు. దర్శనానంతరం ప్రధానికి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. దర్శనాననంతరం ప్రధాని నరేంద్ర మోదీ శ్రీశైలంలో శివాజీ స్ఫూర్తి కేంద్రాన్ని సందర్శించారు. రాజ దర్బార్ గోడలపై ఛత్రపతి శివాజీ జీవిత చరిత్రను తెలిపే శిల్పాలను ఆసక్తిగా పరిశీలించారు. అక్కడి శివాజీ విగ్రహం వద్ద నమస్కరించారు. శివాజీ దర్బార్ హాల్, ధ్యాన మందిరాలను పరిశీలించారు. ధ్యానముద్రలో ఉన్న శివాజీ, అమ్మవారి విగ్రహాలను దర్శించు కున్నారు.

రష్యా నుంచి ఇక భారత్ చమురు కొనదు

మొదటిపేజీ తరువాయి..

భారత్ చమురు కొనుగోలు చేయదని.. ఈమేరకు ప్రధాని మోదీ తనకు హామీ ఇచ్చారని ట్రంప్ చెప్పారు. ఉక్రెయిన్ యుద్ధానికి సంబంధించి రష్యాను ఒంటరిని చేయడంలో ఇదొక కీలక అడుగని అభివర్ణించారు. ప్రధాని మోదీ గొప్ప వ్యక్తి అంటూ పొగడ్తలతో ముంచెత్తారు.రష్యా నుంచి భారత్ చమురును దిగుమతి చేసుకోవడంపై ప్రధాని మోదీ వద్ద తాను ఆందోళన వ్యక్తం చేశానని ట్రంప్ చెప్పారు. మాస్కో నుంచి భారత్ చమురు కొనడం వల్ల ఉక్రెయిన్‌పై యుద్ధం కొనసాగించేందుకు పుతిన్ ఆ నిధులు ఉపయోగిస్తున్నారని అమెరికా భావిస్తున్నదని తెలిపారు. ఈ కొనుగోళ్లపై తాను సంతోషంగా లేనని చెప్పాను. ఈ సందర్భంగా ఇక నుంచి రష్యా నుంచి చమురు కొనుగోలు చేయమని ప్రధాని మోదీ ఈరోజు తనకు హామీ ఇచ్చారని. ఇదొక కీలక ముందడుగు అని చెప్పారు. చైనా కూడా రష్యా ఆయిల్‌ను కొనకుండా చేస్తానని, ఇక అదే మిగిలి ఉందని తెలిపారు. భారత్, చైనా.. అమెరికాతో కలిసి వస్తే పుతిన్ చేస్తున్న యుద్ధానికి చెక్ పెట్టవచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు.ఇంధన విధానంపై భారత్, అమెరికాల మధ్య ఘర్షణ ఉన్నప్పటికీ యూఎస్‌కు భారత్ సన్నిహిత భాగస్వామి అని ట్రంప్ పేర్కొన్నారు. ప్రధాని మోదీ తనకు స్నేహితుడని, తమ మధ్య గొప్ప అనుబంధం ఉందని చెప్పుకొచ్చారు. నేను చాలా ఏండ్లుగా భారత్‌ను గమనిస్తున్నానని, అది అద్భుతమైన దేశమని చెప్పారు. గతంలో ప్రతి ఏడాది కొత్త నాయకుడు వచ్చేవారు. కొందరు కొన్ని నెలలకే మారిపోయేవారన్నారు. కానీ ఇప్పుడు తన మిత్రుడు చాలా కాలంగా అక్కడ అధికారంలో కొనసాగుతున్నారని వెల్లడించారు. మోదీ నాయకత్వంలో రాజకీయంగా స్థిరత్వం సాధించిందని వ్యాఖ్యానించారు.ఇదిలాఉండగా భారత్-పాకిస్థాన్ కాల్పుల విరమణకు సంబంధించి ట్రంప్ మళ్లీ పాత పాటే పాడారు. యుద్ధం ఆపకపోతే 200శాతం టారిఫ్‌లు విధిస్తానని ఈ దేశాలను తాను హెచ్చరించానని అన్నారు. వాణిజ్యంతోనే తాను భారత్-పాక్ ఉద్రిక్తతలను తగ్గించానని తెలిపారు. ఓ డిన్నర్ ఈవెంట్‌లో మాట్లాడుతూ ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా భారత్‌కు కొత్తగా నియమితులైన అమెరికా రాయబారి సెర్గియో గోర్ గురించి ఆయన ప్రస్తావించారు. 'గోర్ గొప్పగా పనిచేస్తున్నారు. ఆయన భారత్‌లో అమెరికాకు మంచి ప్రాతినిధ్యం వహిస్తారని పేర్కొన్నారు.

జూబ్లీహిల్స్‌లో బోగస్ ఓట్లపై విచారణ

మొదటిపేజీ తరువాయి..

వ్యాఖ్యలు చేసింది. ఇప్పటికే ఎలక్టోరల్స్‌ను ఈసీ రివిజన్ చేస్తోందని.. ఈ సమయంలో ఎలాంటి డైరెక్షన్ అవసరం లేదని స్పష్టం చేసింది. ప్రస్తుతం ఎలాంటి ఉత్తర్వులు ఇవ్వలేమని తేల్చిచెప్పింది హైకోర్టు. ఓటో చోరీపై హైకోర్టులో బీఆర్ఎస్ లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేయగా.. గురువారం విచారణ జరిగింది. బీఆర్ఎస్ తరపు న్యాయవాది మాట్లాడుతూ.. జూబ్లీహిల్స్‌తో సంబంధంలేని వారు ఓటరు జాబితాలో చేరారని తెలిపారు. బోగస్ ఓట్లపై ఎన్నికల సంఘానికి ఆధారాలు సమర్పించామని వాదనలు వినిపించారు. ఈసీ తరపు లాయర్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ రిప్రజెంటేషన్‌లపై ఎన్నికల అధికారిని ఆదేశించామని.. నివేదికను బట్టి చర్యలు తీసుకుంటామని వాదించారు. ఇరువురి వాదనలు విన్న హైకోర్ట్ ధర్మాసనం బోగస్ ఓట్లపై ఈసీకి ఆదేశాలు ఇవ్వలేమని స్పష్టం చేస్తూ విచారణను ముగించింది.

ప్రజాపాలన విజయోత్సవాలు..

మొదటిపేజీ తరువాయి..

మంత్రివర్గ సమావేశంలో నిర్ణయించారు. ప్రధానంగా బీసీ రిజర్వేషన్లు, రైతు భరోసా, మైనింగ్ కొత్త పాలసీ, మెట్రో ఫేజ్-2

టెండర్లపై చర్చించారు. మెట్రో ఫేజ్-2పై సమావేశంలో ఓ నిర్ణయం తీసుకున్నారు. దీనికి సిఎస్ అధ్యక్షతన కేబినేట్ సబ్‌కమిటీ వేశారు. అయితే, కేబినెట్ భేటీకి మంత్రి కొండా సురేఖ హాజరు కాలేదు. తన ఇంటికి పోలీసులు రావడంపై ఆగ్రహంగా ఉన్నారు మంత్రి కొండా సురేఖ. ఈ నేపథ్యంలోనే కేబినెట్ భేటీకి రాకూడదని మంత్రి సురేఖ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. అలాగే, జయశంకర్ వర్సిటీకి మూడు కొత్త వ్యవసాయ కళాశాలలకు కేబినేట్ ఆమోదం తెలిపింది. వ్యవసాయ కళాశాలలు లేని ఉమ్మడి నల్లగొండ, నిజామాబాద్, వికారాబాద్ జిల్లాల్లో ఈ విద్యా సంవత్సరం నుంచి ప్రారంభించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అలాగే,ఆర్ అండ్ బీ హ్యామ్ రోడ్లకు కేబినెట్ ఆమోదం తెలిపింది. రూ.10,500 కోట్లతో నిర్మించే 5500 కిలోమీటర్ల హ్యామ్ రోడ్లకు కేబినెట్ ఆమోదించింది. త్వరలో టెండర్లు పిలవాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. స్థానిక ఎన్నికల్లో పోటీకి ఇద్దరు పిల్లలు నిబంధనపై తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. ఇద్దరు పిల్లల నిబంధన తొలగించాలని మంత్రివర్గం నిర్ణయించింది. పలు రంగాలకు భూ కేటాయింపులు జరిపేందుకు కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. మద్దతు ధరతో పాటు సన్నవడ్లకు బోనస్ కూడా ఇస్తామన్నారు. వరి రికార్డు స్థాయిలో పండిందని, దానిని పూర్తిగా కొనుగోలు చేస్తామని అన్నారు.

'రాష్ట్రంలో కొత్తగా 3 వ్యవసాయ కళాశాలల ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. నల్సార్‌లో స్థానిక విద్యార్థులకు 50శాతం సీట్లు ఇవ్వాలని కేబినెట్ తీర్మానించింది. నల్సార్ వర్సిటీకి గతంలో ఇచ్చిన దానికంటే అదనంగా 7 ఎకరాలు ఇస్తాం. రైతులు పండించిన ధాన్యం మొత్తం కొనుగోలు చేయాలని నిర్ణయించాం. కేంద్రం కొనుగోలు చేసినా.. చేయకపోయినా మా ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది. మెట్రో రెండో దశను క్షుణ్ణంగా పరిశీలించేందుకు సీఎస్ చైర్మన్‌గా కమిటీ ఏర్పాటు చేశామని మంత్రి పొంగులేటి తెలిపారు.

సుప్రీంలో చుక్కెదురు

మొదటిపేజీ తరువాయి..

వినిపించారు. రిజర్వేషన్లు 50 శాతం మించొద్దనే అభిప్రాయం సరికాదన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో కులగణన సర్వే జరిగిందని, ప్రభుత్వం ఇంటింటి సర్వే చేసి లెక్క తేల్చిందని సర్వోన్నత న్యాయస్థానంకు వివరించారు. రిజర్వేషన్ల పెంపుపై అసెంబ్లీలో అన్ని పార్టీలు ఏకాభిప్రాయం వ్యక్తం చేశాయని, 3 నెలలు దాటినా బిల్లుపై గవర్నర్ నిర్ణయం తీసుకోలేదని అభిషేక్ సింఘ్వీ వాదించారు. రిజర్వేషన్లు 50 శాతం మించొద్దన్న తీర్పులు స్పష్టంగా ఉన్నాయని, కృష్ణమూర్తి జడ్జిమెంట్ ఈ విషయాన్ని స్పష్టంగా చెప్పిందని ప్రతివాది లాయర్ వాదనలు బలంగా వినిపించారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్‌ను సుప్రీంకోర్టు తిరస్కరించింది. హైకోర్టులో పెండింగ్‌లో ఉండటంతో విచారణకు స్వీకరించలేమని స్పష్టం చేసింది. కావాలనుకుంటే పాత రిజర్వేషన్ల ఆధారంగా స్థానిక ఎన్నికలకు వెళ్లవచ్చని పేర్కొంది. సుప్రీంకోర్టు నిర్ణయంతో రాష్ట్ర ప్రభుత్వం తదుపరి తీసుకునే చర్యలపై అందరిలో ఉత్కంఠ నెలకొంది. కేబినెట్ భేటీలో ఈ అంశంపై చర్చించే అవకాశాలు ఉన్నాయి.

హెచ్-4 వీసాదారులకు భారీ ఊరట

న్యూఢిల్లీ,అక్టోబర్16(ప్రజాజ్యోతి):

అమెరికాలో నివసిస్తున్న వేలాది భారతీయ టెక్ నిపుణుల కుటుంబాలకు శుభవార్త అందింది. హెచ్-1బీ వీసాదారుల జీవిత భాగస్వాములకు (హెచ్-4 వీసా హెూల్డర్లు) అమెరికాలో ఉద్యోగాలు చేసుకునే హక్కును సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌ను విచారించడానికి యూఎస్ సుప్రీంకోర్టు నిరాకరించింది. దీంతో దాదాపు దశాబ్ద కాలంగా కొనసాగుతున్న న్యాయపోరాటానికి తెరపడినట్లయింది. ఈ నిర్ణయంతో వేలాది భారతీయ కుటుంబాల్లో నెలకొన్న అనిశ్చితి తొలగిపోయి, వారిలో ఆనందం వెల్లివిరిసింది. హెచ్-1బీ వీసాదారుల జీవిత భాగస్వాములు ఉద్యోగాలు చేసుకునేందుకు అనుమతించే 'హెచ్-4 ఈఏడీ' (ఎంప్లాయ్‌మెంట్ ఆథరైజేషన్ డాక్యుమెంట్) విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ 'సేవ్ జాబ్స్ యూఎస్ఏ' అనే సంస్థ చాలా కాలంగా న్యాయపోరాటం చేస్తోంది. ఈ విధానం వల్ల అమెరికన్ల ఉద

ఈ నెల 18న రాష్ట్ర వ్యాప్తంగా బంద్‌కు తమ పూర్తి మద్దతు

- మంచిర్యాల జిల్లా ప్రవేట్ విద్యాసంస్థల జాయింట్ ఆక్షన్ కమిటి

మంచిర్యాల, 16, అక్టోబర్ (ప్రజాజ్యోతి) : 42 బిసి రిజర్వేషన్ల అమలు కోసం ఈ నెల 18 న జరుగనున్న రాష్ట్ర వ్యాప్తంగా బంద్ కు మంచిర్యాల జిల్లా ప్రవేట్ విద్యాసంస్థల జాయింట్ ఆక్షన్ కమిటి నాయకులు మద్దతు తెలిపారు. అగ్రవర్ణులు చేస్తున్న కుట్రలో భాగంగా బీసీ రిజర్వేషన్లపై తెలంగాణ హైకోర్టులో వ్యతిరేకంగా కేసు వేయటం వల్ల, తెలంగాణ హైకోర్టు స్టే ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తూ బీసీ జెఏసి రాష్ట్ర వ్యాప్తంగా ఇచ్చిన బంద్ లో భాగంగా మంచిర్యాల జిల్లాలో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో మంచిర్యాల జిల్లా ప్రవేట్ విద్యాసంస్థలు పాల్గొని బంద్‌కీ సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో కామారెడ్డి డిక్లరేషన్లో భాగంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడాన్ని అగ్రవర్ణాలు జీర్ణించుకోలేక, ప్రతి పార్టీలో ఉన్న అగ్రవర్ణ నాయకులు అందరూ ఒక్కటై ఒక్క వ్యక్తిని ముందు పెట్టి హైకోర్టులో కేసు వేయడం వల్ల కోర్టు స్టే ఇవ్వడం జరిగిందన్నారు. ఈ స్టేను వ్యతిరేకిస్తూ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న బీసీ సంఘాలు అందరు ఒక్కటై ఈ నేల 18న సంపూర్ణ బంద్ నీ ప్రకటించటం జరిగిందని, అందులో భాగంగా మంచిర్యాల జిల్లా కేంద్రంలో విద్యార్థి సంఘాలు ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు పాల్గొని బీసీల విద్యార్థుల భవిష్యత్తు కోసం,విద్యా, ఉద్యోగ, రాజకీయాల్లో రిజర్వేషన్ల కోసం జరుగుతున్న పోరాటంలో మేము భాగస్వామ్యం అవుతామని మంచిర్యాలలో ఉన్న ప్రవేట్ పాఠశాలలు, ఇంటర్, డిగ్రీ కళాశాలలు,ప్రతిఒక్క విద్యాసంస్థలు సంపూర్ణంగా మద్దతూ తెలిపి బంద్ చేపడతామని తెలిపారు. విద్యాసంస్థల యాజమాన్యాలకు విద్యార్థి సంఘాలు ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు .ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు తోటరాజేష్, చిప్పకుర్తి శ్రీనివాస్,అల్లి సాగర్,జుమ్ముడి గోపాల్, చేరాల వంశీ, పురేళ్లనితీష్,షేక్ సల్మాన్,బచ్చలి ప్రవీణ్,మిట్టపెల్లి తిరుపతి, తాళ్ల హరీష్ గౌడ్,అంకం సాగర్,నస్పూరి అఖిల్ విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు. ప్రవేట్ విద్యాసంస్థల యాజమాన్యాల నుంచి పల్లె భూమేష్, రాపోలు విష్ణువర్ధన్, బీసీ సంక్షేమ సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షులు , ట్రస్మా కోశాధికారి ఉదారి చంద్రమోహన్ గౌడ్ ,నర్సయ్య,మల్లయ్య తదితరులు పాల్గొన్నారు. బీసీ జాక్ మంచిర్యాల జిల్లా నాయకులు నరెడ్ల శ్రీనివాస్, ఒడ్డపెల్లి మనోహర్, గుమ్ముల శ్రీనివాస్,గాజుల ముఖేష్ గౌడ్,డాక్టర్ నీలకంఠేశ్వర్, డాక్టర్ చుంచు రాజ్ కిరణ్,బాబన,ఎదులూరి రమేష్,కిరణ్,చల్లా విక్రమ్,రమేష్,సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి విశ్రాంత ఉద్యోగులకు కూడా లాభాల వాటా, పిఎల్ఆర్(దీపావళి) బోనస్‌లను చెల్లించాలి

- సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు

మంచిర్యాల, 16, అక్టోబర్ (ప్రజాజ్యోతి) : సింగరేణి విశ్రాంత ఉద్యోగులకు కూడా లాభాల వాటా, పిఎల్ఆర్(దీపావళి) బోనస్ లను చెల్లించాలని సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు ప్రభుత్వాన్ని, సింగరేణి యాజమాన్యాన్ని కోరారు. పోచరం మున్సిపాలిటీ చౌదరి గూడ ఓ. యూ కాలనీలో గురువారం నాడు సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులు సమావేశం ఏర్పాటు చేసుకుని మాట్లాడుతూ, సింగరేణిలో పని చేస్తున్న ఉద్యోగులకు గత నెల 29 న 2024-2025 ఆర్థిక సంవత్సరంలో సంస్థ లాభాల వాటాలో 34 శాతం చెల్లించడంతో కార్మికులు ఉత్సాహంగా దసరా పండుగ జరుపుకున్నారని అన్నారు. ప్రతి సంవత్సరం దీపావళి పండుగకు చెల్లించే ఈ సంవత్సరపు పిఎల్ఆర్ బోనస్ 1 లక్ష, 3 వెలను ఈ నెల 17న చెల్లిస్తామని యాజమాన్యం పత్రిక ప్రకటన ద్వారా తెలిపిందన్నారు. కానీ ఆర్థిక సంవత్సర లాభాల వాటా, దీపావళి బోనస్ లను కూడా పని చేసే ఉద్యోగులతో పాటు విశ్రాంత ఉద్యోగులకు ఒకే తేదీన చెల్లింపులు గత కొన్ని సంవత్సరాల నుంచి జరుగుట లేదని, రిటైర్డ్ ఉద్యోగులకు సంస్థ చెల్లించిన ప్రావిడెంట్ ఫండ్,గ్రాట్యుటీ సొమ్ము ఇంటి నిర్మాణాలు,కుటుంబ సభ్యుల వివాహాలకు ఖర్చు అయిపోతున్నాయని, 30 నుంచి 40 సంవత్సరాలు సంస్థ అభివృద్ధికి పాటు పడి గత ఆర్థిక సంవత్సరంలో పదవి విరమణ పొందిన ఉద్యోగులకు లభించే లాభాల వాటా, దీపావళి బోనస్ కొరకు నిరీక్షించడం బాధాకర మైన విషయమన్నారు. సాంకేతికంగా అగ్రగామిగా ఉండి క్షణాల్లో గణాంక వివరాలు తెలిపే వ్యవస్థ సింగరేణిలో ఉన్నప్పటికి చెల్లింపులో జాప్యం ఎందుకని రిటైర్డ్ ఉద్యోగులు వాపోతున్నారు. కనుక పని చేసే ఉద్యోగులతో పాటు విశ్రాంత ఉద్యోగులకు కూడా ఈ నెల 17న దీపావళి బోనస్ తో పాటు పెండింగ్‌లో ఉన్న లాభాల వాటా చెల్లించి రిటైర్డ్ ఉద్యోగుల కుటుంబాలలో దీపకాంతులు వెదజల్లాలని, సింగరేణి విశ్రాంత ఉద్యోగులు యాజమాన్యాన్ని వేడుకుంటున్నారని సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉప ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్ తెలిపారు. ఈ సమావేశంలో సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులు కంచ బీరయ్య,గీస కనకయ్య, పొగాకు రవీందర్, ఎం.డి.రఫీక్ అహమద్,కె.జి రాజు లు పాల్గొన్నారు.

టేకు చెట్లు నరికిన ఇద్దరు అరెస్ట్

జన్నారం, అక్టోబర్ 16 (ప్రజాజ్యోతి) : అక్రమంగా టేకు చెట్లు నరికిన ఇద్దరిని అరెస్ట్ చేసి ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ ముందు హాజరు పరిచినట్లు జన్నారం ఇన్చార్జి ఎఫ్ఆర్ఓ మమత తెలిపారు. ఆమె తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రంలోని జువ్వి గూడ కు చెందిన జాదవ్ సూధామ్, జాదవ్ దేవిదాస్‌లు జన్నారం డివిజన్‌లోని గోందు గూడ బీట్‌లో అక్రమంగా చెట్లు నరికివేతకు పాల్పడినందుకుగాను వారిద్దరిని అరెస్ట్ చేసి గురువారం రోజున ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ ముందట హాజరు పరిచినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అక్రమంగా టేకు చెట్టు నరికిన, రవాణా చేసిన, నిలువచేసిన చట్టరీత్యా వారిపై కఠిన చర్యలు తీసుకోబడునని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీట్ అధికారి లాల్ భాయ్ తదితరులు పాల్గొన్నారు.

యువతలో పర్యావరణ చైతన్యం పెంపొందించడం

సమాజానికి గొప్ప పెట్టుబడి

మంచిర్యాల, 16, అక్టోబర్ (ప్రజాజ్యోతి) : పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత. యువతలో పర్యావరణ చైతన్యం పెంపొందించడం సమాజానికి గొప్ప పెట్టుబడి అని మంచిర్యాల ఆర్డీవో గూడూరు శ్రీనివాస్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర నేషనల్ గ్రీన్ కోర్ (ఎన్జిసి), పర్యావరణ, అటవీ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ ఆధ్వర్యంలో మంచి ర్యాల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం అక్టోబర్ "క్యాంపస్ ఎకో బజార్" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంచిర్యాల ఆర్డీవో గూడూరు శ్రీనివాస్, రాష్ట్రపతి అవార్డు గ్రహీత, వాల్టా ఆక్ట్ అథారిటీ తెలంగాణా మెంబెర్ అయిన గుండేటి యోగేశ్వర్ గౌరవ అతిథిగా విశిష్ట అతిథిగా జిల్లా సైన్స్ అధికారి రాజలింగంలు హాజరయ్యారు. ఈ అంశంపై విద్యార్థులను ప్రోత్సహించారు. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ.జై కిషన్ ఓజా అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి గూడూరు శ్రీనివాస్ మాట్లాడారు. పలు విషయాలను విద్యార్థులకు తెలిపారు. గౌరవ అతిథి గుండేటి యోగేశ్వర్ మాట్లాడుతూ, "స్వదేశీ దీపావళిని జరుపుకుంటూ పర్యావరణ హిత ఉత్పత్తులను ప్రోత్సహించడం ద్వారా విద్యార్థులు సుస్థిర అభివృద్ధికి మార్గం చూపుతున్నారు" అన్నారు. విశిష్ట అతిథి రాజలింగం

మంచిర్యాల ఆర్డీవో గూడూరు శ్రీనివాస్

మాట్లాడుతూ, "విద్యార్థుల్లో పచ్చదనంపై చైతన్యం పెంచి, సైన్స్ అండ్ పర్యావరణాన్ని కలిపి చూడడం అవసరం" అని సూచించారు. ప్రిన్సిపాల్ ప్రొ.జై కిషన్ ఓజా మాట్లాడుతూ, "ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల సృజనాత్మకతను పెంచి, సమాజంలో పాజిటివ్ మార్పుకు దోహదం చేస్తాయన్నారు. ఈ సందర్భంగా 25 స్టాళ్లలో 75 మంది విద్యార్థులు మరియు ప్రకృతి ప్రేమికులు 5 ప్రత్యేక స్టాళ్లలో తమ సృజనాత్మక ఉత్పత్తులను ఇక్కడ ప్రదర్శించారు. మట్టి దీపాలు, జ్యూట్ సంచులు, పునర్వినియోగ పదార్థాలు, పచ్చదనం ప్రోత్సహించే ఉత్పత్తులు సందర్శకులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్ర మాన్ని ఎన్జీసీ ఇన్‌చార్జ్ జాడి మహేష్ కుమార్ సమన్వయంతో, అధ్యాపక బృందం సహకారంతో విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ, విద్యార్థులు, అధ్యాపకులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని తెలంగాణా స్టేట్ నేషనల్ గ్రీన్ క్రాప్స్-ఎన్విరాన్మెంటల్ ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్ ఆధ్వర్యంలో, మినిస్ట్రీ ఆఫ్ ఎన్విరాన్మెంటల్ ఫారెస్ట్స్ అండ్ క్లైమట్ చేంజ్, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా మద్దతుతో నిర్వహించారు.

కమీషనరేట్‌లో ఘనంగా ఫ్లాగ్ డే వారోత్సవాలు నిర్వహణ

- అక్టోబర్ 21 నుంఛి పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలు ప్రారంభం
- పోలీస్ ఫ్లాగ్ డే సందర్భంగా షార్ట్ ఫిలిం,ఫోటోగ్రఫీ పోటీల నిర్వహణ
- రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

మంచిర్యాల, 16, అక్టోబర్ (ప్రజాజ్యోతి) : రామగుండం కమిషనరేట్ మంచిర్యాల, పెద్దపల్లి జిల్లాల పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రతి సంవత్సరం పోలీస్ అమరవీరుల ప్రాణ త్యాగాల స్మరణలో భాగంగా అక్టోబర్ 21న పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం "పోలీస్ ఫ్లాగ్ డే " సందర్భంగా సంస్మరణ కార్యక్రమాలను అక్టోబర్ 21 నుంఛి అక్టోబర్ 31 వరకు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా గురువారం తెలియజేశారు. ఓపెన్ హౌస్ కార్యక్రమాలను నిర్వహించి పోలీసు విధులు, పోలీసులు వినియోగించే ఆయుధాలు, సాంకేతిక వినియోగం, ప్రజల రక్షణ లో పోలీసుల సేవలు, పోలీసులు చేసిన ప్రతిభ, త్యాగాలు మొదలగునవి విషయాలను ప్రజలకు తెలిజేస్తామన్నారు. పోలీసులకు వ్యాసరచన పోటీల కేటగిరి-వన్ లో కానిస్టేబుల్ అధికారి నుండి ఏ ఎస్.ఐ స్థాయి అధికారి వరకు "జెండర్ డిస్క్రిమి నేషన్ ఎట్ వర్క్ ప్లేస్ " అంశంలో కేటగిరి రెండులో ఎస్.ఐ స్థాయి అధికారిపై స్థాయి అధికారులకు "ట్రైన్తనింగ్ ఆఫ్ గ్రౌండ్ లెవెల్ పోలీసింగ్"లలో వ్యాసరచన పోటీలను నిర్వహించ బడతాయన్నారు. ఈ వ్యాసరచన పోటీలను తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ భాషలలో నిర్వహిస్తారని, 500 పదాలకు మించకుండా వ్యాసరచనలో పాల్గొని, ప్రతిభ కనబరిచిన మొదటి ముగ్గురికి అవార్డుల ప్రధానం మరియు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనే అరత లభిస్తుందని తెలిపారు .రక్తదాన శిబిర కార్యక్రమాలను కూడా నిర్వహించడం జరుగుతుందని, పోలీస్ అమరవీరుల స్మరిస్తూ పోలీస్ వారి ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీ కార్యక్రమం నిర్వహణ, పోలీస్ అమరవీరుల కుటుంబాలకు దగ్గరికి వెళ్లి వారి త్యాగాలకు గుర్తుగా నివాళులు అర్పించడం జరుగుతుందన్నారు. ఇక షార్ట్ ఫిలిమ్స్, ఫోటోగ్రఫీ పోటీలు కూడా ఉంటాయని, శాంతి భద్రతల మరియు సమాజ రక్షణలో తమ ప్రాణాలను సైతం తృణప్రాయంగా పెట్టి, పోరాడి వీరమరణం పొందిన అమర పోలీసుల జ్ఞాపకార్థం అక్టోబర్ 21 నాడు జరుగు " పోలీస్ ఫ్లాగ్ డే " సందర్భంగా పోలీస్ రిలేటెడ్ అంశం మీద ఫోటో గ్రఫీ, షార్ట్ ఫిలిం తీయడానికి జిల్లాలో ఆసక్తి గల యువతక ఔత్సాహిక ఫోటోగ్రాఫర్లు ముందుకు రావాలని సిపి అన్నారు . ఇందులో భాగంగా పోలీసుల త్యాగాలు, పోలీసు విధుల్లో ప్రతిభను తెలిపే విధంగా ఉండే విధంగా తీసిన (3) ఫోటోలు, తక్కువ నిడివి (3 నిమిషాలు) గల షార్ట్ ఫిలిమ్స్ తీసి పంపిస్తే వాటిని రాష్ట్రస్థాయి పోటీల కోసం పంపించడం జరుగుతుంది. ఇట్టి షార్ట్ ఫిలిం 3 నిమిషాలు మించకూడదు, 10 %ని% 8 సైజ్ ఫోటోలను, షార్ట్ ఫిలింను పెన్ డ్రైవ్ లో మీ యొక్క పూర్తి వివరాలతో అందజేయలి . కమీషనరేట్ స్థాయిలో సెలెక్ట్ అయిన మూడు షార్ట్ ఫిలింలను, ఫోటోలను రాష్ట్ర స్థాయి పోటీల గురించి డీజీపీ ఆఫీస్ హైదరాబాదుకు పంపించడం జరుగుతుందన్నారు. ఫోటోలు, వీడియోలు ఈనెల తేది: ఈనెల 23 సాయంత్రంలోగా స్పెషల్ బ్రాంచ్ (ఎన్ఐబి) కార్యాలయంలో అందించాలన్నారు. ఈ నెల 21 నుంఛి 31 వరకు పబ్లిక్ స్థలాల్లో, పోలీస్ అమరవీరుల గురించి తెలుపుతూ పోలీస్ కళా బృందంతో పాటల కార్యక్రమాలను నిర్వహించడం, కమీషనరేట్ అన్ని పోలీస్ స్టేషన్‌ల పరిదిలోని ప్రధాన కూడళ్ళ వద్ద పోలీస్ అమరవీరుల బ్యానర్లను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ నెల అక్టోబర్ 21న పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో "పోలీస్ అమరవీరుల సంస్మరణ లో ఘనంగా నివాళులు అర్పిస్తూ "స్మృతిపరేడ్", "పోలీస్ ఫ్లాగ్ డే" కార్యక్రమాలు నిర్వహిస్తామని రామగుండం పోలీస్ కమిషనర్ తెలిపారు.

పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులకు భరోసా కల్పించాలి

హాజీపూర్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన పోలీస్ కమిషనర్

మంచిర్యాల, 16, అక్టోబర్ (ప్రజాజ్యోతి) : ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి విధులు నిర్వహించాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఐపిఎస్. సూచించారు .మంచిర్యాల జిల్లా హాజీపూర్ పోలీస్ స్టేషన్ ను గురువారం పోలీస్ కమిషనర్ తనిఖీ చేశారు. ప్రజలు అందించే ఫిర్యాదులపై అధికారులు తక్షణమే స్పందించి భరోసా కల్పించాలని రామగుండం పోలీస్ కమిషనర్ పోలీస్ అధికారులకు సూచించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా పోలీస్ కమీషనరేట్ మంచిర్యాల జోన్ హాజిపూర్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. తనిఖీలకై పోలీస్ స్టేషన్ చేరుకున్న పోలీస్ కమిషనర్‌కు పోలీస్ అధికారులు పూల మొక్కలను అందజేసి స్వాగతం పలికారు. అనంతరం పోలీస్ కమిషనర్ పోలీస్ సిబ్బందితో మాట్లాడి వారి విధులు, పనితీరు, సమస్లు అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీల్లో భాగంగా సీపీ పోలీస్ స్టేషన్ రిసెప్షన్, సిసిటిఎన్ఎస్ విభాగాల పనితీరును సంబంధిత పోలీస్ సిబ్బందిని శాఖపరమైన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఏదైనా అత్యవసర సమయంలో కంట్రోల్ రూమ్ కు సమాచారం సెట్ ద్వారా గురించి రిసెప్షన్ సిబ్బందితో కమ్యూనికేషన్ సెట్ ద్వారా కంట్రోల్ రూమ్‌కు మాట్లాడించడం జరిగింది. తనిఖీలో భాగంగా పోలీస్ స్టేషన్ సంబంధించిన పలు రికార్డులను తనిఖీ చేయడంతో పాటు, పెండింగ్ కేసులు, కోర్టు కేసులు, ప్రస్తుతం దర్యాప్తులో వున్న కేసులకు సంబంధించి పోలీస్ కమిషనర్ క్షుణ్ణంగా తనిఖీ చేసి అధికారులకు పలు ఆదేశాలను జారీ చేశారు. అలాగే స్టేషన్ పరిధి గ్రామాలలో జరిగే నేరాల గురించి, సమస్యల గురించి ప్రజల జీవన విధానం గురించి, ఇక్కడ పరిస్థితిల గురించి, ముఖ్యమైన ప్రాజెక్టు లు గురించి అడిగి తెలుసుకున్నారు. రౌడీ షీటర్లు, అనుమానితులు, కేడీ,డిసిలు, మిస్సింగ్, ప్రాపర్టీ నేరాలకు సంబంధించిన పలు రికార్డులను పరిశీలించారు. పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ, విజబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ నిర్వహించాలని, గ్రామాలను సందర్శించి ప్రజలతో మమేకమై ప్రజలలో నమ్మకాన్ని కలిగించడంతో పాటు, పోలీస్ వ్యవస్థ పట్ల ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించాలన్నారు. ప్రతి పోలీస్ ఉద్యోగి నిజాయితీ, నిబద్ధతతో విధులు నిర్వహించాలని, ప్రజల సమస్యలకు తక్షణ స్పందనతోపాటు, మర్యాదపూర్వకంగా వారి సమస్య వినాల్సిన బాధ్యత అందరిపై ఉందని సీపీ అన్నారు. రోడ్డు ప్రమాదాలు నివారణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. తనిఖీల అనంతరం పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు.ఈ తనిఖీల్లో మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్ ఐపిఎస్., ఏసీపీ ప్రకాష్, మంచిర్యాల రూరల్ సీఐ అశోక్ కుమార్, ఎస్.ఐ స్వరూప్ రాజ్ లు పాల్గొన్నారు.

18న బంద్ విజయవంతం చేయాలి

జన్నారం, అక్టోబర్ 16 (ప్రజాజ్యోతి) : బీసీ రిజర్వేషన్ విషయంలో జరిగిన పరిణామాలకు వ్యతిరేకంగా 42% బీసీ రిజర్వేషన్ సాధన లక్ష్యంగా ఈ నెల 18 శనివారం రోజున బీసీ జేఏసీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర బంద్ కు పిలుపునిచ్చింది.కావున జన్నారం మండల కేంద్రంలో ఉన్న సమస్త వాణిజ్య, వ్యాపార, వర్తక సముదాయాల నిర్వహకులు ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలు ఈ బంద్ లో పాల్గొని విజయవంతం చేయాలని జన్నారం మండలం మున్నూరు కాపు సంఘం కోరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈనెల 18న నిర్వహించే బందులో బీ.సీ కులాలకు చెందిన ప్రతి ఒక్కరు పార్టీలకతీతంగా నిర్వహించే ధర్నా కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షుడు కాసెట్టి లక్ష్మణ్, గౌరవాధ్యక్షుడు కొంతం శంకరయ్య, ప్రధాన కార్యదర్శిలు గోపి సత్యనారాయణ, నోముల రాజ్ కుమార్, ముఖ్య సలహాదారుడు సీపతి ఆనందం, ఉపాధ్యక్షుడు పురుషోత్తం, శ్రీనివాస్, నాగన్న, సతీష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యాశాఖ అధికారి అనుమతి లేకుండా కోచింగ్ సెంటర్

- పాఠశాలలపై చర్యలు తప్పనిసరి

- యుఎస్ఎఫ్ఐ నిర్మల్ జిల్లా కార్యదర్శి నామత్కర్ నవీన్...

నిర్మల్, అక్టోబర్ 16,(ప్రజాజ్యోతి) : నిర్మల్ జిల్లా కేంద్రంలో ఈరోజు జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి నామత్కర్ నవీన్ మాట్లాడుతూ నిర్మల్ జిల్లా కుంటాల మండల కేంద్రంలో గత కొన్ని సంవత్సరాల నుంచి ప్రభుత్వం నుంచి ఎటువంటి అనుమతులు లేకుండా సైనిక్ నవోదయ, గురుకులాల కోచింగ్ సెంటర్లు నడుపుతున్నారు. అనుమతేమో పాఠశాల పేరు మీద ఉంటది, కోచింగ్ సెంటర్లో ఏమో స్కూల్లోనే నడుపుతున్నారు. ప్రభుత్వం నుంచి ఎటువంటి అనుమతి లేకుండా బడుగు బలైన పేద విద్యార్థుల నుంచి 80 వేల వరకు వసూలు చేసి నడుపుతున్నారు. గతంలో కూడా మండల విద్యాశాఖ అధికారికి ఎన్నిసార్లు విన్నవించిన పట్టించుకోవడం లేదని అన్నారు. గత %జి%నెల కింద సమాచార హక్కు చట్ట ప్రకారం ఆర్టిఐ వేయడం జరిగింది. నెలలు గడుస్తున్నా కూడా నేటి వరకి మా వద్ద పోస్ట్ ద్వారా పంపించలేదు. ఈమధ్య రాసి వాట్సాప్ ద్వారా మాకు సమాచారం ఇవ్వడం జరిగింది. అందులో కూడా కోచింగ్ సెంటర్లకు ఎటువంటి అనుమతులు ఇవ్వలేము అని అన్నారు. పాఠశాలకు రెగ్యులర్ గా విజిట్ చేస్తాను అన్నారు కానీ కోచింగ్ సెంటర్ల పైన ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు అని అన్నారు..వెంటనే జిల్లా విద్యాశాఖ అధికారి స్పందించి ఎంఈఓ పైన మరియు కోచింగ్ సెంటర్ల పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం.. లేనిపక్షంలో కుంటాల మండల కేంద్రంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు..

స్మశాన వాటిక సమస్య పరిష్కారానికి కృషి

ఎంపీడీవో ఎల్ రమేష్

బోథ్, అక్టోబర్ 16 (ప్రజాజ్యోతి) : బోథ్ మండల కేంద్రంలోని స్మశాన వాటికను గురువారం ఎంపీడీవో ఎల్ రమేష్ సందర్శించి సమస్యను పరిశీలించారు. భారీ వర్షాల కారణంగా వరద నీరు స్మశాన వాటికలో భారీగా నీరు చేరడంతో పూర్తిగా బురద మాయమైంది. దీంతో ఖననం చేసే సమయంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఈ విషయాన్ని ఆయన దృష్టికి తీసుకురాగా స్మశాన వాటికను పరిశీలించారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యదర్శి అంజయ్యకు వీలైనంత తొందరగా బురదను తొలగించి చదును చేసి మొరం వేయించాలని సూచించారు. అలాగే నూతన సింటెక్స్ ట్యాంక్ ఏర్పాటు చేసి నీటిని అందుబాటులో ఉంచాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ముమ్మాటికి అమలు

- 18న తెలంగాణ బందుకు పిలుపు
- సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ సంపూర్ణ మద్దతు.
- సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ జిల్లా కార్యదర్శి కె.రాజన్న

నిర్మల్, అక్టోబర్ 16,(ప్రజాజ్యోతి) : నిర్మల్ జిల్లా కేంద్రంలో ఈరోజు తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 22 నెలలు పూర్తి అవుతున్న ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీలో అమలు చేయడంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం విఫలం అయిందని బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ప్రకటిస్తామని కపట నాటకాలు ఆడుతున్న కాంగ్రెస్. బిజెపి పార్టీలు అవలంబిస్తున్న విధానాలు బీసీలను మోసం చేసే విధంగా ఉన్నాయని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా జిల్లా కార్యదర్శి కే రాజన్న అన్నారు. భగత్ సింగ్ భవన్ ముఖ్య కార్యకర్తల జనరల్ బాడీ సమావేశం జరిగింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్తశుద్ధితో బీసీలకు రిజర్వేషన్లు అమలు చేయాలని వెంటనే రాష్ట్ర గవర్నర్ ఆమోదం పొంది ఎన్నికల్లోకి వెళ్లాలని అన్నారు. తెలంగాణలో నిధులు లేక గ్రామపంచాయతీలు పారిశుద్యం అస్తవ్యస్తంగా ఉన్నాయని తక్షణమే నిధులు కేటాయించి గ్రామాభివృద్ధికి తోడ్పడాలని ఆయన అన్నారు. రిజర్వేషన్ల పేరుతో ఎన్నికలు జరపటం జాప్యం చేస్తున్నారని తక్షణమే ఎన్నికలు జరిగే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు. బిజెపి కేంద్ర ప్రభుత్వం తక్షణమే బీసీ రిజర్వేషన్ల అమలయ్యే విధంగా పార్లమెంటులో బిల్లు పెట్టించి గవర్నర్ సంతకం తో ఆమోదింప చేపించాలి. వెంటనే తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలని రంగారావు అన్నారుఈ కార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్)మాస్ లైన్(ప్రజాపంథా) ప్రగతిశీల మహిళా సంఘం పిఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి కె.లక్ష్మి. ఎస్.లక్ష్మి.జిల్లా నాయకులు ఏం. బక్కన్న. రామ లక్ష్మణ్. ఎస్. గంగన్న. రావు ఖాన్.గఫూర్. తదితరులు పాల్గొన్నారు.

బీసీ సంఘాల ఐక్యవేదిక జేఏసీ తలపెట్టిన రాష్ట్ర బంద్‌కు బిఆరేస్ మద్దతు

మంచిర్యాల, 16, అక్టోబర్ (ప్రజాజ్యోతి) : బీసీల 42 శాతం రిజర్వే

పాలమూరు యూనివర్సిటీ

స్నాతకోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే యెన్నం

మహబూబ్ నగర్ అక్టోబర్ 16 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) పాలమూరు విశ్వవిద్యాలయం లో గురువారం నాల్గవ స్నాతకోత్సవం వైభవంగా జరిగింది. ఈ వేడుకలకు కులపతి హోదాలో గౌరవ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి గవర్నర్ కు పుష్పగుచ్చం అందించి సాదర స్వాగతం పలికారు. అనంతరం పాలమూరు విశ్వవిద్యాలయం నాల్గవ స్నాతకోత్సవం లో గవర్నర్ 12 మంది స్కాలర్స్ కు పి హెచ్ డి పట్టాలను, 83 మందికి బంగారు పతకాలను అందజేశారు. ప్రముఖ పారిశ్రామికవేత్త మన్నె సత్యనారాయణ రెడ్డి కి తొలి గౌరవ డాక్టరేట్ ను గవర్నర్ ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పి హెచ్ డి స్కాలర్స్ లను బంగారు పతకాల గ్రహితలను మరియు తొలి గౌరవ డాక్టరేట్ గ్రహీత మన్నె సత్యనారాయణ రెడ్డి కి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో న్యూఢిల్లీలో ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి మరియు ప్రభుత్వ సలహాదారు (క్రీడా వ్యవహారాలు) ఎపి జితేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, పాలమూరు ఉపకులాపతి జి.ఎన్ శ్రీనివాస్, రిజిస్ట్రార్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఈ విద్యా సంవత్సరం నుండి ఎస్సీ, ఎస్టీ, బీసీ, ప్రీ-మెట్రిక్ హాస్టళ్లలో కొత్త మెనూ: జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్

గద్వాల అక్టోబర్ 16(ప్రజా జ్యోతి ప్రతినిధి): 2025%-%26 విద్యా సంవత్సరానికి ఎస్.సి., ఎస్.టి,బి.సి,ప్రీ-మెట్రిక్ హాస్టళ్లలో కొత్త మెనూను జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ ఆవిష్కరించారు.గురువారం ఐడీఓసీ తమ ఛాంబర్ నందు ఎస్.సి, ఎస్.టి,బి.సి, ప్రీ-మెట్రిక్ హాస్టళ్లలో 2025-26 మెనూ వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని ఎస్.సి,ఎస్.టి,బి.సి,ప్రీ-మెట్రిక్ హాస్టళ్లలో 2025%-%26 విద్యా సంవత్సరానికి కొత్త,పోషకాహార మెనూ అమలులోకి వచ్చిందని తెలిపారు.మంచి ఆహారం,మంచి ఆరోగ్యం,మంచి విద్య%-%ఈ మూడు ఒకదానికొకటి విడదీయరాని అంశాలు అని,విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి నాణ్యమైన ఆహారం అందించడం ప్రభుత్వ అత్యంత ప్రాధాన్య లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి శారీరక,మానసిక అభివృద్ధికి తోడ్పడే విధంగా నిత్య ఆహారంలో పోషక పదార్థాలు ఉండేలా కొత్త మెనూను రూపొందించామని తెలిపారు.పిల్లల శ్రేయస్సు దృష్ట్యా ఆహారంలో నాణ్యతా ప్రమాణాలు కచ్చితంగా పాటించాలని, వంటశాలల్లో పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు ఆదేశించారు. హాస్టళ్లలో వండే ప్రతి భోజనం తాజా పదార్థాలతో సిద్ధం చేయాలని,విద్యార్థులకు భోజనం సమయానికి అందించాలని అధికారులకు సూచించారు. హాస్టల్ వంటగదులు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉండేలా పర్యవేక్షణ జరగాలని,నీటి వనరులు,నిల్వ ప్రదేశాలు శుభ్రంగా ఉంచాలని ఆయన అన్నారు. విద్యార్థుల ఆరోగ్యంపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని, ఆహారంలో ఎటువంటి నిర్లక్ష్యం చోటు చేసుకోకూడదని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ అధికారి అక్బర్ పాషా, ఈ.డి ఎస్సీ కార్పొరేషన్ నుషిత, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

అధికారులు ఆపినా ఆగని అక్రమ మైనింగ్

అడ్డాకుల. అక్టోబర్ 16 (ప్రజా జ్యోతి) అడ్డాకుల మండలం కందూరు రామలింగేశ్వర స్వామి గుట్టపై జరుగుతున్న అక్రమ మైనింగ్‌హౌరెవెన్యూ అధికారులు ఆపినా ఆగడం లేదని, బిజెపిహో మండల అధ్యక్షులు రమేష్ ఆరోపించారు. గురువారం కందూరు రామలింగేశ్వర స్వామి గుట్ట దగ్గర విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతులు లేకుండాహౌదాపు రెండు నెలల నుండి అక్రమ మైనింగ్ జరుగుతుందని తెలిపారు.హౌ టెంపుల్ అభివృద్ధి పేరుతో టెంపుల్ ఆవరణంలో బ్లాస్టింగ్లు నిర్వహిస్తూ కొండను పగలగొట్టి ప్రతి రోజు సుమారుగా 15 ట్రాక్టర్ల రాయిని ఇతర ప్రాంతాలకు తరలిస్తున్న అధికారులు మాత్రం పట్టించుకోవడంలేదని ఆరోపించారు. దాదాపు కోటి యాభై లక్షల రాయి అమ్ముకున్నారని, పురాతన విగ్రహాలు ఉన్నటువంటి బండరాళ్లను సహితం పగలగొట్టి ఇతర ప్రాంతాలకు తరలించాలని ఆరోపించారు. కాందూరు రామలింగేశ్వర స్వామి దేవాలయం ఈవో, మైనింగ్,హౌరెవిన్యూ, ఫారెస్ట్ అధికారులపైహౌర్యులుహౌ తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా నాయకులు గట్టు మల్లేష్ గౌడ్, కారెడ్డి రఘువర్ధన్ రెడ్డి, మందడి అశోక్ రెడ్డి, ధర్మారెడ్డి, జంగం సుందరయ్య, పాల్గొన్నారు.

హరిత హోటల్‌లో సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమం

గద్వాల (ప్రజా జ్యోతి) అక్టోబర్ 16: గద్వాల జిల్లాలో హరిత హోటల్ జోగులాంబ గద్వాల్ జిల్లా డీసీసీ అధ్యక్ష పదవి నియామకం పై సమావేశం అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ గద్వాల జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ గద్వాల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి సరిత ఆధ్వర్యంలో సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా ఆ కార్యక్రమా ముఖ్య అతిథిగా పాండిచేరి మాజీ ముఖ్యమంత్రి నారాయణ స్వామి హాజరయ్యారు ముందుగా శాలువాతో సత్కరించి స్వాగతం పలికిన ఎఐసిసి కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్ ఏ సంపత్ కుమార్.సంపత్ కుమార్ మాట్లాడుతూ.. దేశంలో ఏ రాజకీయ పార్టీలో లేనివిధంగా కాంగ్రెస్ పార్టీలో మాత్రమే ప్రజాస్వామ్యబద్ధంగా జిల్లా అధ్యక్షుడిని ఎన్నుకోవడం జరుగుతుంది అని జిల్లా అధ్యక్ష పదవికి కిందిస్థాయి కార్యకర్త నుంచి పై స్థాయి నాయకుడి వరకు ఎవరైనా దరఖాస్తు పెట్టుకోవడానికి అవకాశం ఉంది అని అన్నారు. జిల్లా అధ్యక్ష పదవికి పోటీపడేవారు ముఖ్యంగా కొన్ని విషయాలను దృష్టిలో పెట్టుకోవాలని అన్నారు. అందులో ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీకి నిబద్ధతగా కట్టుబడి ఉండడం ఐదు సంవత్సరాలకు పైబడి కాంగ్రెస్ పార్టీలో కొనసాగడం మరియు ఎలాంటివివాదాస్పదమైన వివాదాల్లో తలదూర్చకుండా ఉండడం క్రిమినల్ కేసులు లాంటివి లేకుండా ఉండడం లాంటి తదితర అంశాలు పరిగణలోకి తీసుకొని జిల్లా అధ్యక్ష పదవి కట్టబెట్టడం జరుగుతుంది అని సంపత్ కుమార్తెలిపారు. ఈ కార్యక్రమంలో జోగులాంబ గద్వాల జిల్లా ఇంచార్జి సంధ్య రెడ్డి, ఎమ్మెల్సీ అమీర్ అలీఖాన్,మార్కెట్ కమిటీ చైర్మన్ దొడ్డప్ప,తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రెటరీ రాజీవ్ రెడ్డి,ఎన్ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షుడు వెంకటేష్, యూత్ కాంగ్రెసు జిల్లా అధ్యక్షులు తిరుమలేష్, రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్షావలి ఆచారి,తదితర ముఖ్య నాయకులు కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మఖ్తల్‌లో అర్ధరాత్రి దొంగల బీభత్సం

– అడ్డొచ్చిన వృద్ధుడిపై దుండగులు గొడ్డలి సుత్తితో దాడి

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,అక్టోబర్ 16 (ప్రజా జ్యోతి): మఖ్తల్ పట్టణంలో రోజురోజుకు దొంగల బీభత్సం పెరుగుతుండడంతో అసలేం జరుగుతుందన్న భయంతో మఖ్తల్ పట్టణ ప్రజలు ఆందోళన చెందుతున్నారు. నారాయణపేట జిల్లా మఖ్తల్ మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డు కొత్త గార్లపల్లి గ్రామంలో బుధవారం అర్ధరాత్రి రెండు గంటల ప్రాంతంలో దోపిడీ దొంగలు అర్ధరాత్రి ఓ ఇంట్లో చొరబడి బీభత్సం సష్టించారు. ఇంట్లోకి చొరబడ్డ ముగ్గురు దొంగలు బీరువాను తెరిచేందుకు ప్రయత్నించగా తాళం రాకపోవడంతో ఇంట్లో నిద్రిస్తున్న మహిళ మెడలోని తులం బంగారు పుస్తేల తాడు అపహరించుకోవడంతో అనిత అనే మహిళ పెద్దగా కేకలు వేస్తూ పక్క రూమ్లో నిద్రిస్తున్న ఆమె మామను నిద్ర లేపడంతో ఇంటి యజమాని అయిన 70 సంవత్సరాల వృద్ధుడు అంజప్ప దుండగులను అడ్డుకునేందుకు ప్రయత్నించగా దుండగులు వెంట తెచ్చుకున్నటువంటి సుత్తితోపాటు ఇంట్లో ఉన్న గొడ్డలిని తీసుకుని వృద్ధుడిపై దాడి చేయడంతో తలకు తీవ్ర గాయం అయింది. తలకు తీవ్రంగా గాయమైనా కూడా వృద్ధుడు అంజప్ప ప్రతిఘటించి చాకచక్యంగా వ్యవహరించి దొంగను పట్టుకొని గట్టిగా అరవడంతో మిగిలిన ఇద్దరు దొంగలు పరారయ్యారు. అప్పటికే చుట్టుపక్కల వారు గ్రామస్తులు దొంగను పట్టుకొని దేహశుద్ధి చేసి చెట్టుకు కట్టేసి పోలీసులకు సమాచారం ఇచ్చారు. వ్యవసాయ పనులకు వెళ్లి అలసిపోయినా తాము ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో దొంగలు ఇలా చొరబడి సుత్తి ఇంట్లో దొరికిన వస్తువులతో దాడులు చేస్తూ బీభత్సం సృష్టిస్తే భయం వేస్తుందని అసలు మఖ్తల్ పట్టణంలో ఏం జరుగుతుందో అర్థం కాని పరిస్థితిలో ఉన్నామని ప్రజలు వాపోతున్నారు. మఖ్తల్ లో రోజురోజుకు పెరుగుతున్న దొంగల బీభత్సాన్ని అరికట్టేందుకు మఖ్తల్ పోలీస్ స్టేషన్లో సిబ్బందిని పెంచి రక్షణ కల్పించాలని పట్టణ ప్రజలు కోరుకుంటున్నారు.

వివాహ రిసెప్షన్ కార్యక్రమంలో

పాల్గొన్న ఆయాపాటి నాయకులు

గద్వాల (ప్రజా జ్యోతి) అక్టోబర్ 16: సంజన కుటుంబ సభ్యుల ఆహ్వానం మేరకు గురువారం రోజున జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల మండలం పూడూరు ఎస్బిఐ బ్యాంకులో క్లర్కుగా పని చేస్తున్న సంజన సునీత ల.వివాహ రిసెప్షన్ కార్యక్రమంలో పాల్గొని వారికివివాహశుభాకాంక్షలు తెలిపినకాంగ్రెస్ పార్టీ నాయకుడు దరూర్ రామన్న,బీఎస్పీ గద్వాల నియోజకవర్గ అధ్యక్షుడు బండారి యేసు రాజు,స్పేరో గద్వాల్ జిల్లా అధ్యక్షుడు బండారి సునంద,క్యూ న్యూస్ రిపోర్టర్ రఫీ,ప్రజా జ్యోతి రిపోర్టర్ గోపాల్,కరుణ,తదితరు పాల్గొన్నారు.

గవర్నర్‌కు ఘన స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్

మహబూబ్ నగర్ అక్టోబర్ 16 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) జిల్లా కలెక్టర్ కార్యాలయం కు చేరుకున్న రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ కు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఘనంగా స్వాగతం పలికారు. పోలీస్ గౌరవ వందనం స్వీకరణ అనంతరం వివిధ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్ లను గవర్నర్ పరిశీలించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరం లో జిల్లా అధికారులు, వివిధ రంగాల ప్రముఖులతో సమావేశం, హాజరైన రాష్ట్ర గవర్నర్ కార్యాలయం ప్రిన్సిపల్ సెక్రెటరీ దాన కిషోర్, మహబూబ్ నగర్ ఎం.పి డి.కె.అరుణ, మహబూబ్ నగర్ శాసన సభ్యులు యెన్నం శ్రీనివాసరెడ్డి, జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, డి.ఐ.జి చౌహాన్, ఎస్.పి.డి.జానకి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

మధ్యహ్నం భోజనంలో పురుగులు

– మఖ్తల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ముందు విద్యార్థులు నిరసన

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,అక్టోబర్ 16 (ప్రజా జ్యోతి): మధ్యహ్నం భోజనంలో పురుగులు రావడంతో బంగారు అన్నం మీకా.. పురుగుల అన్నం మాకు అంటూ విద్యార్థినీ విద్యార్థులు, ఏబీవీపీ నాయకులు మఖ్తల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ముందు నిరసనకు దిగారు. నారాయణపేట జిల్లా మఖ్తల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మధ్యహ్నం భోజనంలో పురుగులు రావడంతో విద్యార్థులు అన్నాన్ని చెత్త కుప్పలో పారబోసి,నాణ్యమైన పురుగులు లేని ఆహారం తమకు అందించాలని డిమాండు చేస్తూ పాఠశాల ముందు ఏబీవీపీ నాయకులతో కలిసి బైఠాయించి విద్యార్థులు నిరసన చేపట్టారు. తమకు నిన్న కూడా పురుగుల అన్నం వడ్డించారని, ఈరోజు కూడా యదావిధిగా పురుగుల అన్నం వడ్డిస్తే తాము ఆహారం ఎలా తీసుకోవాలని గంటన్నర పాటు పాఠశాల ముందు బైఠాయించి నిరసన కార్యక్రమం చేపట్టారు. అన్నంలో పురుగులు రావడం ఏంటని మధ్యాహ్న భోజనం కాంట్రాక్టర్ ను హెడ్మాస్టర్ ను అడగగా రెండు పురుగులకే ఇంత రాద్ధాంతం చేస్తే ఎలా అని కొట్టిపారేస్తున్నారని, విద్యార్థుల పట్ల అధికార యంత్రాంగం ఎంత నిర్లక్ష్యంగా ఉందో అన్న దానికి ఉదాహరణ ఈ పాఠశాల నిర్వాహకం చూస్తే తెలుస్తుందని, పాఠశాలలో గత రెండు రోజులుగా ఇలానే పురుగుల అన్నం, ఉడికి ఉడకని కూరలతో భోజనం పెడుతున్నారని విద్యార్థులు తమకు తెలిపేందుకు వస్తుంటే పాఠశాల ఉపాధ్యాయులు లోపలకు వెళ్ళండి అని విద్యార్థులను భయపెడుతున్నారని ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వినయ్ కుమార్ తెలిపారు. అన్నంలో పురుగులు రావడంతో పాఠశాల ముందు విద్యార్థులు నిరసన చేస్తున్నది తెలుసుకున్న మఖ్తల్ తహసీల్దార్ సతీష్ కుమార్,డీఎంసిఎస్ సైదులు పాఠశాల వద్దకు చేరుకొని అన్నను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని ఎందుకు అందించడం లేదని, పురుగుల అన్నం తినలేక విద్యార్థులు ఇబ్బంది పడుతుంటే వారిని ఉపాధ్యాయులు భయపెట్టడం ఏంటని పాఠశాల వద్దకు చేరుకున్న మఖ్తల్ తహసీల్దార్ సతీష్ కుమార్ డీఎంసిఎస్ సైదులుతో ఎబివిపి నాయకులు వాగ్వాదానికి దిగారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన అధికారులు మరోసారి ఇలాంటివి పునరావృతం కాకుండా నాణ్యమైన పురుగులు లేని ఆహారాన్ని విద్యార్థులకు అందిస్తామని హామీ ఇవ్వడంతో విద్యార్థులు నిరసన విరమించారు.

పాండిచ్చేరి మాజీ ముఖ్యమంత్రికి

ఘన స్వాగతం కాంగ్రెస్ నాయకులు

అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) అక్టోబర్ 16: అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు పాండిచ్చేరి మాజీ ముఖ్యమంత్రి నారాయణ స్వామికి వెంకటేష్ యాదవ్ ఎర్రవల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కార్యకర్తలతో కలిసి ఘనంగా సన్మానించి స్వాగతం పలకడం జరిగింది.

ఎమ్మెల్సీ చల్లా జిల్లా

పంచాయతీ రాజ్ అధికారులతో సమీక్ష సమావేశం

అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) అక్టోబర్ 16: జోగులాంబ గద్వాల జిల్లా జిల్లా పంచాయతీరాజ్ శాఖ అధికారులతో ఉమ్మడి మహబూబ్ గర్

ఎమ్మెల్సీ చల్లా వెంకట్రాంరెడ్డి,అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు గురువారం కర్నూలు జిల్లాలో చల్లా వెంకట్రామిరెడ్డి నివాసంలో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులను జిల్లాలో ఎక్కడెక్కడ ఏ ఏ పనులు చేస్తున్నారు ఏ పనులు పెండింగ్లో ఉన్నాయి ఏ పనులు ఎంతవరకు వచ్చాయి అనే దాని విషయంలో అధికారుల ద్వారా విచారణ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీరాజ్ అధికారులు సిబ్బంది ఉన్నారు.

కొండ్రంపల్లి గ్రామం బీటీ రోడ్డు

పనులు చేపట్టకపోతే స్థానిక సంస్థల ఎన్నికలను బహిష్కరిస్తాం

ధన్వాడ అక్టోబర్ -16(ప్రజా జ్యోతి) నారాయణపేట జిల్లా ధన్వాడ మండల పరిధిలోని కోండ్రోన్ పల్లి గ్రామంలో బీటీ రోడ్డు పనులు చేపట్టాలంటూ గురువారం సిపిఐ ఆధ్వర్యంలో రోడ్డుపై రాస్తారోకో కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమం లో భాగంగా నారాయణపేట జిల్లా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి వెంకటేష్ మాట్లాడుతూ గత మూడు నెలల నుండి కొండ్రంపల్లి గ్రామానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం లేక ప్రజలు అటు విద్యార్థులు గ్రామస్తుల తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన వివరించారు పలుసార్లు మండల స్థాయి. జిల్లా స్థాయి అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన చేపట్టడం లేదని ఆయన విమర్శించారు లాల్కోట క్రాస్ రోడ్డు నుండి పూసలపాడు కొండ్రంపల్లి కోటూరు గ్రామాలకు వెళ్లే రహదారి కంకర తేలి గుంతలు ఏర్పడి వాహనదారులు నానా ఇబ్బందులకు గురవుతున్న అధికారులు పట్టించుకోవడం లేదన్నారు కొండ్రంపల్లి బీటీ రోడ్డు గుంతలమయం కావడంతో కొండ్రంపల్లి గ్రామానికి వచ్చే ఆర్టీసీ బస్సు కూడా బందు కావడం జరిగిందని ఆయన వివరించారు అటు మూడు గ్రామాల రైతులకు ప్రజలకు విద్యార్థులకు రాకపోక సౌకర్యాలకు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. కొండ్రంపల్లి లాల్కోట పూసలపాడు వెళ్లే బీటీ రోడ్డు పనులు చేపట్టకపోతే స్థానిక సంస్థల ఎన్నికలను అడ్డుకుంటామన్నారు. పలుసార్లు సంబంధిత ఇరిగేషన్ అధికారులకు ఈ రోడ్డు విషయంపై విన్నవించిన పట్టించుకోవడం లేదన్నారు. కొండ్రంపల్లి గ్రామానికి వెళ్లే బీటీ రోడ్డుపై జిల్లాస్థాయి అధికారులు స్పందించకపోతే. మూడు గ్రామాల రైతుల ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు ఈ రాస్తారోకో కార్యక్రమంలో కొండ్రంపల్లి గ్రామస్తులు గ్రామం మాజీ సర్పంచ్ నర్సింలు బాలరాజు శాంతన్న అబ్దుల్ హమీద్ మోహన్ రాజు రామప్ పద్మా రెడ్డి రాజప్ప తదితరులు పాల్గొన్నారు

42% రిజర్వేషన్ కోసం పోరాటానికి పిలుపు

హనుమకొండ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 10,(ప్రజాజ్యోతి) : హనుమకొండ ఏషియన్ మాల్ ప్రాంతంలో బీసీ ఇంటలెక్చువల్ ఫోరం మరియు బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ ఆధ్వర్యంలో జరిగిన విలేకర్ల సమావేశంలో 42% రిజర్వేషన్ల సాధన కోసం కేంద్రాన్ని ఒత్తిడి చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. బీసీ ఇంటలెక్చువల్ ఫోరం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ కూరపాటి రమేష్ మాట్లాడుతూ, బహుజనులు ఐక్యంగా పోరాడి పార్లమెంటులో బిల్లు పెట్టి, తొమ్మిదో షెడ్యూల్లో చేర్చడమే లక్ష్యంగా ఉద్యమించాలన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా జేఏసీ చైర్మన్ డాక్టర్ చందా మల్లయ్య మాట్లాడుతూ, బహుజనులు ఏకతాటిపైకి వచ్చి 42% రిజర్వేషన్ల సాధన కోసం రాష్ట్రస్థాయిలో కార్యాచరణ చేపట్టాలని పిలుపునిచ్చారు.వేదిక కోఆర్డినేటర్ మండల పరుశరాములు, జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ కె. వీరస్వామి తదితరులు మాట్లాడుతూ, రాజకీయాధికారం లేకపోతే బీసీల అభివృద్ధి సాధ్యం కాదని, ప్రతి గ్రామంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ నాయకులు ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

హసన్‌పర్తి పోలీస్‌స్టేషన్‌ను సందర్శించిన వరంగల్ పోలీస్ కమిషనర్

హసన్‌పర్తి, అక్టోబర్ 16 (ప్రజాజ్యోతి) : వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ గురువారం హసన్‌పర్తి పోలీస్‌స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా కాజీపేట ఏసీపీ ప్రశాంత్ రెడ్డి, హసన్‌పర్తి ఇన్‌స్పెక్టర్ చేరాలు పుష్పగుచ్ఛాలతో కమిషనర్‌కు స్వాగతం పలికారు. కమిషనర్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి, పరిధిలోని గ్రామాల్లో నమోదవుతున్న ఫిర్యాదులు, నేరాల నియంత్రణ చర్యలు, రౌడీషీటర్లు, అనుమానితులపై జరుగుతున్న పర్యవేక్షణ అంశాలపై అధికారులతో సమీక్షించారు. హన్మకొండ–కరీంనగర్ ప్రధాన రహదారిపై జరిగే రోడ్డు ప్రమాదాల నివారణకై తీసుకుంటున్న చర్యలపై వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సన్ ప్రీత్ సింగ్ మాట్లాడుతూ, బాధితులకు పారదర్శకంగా న్యాయం చేయాలని, నీతి, నిజాయితీతో విధులు నిర్వర్తించి ప్రజల విశ్వాసాన్ని సంపాదించాలన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఆర్థిక ఆసరాను వెంటనే అందించాలి

– జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 16 (ప్రజాజ్యోతి) : దశల వారీగా జరిగే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు సంబంధించిన బిల్లులు వెంటనే లబ్ధిదారులకు అందేలా క్షేత్ర స్థాయిలో అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల మీద హోసింగ్ పీడీ, మండల స్పెషల్ అధికారులు, ఎంపీడీఓ, ఎంపీఓ, ఇంజనీరింగ్ అధికారులతో గురువారం క్యాంపు కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ గూగుల్ మీటింగ్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దశల వారీగా నిర్మాణాలు అవుతున్న ఇందిరమ్మ ఇళ్ల ఫోటోలను త్వరగా ఆన్లైన్ లో నమోదు చేసి లబ్ధిదారులకు బిల్లు లు వచ్చేలా అధికారులు కృషి చేసి వారికి ఆర్థిక ఆసరా కలిగించాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలలో మరుగు దొడ్లు నిర్మించుటకు లబ్ధిదారులకి వెంటనే మంజూరు ఇవ్వాలన్నారు. డిఆర్డిఓ ఆధ్వర్యంలో స్వయం సహాయక సభ్యులకు బ్రిక్, సిమెంట్, సెంట్రింగ్ యూనిట్స్ ఏర్పాటుకి రుణాలను అందించాలన్నారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకంలో భాగంగా గుర్తించిన అర్హులైన లబ్ధిదారుల జాబితాను గ్రామ స్థాయిలో పరిశీలన అధికారులని నియమించి మరోసారి ఆ జాబితాను క్షుణ్ణంగా పరిశీలించి ధ్రువీకరించాలన్నారు.

హెచ్ఐవి పైన ప్రతి ఒక్కరికి అవగాహన అవసరం

– మండల వైద్య అధికారి పి.బి.ఆచార్య

నల్లబెల్లి/ అక్టోబర్ 16 (ప్రజాజ్యోతి) : హెచ్ఐవి సంక్రమణపై ప్రతి ఒక్కరికీ స్పష్టమైన అవగాహన అవసర మని వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల వైద్య అధికారి పి.బి. ఆచార్య తెలిపారు. గురువారం మండల కేంద్రంలో వైఆర్జి కేర్ లింక్ వర్కర్ స్కీమ్ ఆధ్వర్యంలో జరిగిన హెచ్ఐవి అవగాహన ర్యాలీని ఆయన జెండా ఊపి ప్రారంభించి మాట్లాడారు. హెచ్ఐవి వ్యాధి నాలుగు ప్రధాన మార్గాల ద్వారా మాత్రమే వ్యాపిస్తుందని ఆయన పేర్కొన్నారు. అవి అసురక్షిత లైంగిక సంబంధాలు, కలుషిత రక్త మార్పిడి, కలుషిత సూదులు లేదా చిరంజీలు, హెచ్ఐవి భారిన తల్లిదండ్రులకు పుట్టిన పిల్లలు. ఇతర ఏ పద్ధతుల ద్వారా హెచ్ఐవి వ్యాపించదని స్పష్టం చేశారు. హెచ్ఐవి బాధితుల పట్ల సమాజం వివక్షత చూపకూడదని, వారిని సామాజికంగా ఆదరించాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం మండల సమైక్య కార్యాలయంలో జరిగిన వివో మీటింగులో డిఆర్పి ఎండి ముస్తాక్ మాట్లాడుతూ హెచ్ఐవి, ఎస్.టి.ఐ. వ్యాప్తి, నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరంగా అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో లింక్ వర్కర్ స్కీమ్ ప్రతినిధులు సామల వీరన్న, జరుపుల లింగన్న, మురళి, చింతకింది కుమారస్వామి.స్థానిక యువకులు, గ్రామ పెద్దలు, వైద్య సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు ఎక్కడ?

– రైతుల కష్టాన్ని విసర్మించిన కాంగ్రెస్ ప్రభుత్వం – బిజెపి మండల పార్టీ అధ్యక్షులు మస్తుర్తి శ్రీకాంత్ యాదవ్

ఎల్కతుర్తి అక్టోబర్ 16 (ప్రజాజ్యోతి) : ఎల్కతుర్తి మండల కేంద్రంలోని నిర్వహించిన మీడియా సమావేశంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు మస్తుర్తి శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు సన్న వడ్లు (ఫైన్ వెరైటీ పాడి) సాగు చేసినందుకు హామీ ఇచ్చిన క్వింటాలకు 500 రూ బోనస్ ను ఇప్పటివరకు ఇవ్వకపోవడం పట్ల భారతీయ జనతా పార్టీ తీవ్ర అక్షేపణ వ్యక్తం చేసింది. రుణమాఫీ కానరాకుండా పోయింది. మహిళ అభయాసం ఆగం అయిపోయింది. రాజీవ్ యువవికాసం కరువైపోయింది. సన్న వడ్లు సాగుచేసిన రైతులకు కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన 500 రూపాయలు బోనస్ ఎక్కడ. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు బోనస్ ఇస్తామని పెద్ద ఎత్తున హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని విసర్మించడం రైతులను నిరాశకు గురి చేసిందని బిజెపి నాయకులు పేర్కొన్నారు. సన్న వడ్లు సాగు చేయడం వల్ల రైతులు అధిక వ్యాయాలు భరించాల్సి వస్తున్న, ప్రభుత్వం హామీ ఇచ్చిన బోనస్ అందక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.

బిజెపి పార్టీ రైతుల పక్షాన నిలబడి ప్రభుత్వం తక్షణమే హామీ ఇచ్చిన బోనస్ ను విడుదల చేయాలని బిజెపి డిమాండ్ చేసింది. కనీసం ఇప్పుడు వచ్చే పంటకైనా బోనస్ ఇచ్చేలా చూడాలని మళ్లీ మాటలు హామీలకే పరిమితం అవ్వకుండా చూడాలని హామీ అమలు చేయకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపట్టనున్నట్లు బిజెపి హెచ్చరించింది.

బీసీ హక్కుల సాధన సమితి ఆగ్రహం

కేంద్ర ప్రభుత్వ వైఖరిపై ఆందోళన

నల్లబెల్లి/ అక్టోబర్ 16 (ప్రజాజ్యోతి) : కేంద్ర ప్రభుత్వం బీసీల రిజర్వేషన్ చట్టాన్ని ఆమోదించడంలో నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తోందని బీసీ హక్కుల సాధన సమితి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకింది కుమారస్వామి తీవ్ర ఆక్షేపం వ్యక్తం చేశారు. మోడీ ప్రభుత్వం బీసీ బిల్లును 9వ షెడ్యూల్‌లో చేర్చకపోవడం బీసీల పట్ల వైఖరికి నిదర్శనమని పేర్కొన్నారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ప్రకారం, స్థానిక సంస్థలు, విద్య, ఉద్యోగాలలో 42 శాతం రిజర్వేషన్ల చట్టాన్ని అసెంబ్లీలో అన్ని పార్టీల శాసనసభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించి గవర్నర్ ద్వారా కేంద్రానికి పంపినా నెలలు గడుస్తున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం స్పందించలేదని కుమారస్వామి విమర్శించారు.మోడీ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా సిపిఐ–బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర సమితి పిలుపు మేరకు నల్లబెల్లి మున్సిపల్ పరిధిలోని మెయిన్ రోడ్డుపై బీసీ హక్కుల సాధన సమితి నేతలు చీకటి ప్రకాశ్, మేడిపల్లి రాజు, జక్కుల కార్తీక్, దిండు భరత్, ఎండి సద్దాంలతో కలిసి రాస్తారోకో నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడిన కుమారస్వామి, బీసీల రిజర్వేషన్లు సాధించేంత వరకు అన్ని కులాలు రాజకీయాలకు అతీతంగా పోరాటం కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ నెల 18న బీసీ జేఏసీ తలపెట్టిన రాష్ట్ర బంద్‌కు సమితి పూర్తి మద్దతు ఇస్తోందని ప్రకటించారు. వ్యాపార, వాణిజ్య వర్గాలు, ఉద్యోగులు, మేధావులు, యువత బంద్‌కి సహకరించి బీసీల హక్కుల సాధనకు తోడ్పడాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో భూస కుమారస్వామి, రాజన్న, రాపర్తి సంపత్, మాటూరి హరీష్ తదితరులు పాల్గొన్నారు.

వేటగాళ్లను బైండ్ ఓవర్ చేయించిన పోలీసులు

– పదిహేను మంది అనుమానితుల బైండోవర్

– చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేస్తే శిక్ష తప్పదు – ఎస్ఐ రమేష్

పలిమెల అక్టోబర్ 16 (ప్రజాజ్యోతి) : అటవీ జంతువుల కోసం ఉచ్చులు పెట్టే వేటగాళ్ల ను మండల ఎస్సై రమేష్ ఆధ్వర్యంలో పలిమెల తహసిల్దార్ ముందు బైండోవర్ చేపించడం జరిగింది. మండలంలోని లెంకలగడ్డ, పలిమెల, బోడాయి గూడెం, ముకునూరు గ్రామాలకు చెందిన కొంతమంది వ్యక్తులు తమ పంట చేనుల చుట్టు అడవి జంతువుల కోసం కరెంట్ వైర్ లను మరియు ఉచ్చులు బిగిస్తున్నారని తెలియగా వెంటనే స్పందించి ఎస్ఐ రమేష్ ఆయా గ్రామాలకు చెందిన అనుమానాస్పద పదిహేను మందిని పోలీస్ స్టేషన్ కి పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చిన అనంతరం అడవి జంతువులకు ఉచ్చులు పెట్టడం నేరమని వాటి వలన మనుషులు కూడా గాయపడడం లేదా మరణించే ఆస్కారం ఉందని, ఎవరైనా పంట చేనుల చుట్టూ కరెంట్ వైర్ పెట్టిన, ఉచ్చులు పెట్టినా, పెట్టే వాళ్లకు సహకరించినా వారికి చట్ట ప్రకారం జైలు శిక్ష తప్పదని హెచ్చరించారు. అడవి జంతువులను మాంసం కోసం వేటాడడం, వాటి మాంసం అమ్మటం, తినటం చట్టరీత్య నేరం కనుక అలా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని అన్నారు. కౌన్సెలింగ్ అనంతరం వారందరిని పలిమెల తహసిల్దార్ అనిల్ కుమార్ ముందు హాజరు పరుచగా, తహసిల్దార్ వారందరికీ ఒక్కొక్కరికి యాభై వేల రూపాయలకు బైండ్ఓవర్ చేయునైనది. ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది, తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరు ఆరోగ్యవంతమైన ఆహారాన్ని తీసుకోవాలి..

సిడిపిఓ మధురిమ, డాక్టర్ సరోజ

చెన్నారావుపేట అక్టోబర్ 16 (ప్రజాజ్యోతి) : పోషణ మాసం సందర్భంగా ఐసిడిఎస్ నర్సంపేట పరిధిలోని చెన్నారావుపేట, తిమ్మరాయనపాడ్ సెక్టార్ సూపర్వైజర్లు రాధా, పారిజాతం ఆధ్వర్యంలో పోషణ మాసం కార్యక్రమాన్ని చెన్నారావుపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిడిపిఓ మధురిమ, డాక్టర్ సరోజ ముఖ్య అతిథులుగా హాజరై. ఈ సందర్భంగా మాట్లాడుతూ పోషణ మాసంలో జరుగుతున్న వివిధ కార్యక్రమాలపై అవగాహన కల్పించడం జరిగింది. గర్భిణీలో బాలింతలు కిశోర బాలికలు, చిన్నపిల్లలు ప్రోటీన్స్,విటమిన్లతో కూడిన సమతుల ఆహారం తీసుకోవాలన్నారు. కిశోర బాలికలకు రక్తహీనత పై అవగాహన కల్పించి ఐరన్ అధికంగా ఉండే ఆహారపదార్థాలను సమృద్ధిగా తీసుకోవాలని తెలిపారు. స్త్రీల రుతుక్రమ పరిశుభ్రత పై అవగాహన కల్పించారు. సరైన పోషణకహారం తీసుకోవడం స్థానికంగా లభించే ఆకుకూరలు పండ్లు కూరగాయలు చిరుధాన్యాలతో చేసినటువంటి రాగి జావా,మిల్లెట్స్ తో చేసినటువంటి ఆహారాలు అధికంగా తీసుకోవాలని సూచించారు. అనంతరం వెల్ బేబీ షో నిర్వహించి పిల్లలకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోషణ అభియాన్ కోఆర్డినెటర్స్ శ్రీలత,అనిత, ఐకెపి సభ్యులు, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు.

ఎర్ర సుగుణమ్మ పార్థివానికి పూలమాల వేసిన కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు

చెన్నారావుపేట అక్టోబర్ 16 (ప్రజాజ్యోతి) : చెన్నారావుపేట మండలంలోని అమీనాబాద్ గ్రామంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఎర్ర మల్లారెడ్డి. తల్లి ఎర్ర సుగుణమ్మ బుధవారం సాయంత్రం అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు ఈ విషయం తెలుసుకున్న. కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్. పూలమాల వేసి సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ . నన్నే బోయిన. రమేష్ యాదవ్, మండల యువ నాయకుడు వట్టే శ్రీనివాసరెడ్డి, జిల్లా కిసాన్ సెల్ ఉపాధ్యక్షులు సాదు. మధుసూదన్ రెడ్డి, చెన్నారావుపేట మండల కిసాన్ సెల్ అధ్యక్షులు. సంపత్ రెడ్డి, నారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు..

వరద బాధితులకు చేయూత

వెంకటాపురం, అక్టోబర్ 16 (ప్రజాజ్యోతి) : ములుగు జిల్లా, వెంకటా పురం మండలంలోని కాఫేడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మారుమూల ప్రాంత గ్రామాలలోని 350 వరద బాధిత కుటుంబాలకు గురువారం నిత్య వసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి లుగా వెంకటాపురం మండల తాహశీల్దార్ వేణుగోపాల్,సర్కిల్ ఇన్స్పెక్టర్ ముత్యం రమేష్, హాజరయ్యారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ.. పేద, బడుగు బలహీన వర్గాలకు ప్రజలకు సహాయ సహకారాలు అందిస్తున్న కాఫేడ్ స్వచ్ఛంద సంస్థ ఇంకా ఎన్నో సేవలు అందించాలని అన్నారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి సర్కిల్ ఇన్స్పెక్టర్ ముత్యం రమేష్ మాట్లాడుతూ.. మారుమూల గిరిజన ప్రాంతంలో ప్రజలకు అనేక విధా లుగా సహాయ సహకారాలు అందిస్తున్న కాఫేడ్ సంస్థను అభినందిం చారు. సొసైటీ చైర్మన్ చిడెం మోహన్ రావు మాట్లాడుతూ.. కాఫేడ్ స్వచ్ఛంద సంస్థను 2002 సంవత్సరంలో ప్రారంభించి ఏజెన్సీ ఏరియాలో ప్రజలకు ఉపయోగపడే వివిధ పథకాలు,అభివృద్ధి పనులను చేస్తుందని కొనియాడారు.వెంకటాపురం బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంప రాంబాబు మాట్లాడుతూ..కాఫేడ్ సంస్థ మొట్టమొదటిసారిగా గ్రామాలలో పొదుపు సంఘాలు ఏర్పాటు చేసి మహిళలు సంతకాలు పెట్టే విధంగా నేర్పించడం,అలాగే గ్రామంలోని బడి మానేసిన పిల్లలను పాఠశాలలో చేర్పించే విధంగా సేవలు చేయడం జరిగిందని అన్నారు.ఏజెన్సీ ప్రాంతంలో సేవలు అందిస్తున్న కాఫేడ్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ లూర్థు రాజును అభినందించారు.ఈ కార్యక్రమంలో వెంకటాపురం మండల కోఆర్డినేటర్ గొంది కామేష్,గొంది హనుమంత్,వెంకటాపురం వాజేడు మండల యానిమేటర్స్ ప్రశాంత్, నరేష్, ప్రసాద్, ఇందిరా, సుజల, పద్మ, భాస్కర్, స్వరూప, రమాదేవి, కిషోర్ వెంకటాపురం మండల బిఆర్ఎస్ నాయకుడు గుడపర్తి నరసింహా మూర్తి,కాంగ్రెస్ నాయకుడు మురళి, ఫాధర్ ఇనరెడ్డి, ప్రింట్, ఎలక్ట్రాన్ మీడియా పాల్గొనడం జరిగింది.

నూగూరు సబ్ సెంటర్ పరిధిలో వైద్య శిబిరం

– సీజనల్ వ్యాధుల పట్ల ప్రమాదంగా ఉండాలి

– మాతా శిశు సంరక్షణ వైద్యాధికారి డాక్టర్ భాస్కర్

వెంకటాపురం, అక్టోబర్ 16 (ప్రజాజ్యోతి) : ములుగు జిల్లా, వెంకటా పురం మండలం,బర్లగూడెం గ్రామపంచాయతీ నూగురు సబ్ సెంటర్ పరిధిలోని చిన గంగారం,మైతాపురం గ్రామాలలో గురువారం మాత శిశు సంరక్షణ వైద్యాధికారి డాక్టర్ భాస్కర్ ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో బాలింతలకు, గర్భవతులకు, అలాగే జ్వర పీడితులను గుర్తించి రక్తపూత సేకరణ ఆర్టిటి నిర్ధారణ పరీక్షలు చేశారు. మధుమేహం, రక్తపోటు వంటి వ్యాధిగ్రస్తులకు నెలవారి మందులు అందజేశారు.ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ.. మారుమూల గ్రామాలలోని ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు.పరిశుభ్రమైన కాసిచల్లార్చిన నీటిని తాగాలని, ప్రతి ఒక్కరూ దోమతెరలు వాడాలని సూచించారు. బాలింతలు వ్యాధి నిరోధక టీకాలు తప్పనిసరిగా వేయించుకోవాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఈఓ కోటిరెడ్డి, స్టాఫ్ నర్స్ స్వప్న,హెల్త్ అసిస్టెంట్ రాఘవులు, అంగన్వాడీ టీచర్లు,ఆశ కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొనడం జరిగింది.

కాంగ్రెస్ ప్రభుత్వం బాకీ పడ్డ ప్రతి రూపాయి చెల్లించాలి

– ఊరుగొండలో ప్రతి ఇంటికి బాకీ కార్డులు పంపిణి

దామెర, అక్టోబర్ 16 (ప్రజాజ్యోతి) : మాయ మాటలు చెప్పి తెలంగాణ ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు బాకీ ఉన్న ప్రతి రూపాయి చెల్లించాలని బిఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. దామెర మండలం ఊరుగొండలో బిఆర్ఎస్ నాయకులు ప్రతి ఇంటికి 'కాంగ్రెస్ బాకీ కార్డు'లు అంద చేశారు. పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆదేశాల మేరకు ఊరుగొండ గ్రామ కమిటీ అధ్యక్షుడు కూనాటి సునిల్ రెడ్డి అధ్యక్షతన ఇంటింటికి బాకీ కార్డులు పంచుతూ కాంగ్రెస్ వైఫల్యాల్సను వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ప్రజలను మోసం చేసిందన్నారు. స్థానిక ఎన్నికలు నిర్వహించేందుకు జంకుతున్న ప్రభుత్వం బిసి లను తప్పుదోవ పట్టించేందుకే కోర్ట్ కు సరైన సమాధానం ఇవ్వలేక పోయిందన్నారు. కార్యక్రమం లో పాల్గొన్న మాజీ వైస్ ఎంపీపీ జాకిర్ అలీ, జిల్లా బిఆర్ఎస్ నాయకులు బండి సతీష్ ముదిరాజ్, మాజీ సర్పంచ్ గోగుల సత్తిరెడ్డి, మాజీ ఎంపీటీసీ గండు సుదర్శన్, నాయకుడు పోలెపాక ఆరోగ్యం, ఆటో యూనియన్ అధ్యక్షుడు పోలెపాక రాజు, మాజీ ఉపసర్పంచ్ విద్యాసాగర్, పోలెపాక రాజేందర్, కందికొండ నాగరాజు, కొమురయ్య, సదయ్య నరేష్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

దీపావళి పండగ నిర్ణయంపై భక్తులకు వివరణ

– ధూప దీప నైవేద్య సంఘం మండల అధ్యక్షులు సదా నిరంజన్ సిద్ధాంతి

ఎల్కతుర్తి అక్టోబర్ 16 (ప్రజాజ్యోతి) : ఎల్కతుర్తి మండలం వల్లభాపూర్ గ్రామం లోని పశుపతినాథ్ దేవస్థానం అర్చకులు ధూప దీప నైవేద్య సంఘం మండల అధ్యక్షులు సదా నిరంజన్ సిద్ధాంతి దీపావళి పండగ తేదీపై భక్తులకు స్పష్టతనిచ్చారు. స్వస్తి శ్రీ విశ్వ వాసు నామ సంవత్సరం దక్షిణాయనం ఆశ్వీజ మాసం అమావాస్య సందర్భంగా దీపావళి పండగ ఆచరణలో భక్తులు ఎలాంటి అయోమయం చెందకుండా వివరణ అందజేశారు. సిద్ధాంతి నిరంజన్ మాట్లాడుతూ, అక్టోబర్ 20వ తేదీ (సోమవారం) రోజున మంగళహారతులు ఇచ్చుకొని ధనలక్ష్మి పూజలు నిర్వహించి దీపావళి పండుగను ఆనందంగా జరుపుకోవాలని సూచించారు. అలాగే అక్టోబర్ 21వ తేదీ (మంగళవారం) రోజున సూర్యోదయ సమయానికే అమావాస్య తిథి ఉండడంతో ఆరోజు అమావాస్య తిథిని ప్రమాణికంగా తీసుకొని శ్రీ కేదారేశ్వర వ్రతములు ఆచరించాలి బుధవారం రోజున ఉదయం 9 గంటల వరకు (అక్టోబర్ 22) భక్తులు శ్రీ కేదారేశ్వర నోము ఎత్తుకోవచ్చని తెలిపారు. సిద్ధాంతి మరో ముఖ్యమైన అంశాన్ని వివరించారు. ఈ సంవత్సరం స్వాతి నక్షత్రం లేని కారణంగా కొత్త నోములు చేయడం లేదా పడిపోయిన నోములు పూరించడం సాధ్యం కాదని తెలిపారు. భక్తులు ఈ సూచనలను పాటిస్తూ శాస్త్రోక్తంగా దీపావళి పండుగను జరుపుకోవాలని పిలుపునిచ్చారు.

వినాయక వైన్ షాపులో దొంగల బీభత్సం నగదు, మద్యం మాయం

ఎల్కతుర్తి అక్టోబర్ 16 (ప్రజాజ్యోతి) : ఎల్కతుర్తి మండల కేంద్రం లోని ములుగూర్ రోడ్డులో ఉన్న వినాయక వైన్స్ లో బుధవారం రాత్రి దొంగలు బీభత్సం సృష్టించారు.వైన్ షాప్ పైకప్పు రేకులను కట్ చేసుకుని షాప్‌లోకి దొంగలు ప్రవేశించి నగదు, మద్యం సీసాలు, అలాగే సీసీ కెమెరా ఫుటేజ్ బాక్సులు కూడా దోచుకెళ్లినట్లు నిర్వాహకులు తెలిపారు. సమాచారం అందుకున్న ఎల్కతుర్తి పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు స్థానిక పోలీసు వర్గాలు వెల్లడించాయి.

జిల్లా స్థాయి ఖోఖో పోటీల్లో సత్తా చాటిన రాయపర్తి గురుకుల విద్యార్థినీలు

– విద్యార్థినులను అభినందించిన ప్రిన్సిపాల్ సరిత

రాయపర్తి అక్టోబర్ 16 ప్రజాజ్యోతి : వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కేంద్రంలో 69వ (ఎస్ జి ఎఫ్) ఫెడరేషన్ నిర్వహించిన జిల్లా స్థాయి ఖో ఖో క్రీడా పోటీలలో రాయపర్తి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులు మొదటి స్థానంలో నిలిచి సత్తా చాటారు. ఈ సందర్భంగా గెలుపొందిన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ అభినందనలు తెలియజేశారు.

అండర్ 14 విభాగంలో ఏడవ తరగతి చదువుతున్న లాస్య నందిని, శ్రీమాన్య, సలోమి, లాస్య, లక్ష్మీ ప్రసన్న విద్యార్థినిలు ఈ క్రీడా పోటీల్లో పాల్గొని విజయం సాధించారు. ఈ సందర్భంగా గెలుపొందిన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్ సరిత, ఉపాధ్యాయ బృందం మెమెంటో అందజేసి ఘనంగా సత్కరించారు.

సమయపాలన పాటించని సిబ్బందిపై సస్పెన్షన్ వేటు

మునగాల అక్టోబర్ 16 (ప్రజా జ్యోతి):
మునగాల మండల తాసిల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ తేజస్

నందలాల్ పవర్ ఆకస్మిక తనిఖీ చేశారు. కలెక్టర్ తనిఖీ సమయంలో సగానికి సగం సిబ్బంది విధులకు గైర్హాజరు కావడంతో కలెక్టర్ విచారణ వ్యక్తం చేశారు. సమయపాలన పాటించని ఆరుగురు(సత్యనారాయణ, సంపత్, సునీల్ గవాస్కర్, దీప్తి, పురుషోత్తం, ప్రశాంత్)రెవిన్యూ సిబ్బందిని సస్పెన్షన్ వేటుచేశారు. దీనిపై వివరణ ఇవ్వాలని తాసిల్దార్ సరితను ఆదేశించారు .

బీసీ రిజర్వేషన్ కోసమై కలిసి కొట్లాడుదాం

మునగాల అక్టోబర్ 16 (ప్రజా జ్యోతి):
న్యాయపరమైన చట్ట సభల్లో విద్యా, ఉద్యోగ, ఆర్థిక రాజకీయ రంగాలలో జనాభా దామాషా ప్రకారం 42 శాతం రిజర్వేషన్లు కేటాయించాలని

రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య పిలుపు మేరకు జరిపే బందుకు బిజెపి పార్టీ మద్దతిస్తున్నట్లు సీనియర్ నాయకులు బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు భద్రంరాజు కృష్ణ ప్రసాద్ తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలకు న్యాయపరమైన రిజర్వేషన్ ఇవ్వాలని అన్నారు. బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్ మాట్లాడుతూ ఈనెల 18 (శనివారం) జరిగే బందును అందరూ బీసీలు స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలనన్నారు. బీసీ రాష్ట్ర నాయకులు ఐతరాజు వీరూ ప్రభుత్వాలు చిత్తశుద్ధితో బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బత్తుల రాంబాబు ,వాడపల్లి నరేష్ ,మండవ శీను ,ఎన్.పాపచారి తదితరులు పాల్గొన్నారు.

స్వాములకు 10 వ రోజు జరిగిన అన్న ప్రసాద వితరణ

అనంతగిరి, అక్టోబర్ 16 (ప్రజాజ్యోతి):
మండల పరిధిలో తెలంగాణ శబరిమల గా పేరొందిన శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి ఆలయంలో నిత్యాన్నదానం 10 వ రోజు సైతం ఘనంగా

కొనసాగింది.అయ్యప్ప దీక్ష చేపట్టిన 500 మంది స్వాములు అన్న ప్రసాద వితరణ భిక్ష స్వీకరించారు.ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ కొండపల్లి వాసు మాట్లాడుతూ అయ్యప్ప దీక్ష చేపట్టిన స్వాములు నిత్య అన్నదాన ప్రసాదాన్ని స్వీకరించి స్వామివారి ఆశీస్సులకు పాత్రులు కావాలని కోరారు. అన్నదానానికి దాతలుగా వ్యవహరిస్తున్న వారిపై స్వామి వారి కరుణ కటాక్షాలు ఉండాలని ప్రార్థించారు. 58 రోజులపాటు జరిగే ఈ అన్న ప్రసాద వితరణకు దాతలు ఎవరైనా ఉంటే సహకరించవలసిందిగా ఆయన కోరారు ఈ కార్యక్రమంలో ఆశీర్వాదం, కిరణ్, బ్రహ్మం,గాదం లింగయ్య, పి. నరసింహారావు, మధు,అల్లెబోయిన అభినవ్,గాదం శ్రీను,సంగబోయిన ఉపేందర్, సి హెచ్ రామకృష్ణ, స్వాములు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

108 అంబులెన్స్ ను తనిఖీ చేసిన రాష్ట్ర అడిటింగ్ అధికారి

నిడమానూరు, అక్టోబర్ 16(ప్రజాజ్యోతి):
నిడమానూరు 108 (జివికెఈఎం ఆర్ ఐ గ్రీన్ హెల్త్ సర్వీసెస్)

అంబులెన్సును రాష్ట్ర అడిటింగ్ అధికారి వెంకటేష్ గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాల్లోని వెంటిలేటర్, మానిటర్,ఆక్సిజన్ సిలిండర్లు, గ్లూకోమిటర్, బీపీ ఆపరేటర్ తో పాటు అత్యవసర పరిస్థితుల్లో ప్రథమ చికిత్సకు ఉపయోగించే పరికరాలను,వాటి పనితీరును పరిశీలించారు. అనంతరం వాహనాల్లోని రికార్డులను పరిశీలించారు.అదేవిధంగా 24గంటలు అప్రమత్తంగా ఉంటూ మెరుగైన సేవలను అందించాలన్నారు. గోల్డెన్ హవర్ లో తీసుకోవాల్సిన పలు జాగ్రత్తలను గురించి వివరించారు.ఆయన వెంట జిల్లా మేనేజర్ మధు 108 సిబ్బంది వెంపటి ప్రతాప్ ,పోకబత్తిని ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం: డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు

ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఘనంగా పోషణ మాసం సంబరాలు

తుంగతుర్తి,
అక్టోబర్ 16,(ప్రజా జ్యోతి):
పోషక విలువలు కలిగిన ఆహారం

తీసుకుంటే ఎలాంటి రోగాలు దరిచేరవని , చిన్నారులు ఆరోగ్యంగా ఉంటారన్నారు. పిల్లల ఎదుగుదల, శారీరక, మాన సిక వికాసం కోసం అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలని ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు అన్నారు. గురువారం మండల పరిధిలోని కొత్తగూడెం రైతు వేదికలో నిర్వహించిన తుంగతుర్తి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆఫీసర్ శ్రీజ ఆధ్వర్యంలో నిర్వహించిన పోషణ మాసం కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న తో కలిసి ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ముందుగా తహసిల్దార్ దయానందం , మార్కెట్ చైర్మన్, జిల్లా అధికారులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..మహిళలు, గర్భిణీలు, చిన్నారుల ఆరోగ్య సంరక్షణలో పోషకాహారం ప్రాముఖ్యతను వివరించారు. ప్రతి కుటుంబం ఆరోగ్యవంతంగా ఉండేందుకు సమాజంలో పోషణ పై అవగాహన పెంపొందించడం అత్యంత అవసరమని చెప్పారు. ఐసిడిఎస్ లబ్ధిదారులైన గర్భిణీ స్త్రీల పోషణ స్థితిని మెరుగుపరిచినట్లయితే మన భావితరాల పిల్లలు ఆరోగ్యంగా జన్మనివ్వడం జరుగుతుంది అన్నారు. భావితరాలు పోషణ లోపం లేకుండా ఆరోగ్యవంతమైన తెలంగాణ ఏర్పడుతుందన్నారు.ఒక కుటుంబం,గ్రామం ఆరోగ్యంగా

ముందుకు వెళ్లాలంటే కుటుంబంలో మహిళల పాత్ర ప్రత్యేకమని అన్నారు. అనంతరం ఆరు నెలలు పూర్తయిన పిల్లలకు అన్న ప్రాసనలు, అంగన్వాడి పూర్వ ప్రాథమిక విద్యకి నమోదైన పిల్లలకు అక్షరాభ్యాసం చేయించి చిన్నారులకు శుభాకాంక్షలు తెలియజేసి ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి నరసింహారావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, పోషణ అభియాన్ జిల్లా కోఆర్డినేటర్ కృష్ణ, సూపర్వైజర్లు కైర్ రున్నీసా బేగం, మంగ, అనురాధ, అంగన్వాడి టీచర్లు, ఆశా వర్కర్లు,తదితరులు పాల్గొన్నారు.

పార్టీ కోసం కష్టపడే వారికే డిసిసి పదవి

మిర్యాలగూడ,
అక్టోబర్ 16,(ప్రజాజ్యోతి):
పార్టీ కోసం కష్టపడి పనిచేసే వారికే డిసిసి అధ్యక్ష పదవి దక్కుతుందని, ఎంపిక పారదర్శకంగా, ప్రజాస్వామ్య యుతంగా నిర్వహించడం జరుగుతుందని జిల్లా పరిశీలకుడు,ఏఐసీసీ మాజీ జనరల్ సెక్రటరీ బిశ్వరంజన్ మహంతి అన్నారు.డిసిసి అధ్యక్షుడి ఎంపిక ప్రక్రియలో భాగంగా గురువారం నియోజకవర్గ కేంద్రంమైన మిర్యాలగూడ పట్టణంలో ని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం రాజీవ్ భవన్ లో సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్),ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ లతో కలిసి పార్టీ శ్రేణులతో సమావేశంనిర్వహించారు. ఈ సందర్భంగా బి. మహంతి మాట్లాడుతూ 130 ఏళ్ల

చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీ దేశానికి ఎంతగానో సేవ చేసిందన్నారు. ఎందరో మహానేతల బలిదానం, త్యాగాల ఫలితమే స్వతంత్ర భారతావని సిద్ధించిందన్నారు. వారి త్యాగాలను కూడా నేడు కొందరు రాజకీయ నాయకులు అపహస్యం చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ అధిష్టానం ప్రజాస్వామ్య యుతంగా,పార్టీ నాయకులు, కార్యకర్తల మనోభావాలను, అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని డిసిసి అధ్యక్షుని నియామకం చేపట్టడం జరుగుతుందని స్పష్టం చేశారు.డిసిసి అధ్యక్షుడి నియామకం తర్వాత బ్లాక్,మండల,గ్రామస్థాయి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ఎంపిక నిర్వహిస్తామన్నా రు.జిల్లాలో ఈనెల 20 వరకు అన్ని నియోజక వర్గాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి

డిసిసి అధ్యక్షుడి నియామకానికి సంబంధించి అందరి అభిప్రాయాలను తీసుకుంటామని, వాటిని అధిష్టానానికి నివేదిక రూపంలో అందిస్తామ న్నారు.

గతంలా కాకుండా రాహుల్ గాంధీ దిశా నిర్దేశం, ఎఐసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆదేశాల మేరకు పారదర్శకంగా డిసిసి అధ్యక్షుని ఎంపిక చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు.కాంగ్రెస్ పార్టీ ఆలోచనకనుగుణం గా పార్టీకి అంకితభావంతో పనిచేసే వారిని,అందరినీ సమన్వయంతో పార్టీని ముందుకు నడిపించే వ్యక్తిని ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. రాజకీయ సమీకరణలను, అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని దరఖాస్తులను ఏఐసిసికి అందజేయడం జరుగుతుందన్నారు. రాహుల్ గాంధీ ని దేశ ప్రధాని ని చేసే ఎజెండా కోసం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త పనిచేయాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్ఆర్ అన్నారు.



పార్టీ అంటే తమ కుటుంబం లాంటిదని దానిని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఫైరవీ కారులకు కాంగ్రెస్ లో చోటు లేదని కష్టపడే కార్యకర్తకి గుర్తింపు ఉంటుందన్నారు. పరుపులైన వారు డిసిసి అధ్యక్షుడిగా ఎంపిక అవుతారన్నారు. పార్టీలో కష్టపడ్డ వారికి న్యాయం జరుగుతుంది – ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్:– ఈ సందర్భంగా శంకర్ నాయక్ మాట్లాడుతూ పార్టీలో కష్టపడి పని చేసిన వ్యక్తికి తప్పకుండా న్యాయం జరుగుతుందని స్పష్టం చేశారు.అందుకు తానే ఉదాహరణ అన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాలలో పార్టీ శ్రేణులు అభిప్రాయం తీసుకున్న తర్వాత ఏఐసీసీ, టిపిసిసి నిర్ణయం మేరకు డిసిసి అధ్యక్షుడిని ఎంపిక చేయడం జరుగుతుందన్నారు.ఈ సందర్భంగా పలువురు డిసిసి అధ్యక్షుడి కోసం దరఖాస్తులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పిసిసి కార్యదర్శి వెంకటరమణ, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మాధవి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్, తలకొప్పుల సైదులు, వివిధ మండలాల అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

తాసిల్దార్ సరిత

మునగాల అక్టోబర్ 16 ప్రజా జ్యోతి):
మునగాల మండలం తాడువాయి గ్రామం లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మునగాల మండల తాసిల్దార్ సరిత ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగపరుచుకోవాలని, మండలంలో

దొడ్డు రకం వడ్లు పండించిన రైతులు ఇక్కడ ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో అమ్ముకోవాలని, అదేవిధంగా ధాన్యం అమ్ముకోవడానికి వచ్చిన రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని నిర్వాహకులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, ఏపీవో శైలజ, మండల వ్యవసాయ అధికారి బుంగరాజు, రెవిన్యూ ఇన్స్పెక్టర్ రామారావు, ప్రవీణ్, ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులు, రైతులు పాల్గొన్నారు.

రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

- పి ఎ సి ఎస్ అధ్యక్షుడు బుర్రా నరసింహారెడ్డి

అనంతగిరి అక్టోబర్ 16 (ప్రజాజ్యోతి):
అనంతగిరి మండలం గోండియాల గ్రామం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మరియు కొత్తగూడెం నందు

రెండు సెంటర్లలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం గొండ్రియాల పి ఎ సి ఎస్ చైర్మన్ బుర్రా నరసింహారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని, మండలంలో వడ్లు పండించిన రైతులు ఇక్కడ ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో అమ్ముకోవాలని, అదేవిధంగా ధాన్యం అమ్ముకోవడానికి వచ్చిన రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని నిర్వాహకులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పూర్ణయ్య, వెంకటప్పయ్య, నరసింహారావు, నాగయ్య, యాకోబు, కొండల్ రావు, రామ్మూర్తి, ఏసోబు, సంఘ కార్యదర్శి రమేష్ కుమార్ , గ్రామ పెద్దలు,ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులు, రైతులు పాల్గొన్నారు.

ప్రభుత్వం వేసిన లీవ్ పిటిషన్ సుప్రీంకోర్టు కొట్టివేయడం బీసీల హక్కులను కాలరాయడమే :ఈతాప రాములు

వలిగొండ అక్టోబర్ 16(ప్రజాజ్యోతి ప్రతినిధి)

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలుకై హైకోర్టులో స్టే విధించగా రాష్ట్ర ప్రభుత్వం దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులో లీవ్ పిటిషన్ వేయగా సుప్రీంకోర్టు ధర్మాసనం లీవ్ పిటిషన్ కొట్టివేయడం బీసీల హక్కులను కాలరాయడమేనని సీనియర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈతాప రాములు ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం ఆయన మండల కేంద్రంలో ఒక పత్రిక ప్రకటన విడుదల చేసి అనంతరం మాట్లాడుతూ బీసీలు దేశ జనాభాలో ఎంత శాతం వారికి అంత శాతం హక్కులు రావాల్సి ఉందని, బిజెపి ప్రభుత్వం కావాలనే ద్వంద నీతితో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు కాకుండా కుట్రలు పన్నుతుందని ఆయన విమర్శించారు. బీసీల రిజర్వేషన్ అమలు పై స్టే విధించడం బీసీల మనోభావాలను దెబ్బతీయటమేనని ఆయన విమర్శించారు. భేషరతుగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలుకై పార్లమెంట్ లో చట్టం తీసుకువచ్చి శాశ్వతంగా అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలులో 2 వ స్థానంలో నల్గొండ జిల్లా

నల్గొండ అక్టోబర్ 16
(ప్రజా జ్యోతి ప్రతినిధి):

ఇందిరమ్మ ఇండ్ల మంజూరు, గ్రౌండింగ్, చెల్లింపులు, ఇండ్ల పురోగతిలో నల్గొండ జిల్లా రాష్ట్రంలో రెండవ స్థానంలో నిలిచింది. నల్గొండ జిల్లా రెండో స్థానంలో నిలిచినందుకుగాను రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మేనేజింగ్ డైరెక్టర్ పి. గౌతమ్ జిల్లా యంత్రాంగానికి అభినందనలు తెలిపారు. అంతేకాక బుధవారం హైదరాబాద్ లోని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ కార్యాలయంలో జరిగిన ఒక కార్యక్రమంలో నల్గొండ జిల్లా గృహ నిర్మాణ శాఖ ప్రాజక్టు డైరెక్టర్ రాజకుమార్ ను అభినందించడమే కాక, ల్యాప్ టాప్ ను, ప్రశంసా పత్రాన్ని అందజేశారు. కాగా, నల్గొండ జిల్లాకు ఇందిరమ్మండ్ల పథకం కింద మొత్తం

19625 గృహాలు కేటాయించగా, జిల్లా యంత్రాంగం 17247 గృహాలను మంజూరు చేసింది. ఇప్పటివరకు 13581 గృహాలు గ్రౌండ్ కాగా, వాటిలో 10116 గృహాలు వివిధ దశలలో ఉన్నాయి వీటిలో కొన్ని గృహాలు పూర్తయ్యాయి. ఒక్కసెప్టెంబర్ మాసంలోనే జిల్లాలో 5919 గృహాలు గ్రౌండ్ అయ్యాయి. అంతేకాక, సెప్టెంబర్ నెలలో జిల్లావ్యాప్తంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మించుకుంటున్న లబ్ధిదారులకు 80 కోట్ల రూపాయల చెల్లింపులను చేయడం జరిగింది. ఇందిరమ్మ ఇండ్ల పై రాష్ట్ర వ్యాప్త సమీక్ష సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా వివిధ అంశాలను పరిశీలించగా, నల్గొండ జిల్లా గ్రామీణ, పట్టణ ప్రాంత సర్వే, ఇందిరమ్మ ఇండ్ల ఫిజికల్, ఫైనాన్షియల్ పురోగతి,ఎల్ 1, ఎల్ 2, ఎల్3 దరఖాస్తుల పరిశీలన, మోడల్ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం తదితర అన్ని రంగాలతో పాటు, చెల్లింపులలో కూడా నల్గొండ జిల్లా 2 వ స్థానంలో నిలిచింది. కాగా మొదటి స్థానంలో నారాయణపేట జిల్లా ఉంది. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో నల్గొండ జిల్లా రెండో స్థానంలో నిలిచినందుకు గాను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి గురువారం తన క్యాంపు కార్యాలయంలో గృహ నిర్మాణ శాఖ పీడీ రాజ్ కుమార్ ను శాలువాతో సన్మానించారు .ఈ సందర్భంగా పలువురు జిల్లా అధికారులు జిల్లా యంత్రాంగానికి, గృహ నిర్మాణ శాఖ పి డి కి శుభాకాంక్షలు తెలిపారు.

వాలీబాల్లో రాష్ట్రస్థాయికి ఎంపిక

నిజామాబాదు కామారెడ్డి అక్టోబర్ 16,ప్రజాజ్యోతి నిజామాబాదు కామారెడ్డి ఉమ్మడి జిల్లాలో నిర్వహించిన అండర్ 17 ఎస్ జి ఎఫ్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వాలీబాల్ విభాగంలో మన నిజామబాద్ జట్టు నుంచి ప్రాతినిధ్యం వహించిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బడా భీంగల్) విద్యార్థినీ డి.విజ్ఞప్తి రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం జరిగింది వీరు(మహబూబ్ నగర్)జిల్లాలో జరిగె ఈ నెల 18 నుండి 20 వరకు రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారు అని పీడీ భూపతి తెలిపారు ఈ సందర్భంగా విద్యార్థిని ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణ స్వామి ఉపాధ్యాయులు, గ్రామ వీడీసీ సభ్యులు ,గ్రామస్తులు అభినందించడం జరిగింది.

ఈద్గా ప్రహరీ గోడకు భూమి పూజ

బాల్కొండ ఆర్ సి ప్రజా జ్యోతి అక్టోబర్ 16 నిజామాబాద్ జిల్లా భీంగల్ మండలం బాబాపూర్ గ్రామంలో ఈద్గా ప్రహరీ గోడకు భూమి పూజ చేయడం జరిగింది స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ నుండి ప్రహరీ గోడకు 10 లక్షలు సాంక్షన్ చేయించిన బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ గారికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి బాబ పూర్ గ్రామ ముస్లిం సోదరులు కృతజ్ఞతలు తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బొదిరే స్వామి,పట్టణ అధ్యక్షులు జేజే నర్సయ్య,మాజీ ఎంపీపీ కన్నె సురేందర్,బీసీ సెల్ అధ్యక్షులు కొరడి రాజు,గోవర్ధన్,జుబేర్,కలీం,మిరాజ్,షేర్ ఖాన్,అజార్,అకీమ్, నవీద్,సలీం,నదీమ్,మహేష్ సురేష్, తదితరులు పాల్గొన్నారు.

క్రాకర్స్ షాప్ యజమానులకు పలు నిబంధనలను తెలిపిన ఎస్ఐ

నిజామాబాద్ రూరల్: అక్టోబర్, 16 (ప్రజా జ్యోతి) దీపావళి సందర్భంగా క్రాకర్స్ షాప్ యజమానులకు సూచనలు చేసిన ఎస్సై జె రామకృష్ణ. నిజాంబాద్ రూరల్ సిరికొండ లో దీపావళి పండుగ సందర్భంగా నియంత్రణ నిబంధనలు చట్టపరమైన నిబంధనలు పాటించవలసిందిగా నోటీసులు ఇవ్వడం జరిగిందని ఎస్ఐ తెలిపారు. చెల్లుబాటు అయ్యే లైసెన్స్ పొందవలెను దుకాణంలో స్పష్టంగా ప్రదర్శించవలెను. షాప్ నివాస గృహాలు, పాఠశాలలు, ఆస్పత్రిలో, పెట్రోల్ బంకులు మొదలైన వాటికి సురక్షితంగా దూరంలో ఉండవలెను. ఎలక్ట్రిసిటీ, ఫైర్ డిపార్ట్మెంట్ వారి పర్మిషన్ కచ్చితంగా తీసుకోవాలి. 18 సంవత్సరాల లోపు ఉన్న చిన్నారులకు పటాకులు అమ్మరాదు. దుకాణంలో మంటల నియంత్రణ పరికరాలు (ఇసుక బకెట్లు ఫైర్ ఆక్సిడెంట్లు నీటి వనరులు మొదలైనవి) తప్పనిసరిగా ఉండవలెను. దుకాణ లోపల సమీపంలో కటాకులు పేల్చరాదు పరీక్షించడం చేయరాదు. లైసెన్స్ లో పేర్కొన్న పర్మిటికుండా మాత్రమే క్రాకర్స్ ను దుకాణంలో ఉంచాలి. దుకాణం సమృద్ధి మైన గాలి ప్రసరణ కలిగి ఉండాలి దహనశీల పదార్థాలను దూరంగా ఉంచాలి. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి, పేలుడు పదార్థా విశేషాలను పారవేయరాదు. జిల్లా పరిపాలన నిర్దేశించిన పటాకులు తేల్చుటకు అనుమతించిన సమయాలు పాటించవలెను. పై సూచనలను పాటించని పక్షంలో లైసెన్సు రద్దు చేసి స్టాక్ స్వాధీనం చేసుకొని చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని నోటీసులు ఇవ్వడం జరిగిందని ఎస్సై జె రామకృష్ణ ప్రకటన ద్వారా తెలిపారు.

గాలికుంటు నివారణ టీకాలను
పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలి

మోర్తాడ్ అక్టోబర్16(ప్రజా జ్యోతి) పాడి రైతులు ఉచిత గాలికుంటు నివారణ టీకలను తప్పనిసరిగా సద్వినియోగం చేసుకోవాలని పశు సంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ గంగాధరయ్య అన్నారు. మోర్తాడ్ మండలంలోని దొనకల్ గ్రామంలో పశు వైద్య మరియు పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత గాలికుంటు నివారణ టీకలను గురువారం పరిశీలించి మాట్లాడారు. మండలంలోని అన్ని గ్రామాలలో పశువులకు తప్పనిసరిగా ఉచిత గాలికుంటు నివారణ టీకలను ఇప్పించాలని ఈ అవకాశాన్ని పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి డాక్టర్ గౌతమ్ రాజు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

పర్యవేక్షణ అధికారులు పోస్టులు భర్తీ చేయాలి: డీటీఎఫ్ డిమాండ్

బాల్కొండ ఆర్ సి ప్రజా జ్యోతి అక్టోబర్ 16 నిజామాబాద్ జిల్లా భీంగల్ మండలంలో పర్యవేక్షకులుగా ఉపాధ్యాయులను నియమించడం లిసరికాదులితక్షణమే పాఠశాల విద్యా రంగంలో వివిధ సబ్జెక్టులకు సంబంధించి అనేక పోస్టులు ఖాళీగా ఉన్నాయి ఉన్నంతలో వర్క్ అడ్జస్ట్మెంట్ ద్వారా సర్దుబాటు చేసి పాఠాలు బోధిస్తున్న ఉపాధ్యాయులను రాష్ట్రవ్యాప్తంగా 299 బృందాలకు గాను 1473 మంది ఉపాధ్యాయులను పాఠశాలల పర్యవేక్షణ కోరుకు నియమించాలని ఇటీవల విడుదల చేసిన ఉత్తర్వులను తక్షణమే విరమించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ పక్షాన విజ్ఞప్తి చేస్తున్నాం. ఇట్టి ప్రభుత్వ తప్పుడు ఆలోచన వలన పాఠశాలల్లో విద్య బోధనకు తీవ్ర ఆటకం కాగలదు. సర్వీసు రూల్స్ సమస్యను పరిష్కరించి పర్యవేక్షణ అధికారులు పోస్టులు భర్తీ చేసి పర్యవేక్షణ వ్యవస్థను పటిష్ట పరచాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాం. భీమ్గల్ మండలంలో వివిధ పాఠశాలలలో సభ్యత్వ నమోదు కార్యక్రమం లో భాగంగా కేజీబీవీ, దేవక్కపేట్, పల్లికొండ, బాచాన్పల్లి, రహత్ నగర్, పురానిపేట్, కుప్కల్ మొదలైన పాఠశాలను. ఏర్పాటైన సమావేశంలో శంతన్ మాట్లాడుతూ దీర్ఘకాలంగా ఉపాధ్యాయులు ఉద్యోగులు పెన్షనర్లు అనేక రకాల బిల్లులు చెల్లింపులకు నోచుకోక తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని ఆర్థిక ఇబ్బందులను పరిష్కరించుకోలేక అవమానాలను ఎదుర్కొనే స్థితి ఏర్పడిందని, పెళ్లిళ్లు చేయలేకపోతున్నారని, ఆత్మహత్యల వైపు చూసే పరిస్థితి ఆందోళన కలిగిస్తుంది. కావున పెండింగ్ లో ఉన్న అన్ని రకాల బిల్లులన్నింటిని తక్షణమే క్లియర్ చేయాలని, పెండింగ్ లో ఉన్న ఐదు డిఏలను విడుదల చేయాలని, పి అర్ సి నివేదిక తెప్పించుకొని తక్షణమే జూలై 2023 నుండి 42% ఫిట్మెంట్తో అమలు చేయాలని, టెట్ సమస్య పరిష్కరించడానికి వెంటనే సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ వేసి సీనియర్ అడ్వకేట్ తో వాదనను వినిపించి టెట్ సమస్య ను పరిష్కరించాలని డిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.శంతన్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. జిల్లా అధ్యక్షులు ఎం. బాలయ్య, ఉపాధ్యక్షులు పి.దాను మాట్లాడుతూ పదోన్నతుల షెడ్యూల్ విడుదల చేసి పదోన్నతులు చేపట్టాలని, ఉపాధ్యాయుల సర్దుబాటు జిల్లాలో కొన్ని మండలాలలో సక్రమంగా నిర్వహించలేదని ఇట్టి లోపాలను సవరించి ఆయా పాఠశాలలలో ఉపాధ్యాయుల కొరత తీర్చాలని, ఉద్యోగుల హెల్త్ స్కీమ్ ప్రీమియంను ప్రభుత్వమే భరించి దీపావళి నుండి అమలు చేస్తూ నాణ్యమైన ఉచితమైన పరిమితి లేని వైద్యాన్ని అందించాలని, కేజీబీవీ ఉపాధ్యాయుల దీర్ఘకాల సమస్యలు పరిష్కరించాలని, సమ్మె కాలపు వేతనం చెల్లించాలని వీరికి మినిమం టైం స్కేల్, వర్తింపజేయాలని అప్గ్రేడ్ అయిన కేజీబీవీ లో అదనపు సిబ్బందిని నియమించాలని, సెలవులు సౌకర్యం 20 కి బదులు 27 వర్తింపజేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 398 స్పెషల్ టీచర్ల సర్వీసులు రెగ్యులరైజ్ చేసినట్లు తెలంగాణ ప్రభుత్వం కూడా రెగ్యులర్ చేసి ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలని, ప్రభుత్వం హామీ పడినట్లు కేజీ టు పీజీ వరకు ఉచిత విద్యకు అందించడానికి చర్యలు చేపట్టాలని, అన్ని పాఠశాలలలో జూనియర్ అసిస్టెంట్లు ఆఫీస్ సబార్డినేట్ పోస్టులను భర్తీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈనాటి పర్యటనలో భీమ్గల్ మండలం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జాన్ విల్సన్, ఈశ్వర్, జిల్లా కార్యదర్శి షేక్ మదర్ తదితరులు పాల్గొన్నారు.

మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే

- బీసీ 42% రిజర్వేషన్‌కు బీజేపీ, టీఆర్ఎస్ వ్యతిరేకం - మునిపల్లి గ్రామ అభివృద్ధికి 2 కోట్ల 29 లక్షల నిధులు మంజూరు
- కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయడమే ప్రభుత్వ లక్ష్యం - నిజామాబాద్ గ్రామీణ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి

నిజామాబాద్ రూరల్: అక్టోబర్, 16 (ప్రజా జ్యోతి) నిజామాబాద్ రూరల్ జక్రాన్‌పల్లి మండలంలోని ఆర్గుల్, మునిపల్లి గ్రామాల్లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా తెలంగాణ మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను గురువారం నిజామాబాద్ గ్రామీణ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా మునిపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ.. ఎమ్మెల్యే భూపతి రెడ్డి గ్రామ అభివృద్ధి పనుల కోసం రూ.2 కోట్ల 29 లక్షల నిధులను మంజూరు చేశామని తెలిపారు. మునిపల్లి గ్రామాన్ని మరింత అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానని అన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటైన మొక్కజొన్న కొనుగోలు కేంద్రం రైతులకు ఎంతో మేలు చేస్తుందని తెలిపారు. ప్రభుత్వం మొక్కజొన్న కనీస మద్దతు ధరను క్వింటాల్‌కు రూ.2400గా నిర్ణయించిందని, ఈ కేంద్రాల ఏర్పాటుకు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక కృషి చేశారని తెలిపారు. మహిళల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ, కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా మార్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఉచిత బస్సు ప్రయాణం, సోలార్ ప్లాంట్లు, వడ్డీ లేని రుణాలు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరా శక్తి క్యాంటీన్ వంటి పథకాల ద్వారా మహిళలకు అండగా ఉంటోందని చెప్పారు.బీసీ 42 శాతం రిజర్వేషన్‌కు బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు వ్యతిరేకంగా ఉన్నాయని, శాసనసభలో చట్టం చేసి గవర్నర్‌కు, కేంద్రానికి పంపిన బిల్లు బిజెపి, బిఆర్ఎస్ ఎంపీలు అడ్డుకుంటున్నారని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించి అభివృద్ధి కొనసాగించాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి సంక్షేమ పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తోందని, ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేదల కలలు నిజమవుతున్నాయని చెప్పారు. మన నియోజకవర్గంలో 3,500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసినట్లు తెలిపారు. మునిపల్లి గ్రామంలో మహిళా భవన్,లక్ష్మి నరసింహస్వామి ఆలయ అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు కేటాయిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ ఐసిడిఎంఎస్ చైర్మన్, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ మునిపల్లి సాయిరెడ్డి, అర్గుల్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ గంగారెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చిన్నారెడ్డి, మాజీ సర్పంచ్ చిన్న సాయి రెడ్డి, యూత్ నాయకుడు వినోద్, తహసీల్దార్ కిరణ్మయి, సంఘ డైరెక్టర్లు, సిబ్బంది, రైతులు , మహిళలు తదితరులు పాల్గొన్నారు.

చౌట్‌పల్లిలో గాలి కుంటు నివారణ టీకాలు

కమ్మర్‌పల్లి అక్టోబర్ 16,ప్రజా జ్యోతి కమ్మర్‌పల్లి మండలంలోని చౌట్‌పల్లి గ్రామంలో గురువారం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గోజాతి, గేదేజాతి పశువులకు ఉచితంగా గాలికుంటు నివారణ టీకాల కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి డాక్టర్ .వసంత్ మాట్లాడుతూ ప్రతి పశువుకు తప్పకుండా టీకా వేయించుకోవాలని అలాగే ప్రతి ఆరు నెలలకు ఒకసారి గాలికుంటు నివారణ టీకాలు వేయించుకోవాలని సూచించారు. జీవాలు గాలికుంటు వ్యాధి బారిన పడడం వల్ల నోటిలో పుల్లతో చొంగ కారడం, కాలి డెక్కలలో పగుళ్లు ఏర్పడి నడవలేకపోవడం ,పాల ఉత్పత్తి తగ్గిపోవడం ,చూడి పశువులు అబార్షన్లు అవడం ,వంటి లక్షణాలు ఏర్పడతాయి .కావున రైతులు ముందు జాగ్రత్త కొరకు తప్పకుండా గాలికుంటు నివారణ టీకాలు చేయించుకోవాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో రైతులు మరియు పశు వైద్య సిబ్బంది సత్యం, స్పరన్ గోపాలమిత్ర, పాల్గొన్నారు.

ఇస్రోజీవాడికి బస్సులు నడపాలని గ్రామస్తుల ఆవేదన

కామారెడ్డి రూరల్ అక్టోబర్ 16 ప్రజాజ్యోతి కామారెడ్డి మండలం ఇస్రోజీవాడి గ్రామానికి బస్సు లేక ప్రజలు విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నరూ అని గ్రామ యూవకులు కామారెడ్డి ఆర్టీసీ మేనేజరు గారికి రాజు సురేష్ ప్రశాంత్ అరవింద్ బన్నీ కలిసి వినతిపత్రం అందజేశారు వారు మాట్లాడుతూ ప్రజలు ముఖ్యంగా విద్యార్థులు, మహిళలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొందరు ప్రైవేటు వాహనాల్లో అధిక ధరలు చెల్లించాల్సి వస్తుండగా, ప్రైవేటు వాహనాలు కూడా అందుబాటులో లేక నడక తప్పనిసరి అవుతోందని తెలిపారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి: మానాల మోహన్ రెడ్డి

కమ్మర్ పల్లి అక్టోబర్ 16,ప్రజా జ్యోతి. కమ్మర్ పల్లి మండలం అమీర్ నగర్, నర్సాపూర్, కోన సముందర్ గ్రామాల్లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు ఈ సందర్భంగా మానాల మోహన్ రెడ్డి మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు రైతులు తమ ధాన్యాన్ని నేరుగా కొనుగోలు కేంద్రాలకు తరలించి మద్దతు ధరను తీసుకోవాలని సూచించారు %ూ% గ్రేడ్ ధాన్యం రేటు 2389 %దీ% గ్రేడ్ కు 2369 ప్రభుత్వం మద్దతు ధరను అందిస్తుందని తెలిపారు సంచులు మరియు లారీ ల కోసం రైతులు ఆందోళన చెందవద్దని కోరారు ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ పాలెపు నర్సయ్య వైస్ చైర్మన్ సుంకెట బుచ్చన్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంకెట రవి ఏఎంసీ డైరెక్టర్ జైడి మధులత శ్రీనివాస్ రాములు నాయక్ జిల్లా కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పడిగెల ప్రవీణ్ గోపిడి లింగారెడ్డి నూకల బుచ్చి మల్లయ్య కొమ్ముల రాజేందర్ భూమారెడ్డి గంగారెడ్డి పుప్పాల నర్సయ్య సంజీవ్ గణేష్ రాకేష్ సామ మహేందర్ సామ భూమారెడ్డి చెంగల అశోక్ ఐకేపీ సీసీ లు పీరియా రవి పీఏసీఎస్ స్పెషల్ ఆఫీసర్ బాబూరావు కార్యదర్శి కార్తీక్ మాజీ చైర్మన్ బాపురెడ్డి తదితరులు పాల్గొన్నారు

రోడ్లపై వరి ధాన్యం ఆరబెడితే కఠిన చర్యలు: ఎస్సై జె రామకృష్ణ

నిజామాబాద్ రూరల్: అక్టోబర్, 16 (ప్రజాజ్యోతి) రోడ్లపై వరి ధాన్యాన్ని ఆరబెడితే కఠిన చర్యలు తీసుకుంటామని నిజామాబాద్ రూరల్ సిరికొండ ఎస్సై జె రామకృష్ణ హెచ్చరించారు. గురువారం రోజు ఎస్సై మాట్లాడుతూ.. మండలంలో రైతులు మొక్కజొన్న, సోయ, వరి ధాన్యం తదితర ధాన్యాలను రోడ్లపై ఆరబెట్టి ప్రయాణికులకు ఇబ్బంది కలిగించరాలను కోరారు. రాత్రి వేళల్లో వాహనాదారులు జారిపడి ప్రమాదాల గురై ప్రాణాలు కోల్పోతున్నారని పేర్కొన్నారు. ఇతరుల ప్రాణాలు ప్రమాదంలో పడకుండా ఉండేది రోడ్లపై ధాన్యాలను పారపెట్టుకొని సూచించారు. రైతులు చట్టాన్ని అతిక్రమించి రోడ్లపై ధాన్యాన్ని ఆరబెడుతూ అడ్డుగా రాళ్ళను కూడా పెడుతున్నారు దీనివల్ల వాహనదారులకు రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, రోడ్లపై ధాన్యాలను ఆరబెట్టకుండా వ్యవసాయదారులు వారి కళ్ళల్లో ధాన్యాలను ఆరబెట్టుకోవాలని సూచించారు. రోడ్లపై ధాన్యాలను ఆరబెడితే కఠిన చర్యలు తీసుకుంటామని సిరికొండ ఎస్సై జె తెలిపారు.

డీసీసీ రేసులో గోత్రాల శివ శంకర్

బిక్నూరు అక్టోబర్ 16 (ప్రజాజ్యోతి) బిక్కనూరు మండలంలోని జంగంపల్లి గ్రామానికి చెందిన ఎంబిసి రిజర్వేషన్ పోరాట సమితి కన్వీనర్ గోత్రాల శివశంకర్ మరియు ఎన్ ఎస్ యు ఐ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా మండల జిల్లా రాష్ట్రస్థాయిలో తన సేవలను అందించాడు. ఏపీ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీగా సేవలందించడు. కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు పార్టీకి అనేక సేవలను అందించాడు. స్థానికంగా పార్టీ బలోపేతానికి కృషి చేశాడు. బీసీ సామాజిక వర్గానికి చెందిన సామాజిక వైద్య కార్మిక ఉద్యోగ తెలంగాణ ఉద్యమంపై పోరాడిన వ్యక్తి ప్రస్తుతం జరగబోయే కామారెడ్డిజిల్లా డిసిసి అధ్యక్ష పదవికిఎమ్మెల్యేల, మంత్రుల మద్దతు కూడబెట్టుకుంటూ డిసిసి అధ్యక్ష పదవి తనకు ఇవ్వాలని సిఫారసు చేశాడు.

ఘనపూర్ ప్రాజెక్టు వద్ద
మంజీరా నదిలో గల్లంతైన యువకుడి శవం లభ్యం

కొల్చారం (ప్రజాజ్యోతి) అక్టోబర్ 16 : గత మూడు రోజుల క్రితం కొల్చారం మండలం చిన్న ఘనపూర్ శివారులోని ఘనపూర్ ఆనకట్ట దిగువ భాగంలో మంజీరా నదిలో గల్లంతైన యువకుడి మృతదేహం గురువారం లభించింది. మూడు రోజుల క్రితం అప్పాజీపల్లి గ్రామానికి చెందిన కన్నెబోయిన సురేష్ (23) ఘనపూర్ ప్రాజెక్టు దిగువ భాగంలో చేపల వేటకు వెళ్లి కాలుజారి మంజీరా నదిలో పడి గల్లంతయ్యాడు. గత మూడు రోజుల నుంచి సురేష్ మృతదేహం కోసం ఎన్డీఆర్ఎఫ్ బృందం గాలింపు చర్యలు చేపట్టారు. గురువారం మధ్యాహ్నం ప్రాజెక్టు దిగువ భాగంలోని తుమ్మల బొడ్డే ప్రాంతంలో సురేష్ మృతదేహం లభించింది. మృతుని తల్లి లక్ష్మి ఫిర్యాదు మేరకు కొల్చారం ఎస్సై మమ్మద్ మోహినుద్దీన్ కేసు నమోదు చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం శవాన్ని మెదక్ జిల్లా ఆసుపత్రికి తరలించారు.

పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం రాష్ట్ర స్థాయి పోటీలు
– జిల్లా ఎస్పీ డి వి శ్రీనివాస్ రావు

మెదక్ (ప్రజాజ్యోతి) అక్టోబర్ 16: పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం (ఫ్లాగ్ డే) సందర్భంగా రాష్ట్రస్థాయి ఫోటోగ్రఫీ %ఆ% షార్ట్ ఫిల్మ్ పోటీలు నిర్వహిస్తున్నట్టు జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు స్పష్టం చేశారు.పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం (ఫ్లాగ్ డే)ను పురస్కరించుకొని, మెదక్ జిల్లా పరిధిలోని ఔత్సాహిక ఫోటోగ్రాఫర్లు, వీడియోగ్రాఫర్ల కోసం తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయిలో ఫోటోగ్రఫీ మరియు షార్ట్ ఫిల్మ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వివరాలను వెల్లడిస్తూ పోలీస్ అమరవీరుల ప్రాణత్యాగాలను స్మరించుకునే పోలీస్ ఫ్లాగ్ డే వారోత్సవాలు అక్టోబర్ 21 నుండి 31 వరకు నిర్వహించ బడతాయని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా పోలీసుల త్యాగాలు, పోలీసు విధుల్లో ప్రతిభను ప్రతిబింబించే విధంగా రూపొందించిన తాజా మూడు (3) ఫోటోలు లేదా మూడు నిమిషాల లోపు నిడివి గల షార్ట్ ఫిల్మ్ పోటీల కోసం సమర్పించవచ్చని చెప్పారు.పోటీల్లో పాల్గొనదలచిన వారు 10 %ఇ% 8 సైజు ఫోటోలు, వాటి సాఫ్ట్ కాపీలు (పెన్ డ్రైవ్‌లో) మరియు షార్ట్ ఫిల్మ్ (పెన్ డ్రైవ్‌లో) ఈ నెల 23 లోపు జిల్లా పోలీస్ కార్యాలయంలోని (పి ఆర్వో) సెక్షన్‌కి అందజేయా లని జిల్లా ఎస్పీ సూచించారు. ఈ పోటీలకు నామినేషన్లు పంపించే ఔత్సాహికులు అత్యవసర సమయాల్లో పోలీసుల స్పందన, ప్రకృతి వైపరీత్యాల్లో పోలీసుల సేవలు, అలాగే పోలీసుల కీర్తి ప్రతిష్టలను పెంపొందించే అంశాలు ఆధారంగా రూపొందించిన అంశాలను మాత్రమే సమర్పించాలని జిల్లా ఎస్పీ తెలిపారు. గత సంవత్సరం 2024 అక్టోబర్ నుండి ప్రస్తుత సంవత్సరం 2025 అక్టోబర్ వరకు తీసిన ఫోటోలు మరియు షార్ట్ ఫిల్మ్‌లే ఈ పోటీలకు అర్హమని జిల్లా ఎస్పీడి.వి. శ్రీనివాసరావు తెలిపారు.

రాష్ట్రస్థాయి యోగా పోటీలకు చెప్యాల వందన ఎంపిక

కౌడిపల్లి ప్రజా జ్యోతి అక్టోబర్16 రాష్ట్రస్థాయి అండర్ 14 యోగ పోటీలకు మండల పరిధి సదాశివ పల్లి గ్రామానికి చెందిన చెప్యాల వందన ఎంపికైంది ఈనెల 26వ తేదీన సంగారెడ్డి జిల్లా శంకర్ పల్లి లో జరిగే రాష్ట్రస్థాయి యోగా పోటీలలో ఆమె పాల్గొన నుంది వందన ప్రస్తుతం నర్సాపూర్ లో శ్రీ వాత్సల్ గురుకుల్ పాఠశాలలో ఏడవ తరగతి అభ్యసిస్తుంది కాగా ఇటీవల ఇంటర్ స్కూల్ యోగాసన స్పోర్ట్స్ ఛాంపియన్ షిప్ 2025 , స్వామి వివేకానంద స్కూల్ ఆఫ్ యోగ రంగారెడ్డి జిల్లా యోగా అసోసియేషన్ సంయుక్తంగా హైదరాబాద్ లో నిర్వహించిన ఛాంపియన్ షిప్ 2025 ఎస్ జి ఎఫ్ (స్టేట్ లెవెల్ స్పోర్ట్స్ జోన్) అండర్ 14 విభాగంలో వందన పాల్గొని రజిత (సిల్వర్) పథకం సాధించింది దీంతో వందన ను రాష్ట్రస్థాయి యోగా పోటీలకు ఎంపికైంది. పాఠశాల చైర్మన్ కే సతీష్ కుమార్, ప్రిన్సిపాల్ బాలజ్యోతి వందన ను అభినందించారు. వందన భవిష్యత్తులో మరిన్ని గొప్ప విజయాలు సాధించాలని శ్రీవాత్సల్ గురుకుల్ ఉపాధ్యాయ బృందం ఆకాంక్షించింది. దీంతో చిన్నారి వందనను గ్రామస్తులు తదితరులు అభినందించారు.

హైదరాబాద్ కెమిస్ట్రీ డ్రగ్గిస్ట్
అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా అరుగొండ శ్రీధర్ ఎన్నిక
– కొల్చారం వాసుల హర్షం

మెదక్ (ప్రజాజ్యోతి) అక్టోబర్ 16: హైదరాబాద్ కెమిస్ట్రీ %ఆ% డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా అరుగొండ శ్రీధర్ ఎన్నికైయ్యారు.మండల కేంద్ర మైన కొల్చారం గ్రామానికి చెందిన శ్రీధర్ హైదరాబాదు కెమిస్ట్ %ఆ% డ్రగ్గిస్ట్ అసోసియేషన్‌ప్రెసిడెంట్‌గా ఎన్నికైనందుకు సీనియర్ నాయకులు జూలకంటి సంఘ మేశ్వర్ శుభాకాంక్షలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు.మీ నాయకత్వంలో ఫార్మా రంగం కొత్త శిఖరాలను చేరుకోవాలని ఆకాంక్షించారు.

శ్రీధర్‌కు గ్రామ మండల వాసుల శుభాకాంక్షలు

కోలాచల మల్లినాథసూరి జన్మస్థల మైన కొల్చారం లొ జన్మించి ప్రజలకు తనవంతు సేవలో ముందుండే శ్రీధర్ వృత్తిలో విజయం, వినయమే ఆయుధం,స్నేహాలందరికీ స్ఫూర్తి సత్యసంధ గుణం హైదరాబాదు మందుల లోకంలో వెలుగొందుతున్న శ్రీధర్ మరింత ఉన్నత స్థానానికి చేరుకోవాలన్నారు.కెమిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడై కాకుండా సేవతో పాటు భక్తితో నిండిన హృదయందైవ కార్యక్రమాల్లో ఎల్లప్పుడు ముందు నిలిచే శ్రీధర్ దేవుడి ఆశీస్సులతో మరిన్ని విజయాలు చేకూరాలని, అధ్యక్షుడి ఎన్నిక కొల్చారానికి గర్వకారణమని స్నేహితులు శ్రీహరి గౌడ్, సిద్ధిరాములు, రామకృష్ణ గౌడ్, రవీందర్, నాయకులు రాజగౌడ్, శేఖర్,ప్రభాకర్, దశరథ, మనోహర్, వెంకటేశ్, వై కృష్ణ, యాదగిరి, రాజేందర్, భాస్కర్, చిన్న రాములు, అశోక్ గౌడ్ అన్నారు.

నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ కొనుగోళ్లు జరగాలి
– ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఆర్థిక ఆసరాను వెంటనే అందించాలి
– నిర్మాణాల పురోగతిని ఆన్లైన్‌లో వెంటనే నమోదు చేయాలి
– పాపన్నపేట్ మండలంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ (ప్రజాజ్యోతి) అక్టోబర్ 16: పొడిచిన పల్లి గ్రామంలోని ఫ్యాక్స్ ధాన్యం కొనుగోలు కేంద్రం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి పనులను క్షేత్రస్థాయిలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలించారు. నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ కొనుగోళ్లు జరగాలని, దశల వారీగా జరిగే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు సంబంధించిన బిల్లులు వెంటనే లబ్ధిదారులకు అందేలా క్షేత్ర స్థాయి లో అధికారులు కృషి చేయాలనీ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. గురువారం పాపన్నపేట మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని,ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి పనులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ఆలస్యం లేకుండా ఎప్పటికప్పుడు కొనుగోళ్లు జరగాలని ఏ కేంద్రం లోను ఎలాంటి సమస్య రాకూడదని అధికారులకి తెలిపారు తేమ శాతాన్ని సరిగ్గా నిర్ధారించాలని కొనుగోలు కేంద్రాలలో నాణ్యత ప్రమాణాలను పాటించాలన్నారు. కొనుగోలు కేంద్రాలలో సమస్య లు ఏమైనా ఎదురైతే తమ దృష్టి కి తీసుకవస్తే... తప్పకుండ పరిష్కరిస్తామని అక్కడ ఉన్న రైతులకు కలెక్టర్ తెలిపారు.ఇప్పటి వరకు వచ్చిన ధాన్యం వివరాలను , గన్ని సంచులకు సంబందించిన వివరాలని, రిజిస్టర్ లను, ఆన్లైన్ ప్రక్రియ ను ఈ సందర్భంగా కలెక్టర్ పరిశీలించారు.నాణ్యతగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం జరగాలని జిల్లా కలెక్టర్ అధికార ఆదేశించారు. పొడిచిన పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని పరిశీలించి అధికారులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో ఉన్న వారికి బిల్లులు సకాలంలో అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

పలు కాలనీ మోరీలు లేక మురికి నీరుతో సతమతమవుతున్న కాలనీవాసులు
– జహీరాబాద్ ఆర్డివోకు మా నగర సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రం – మహమ్మద్ ఇమ్రాన్ ఏరియా కౌన్సిలర్ కాండేట్

జహీరాబాద్, అక్టోబర్ 16(ప్రజా జ్యోతి న్యూస్) ప్రధానంగా రోడ్లు లేక మోరీలు లేక కరెంటు స్తంభాలకు లైట్లు లేక మున్సిపాలిటీ అధికారులకు ఎన్నోసార్లు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. కానీ మా సమస్యకు పరిష్కారం లేదు కాబట్టి ఆర్డీవో కార్యాలయం లో వందల మంది కాలనీవాసులు వెళ్లి ధర్నా చేసి ఆర్డీవోకు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. మున్సిపాలిటీ అధికారులకు కూడా మరొక సారి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. వారు ఇరిగేషన్ అధికారుల తోటి మాట్లాడి దానికి సంబంధించిన నాలా మ్యాప్ చూసి సమస్య ను పరిష్కారం చేస్తామని స్థానిక లీడర్ మహమ్మద్ ఇమ్రాన్ కి అధికారులు చెప్పడం జరిగింది. మహమ్మద్ ఇమ్రాన్ మాట్లాడుతూ మా ఏరియా సమస్యకు వెంటనే పరిష్కరించాలి లేనియెడల జిల్లా కలెక్టర్ ఫిర్యాదు చేస్తామని అధికారులను హెచ్చరించడం జరిగింది. మా ఏరియాలో ప్రధానంగా మోరీలు లేక రోడ్లు లేక మురికి నీరు ఎక్కడికక్కడ నిలిచిపోవడం వల్ల సలాం నగర్ కాలనీలో ఉర్దూ మేడం స్కూల్ ఉంది చదువుకునే పిల్లలకు మురికి నీరు చెత్తాచెదారం ఉండడం వల్ల ఈ స్కూల్ కు వెళ్లలేని పరిస్థితి అనేక వ్యాధులు వస్తున్నాయి డెంగ్యూ వ్యాధి ప్రజలు జరాలతో దోమలతో పాములు మురికి నీరులకు ఎలుకలు పందికొక్కులు ఇలా చెప్పుకుంటూ పోతే అనేక సమస్యలతో బాధపడుతున్నాం. ప్రభుత్వం అధికారులు ఎన్నికలు వచ్చినప్పుడు కాదు మా సమస్య లకు పరిష్కారం చేయాలి. వందల సంఖ్యలో మున్సిపాలిటీ ముందు ధర్నా చేయడం జరిగింది. ఆర్టీవో ఆఫీస్ ముందు ధర్నా చేయడం జరిగింది. జహీరాబాద్ మున్సి పాలిటీ అధికారులు స్పందించి రేపు ఉదయం మీ కాలోనికి వచ్చి మీ సమస్యకు పరిష్కారం చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహమ్మద్ ఇమ్రాన్ బిఆర్ఎస్ సీనియర్ లీడర్ జహీరాబాద్ బీసీ మైనార్టీ సంగారెడ్డి జిల్లాఅధ్యక్షులు కాలనీవాసులు కాజా పటేల్ చంటి షరీఫ్ బై అప్సర్ బై అక్రమ భాయ్ వీళ్ళ ఆధ్వర్యంలో మా కాలాన్ని సమస్యలు పరిష్కరించాలని అధికారులను కోరడం జరిగింది.

మునిసిపల్ నాలాలపై పెద్ద నాలలపై అక్రమ కట్టడాలను తొలిగించాలని డిమాండ్
– సిపిఐ డివిజన్ కార్యదర్శి కే నర్సిములు

జహీరాబాద్, అక్టోబర్ 16(ప్రజా జ్యోతి న్యూస్) పట్టణంలోని మునిసిపల్ నాలాల పై మారయూ పెద్ద నాలాల పై అక్రమ కట్టడాలను తొలగించాలని సిపిఐ డివిజన్ కార్యదర్శి కే. నర్సిములు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. తధానతారం అయన మాట్లాడుతూ జహీరాబాద్ పట్టణంలో జనాభా పెరుగుదల తో ప్రజలు రోజువారిగా తమతమ పనులు నిమిత్తమై పట్టణానికి వస్తుంటారు పోతుంటారు. ఇరుకైన రోడ్డులలో నడవాలంటే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వివిధ వ్యాపారస్తులు తమతమ స్థలాలను దాటు కుని మున్సిపాల్ నాళాలను దాటుకుని ముందుకు వచ్చి రోడ్లపై వారి యొక్క వ్యాపార ముకు సంబంధించిన సామాగ్రిని రోడ్లపై వరకు పెట్టుకుని వ్యాపారాలు నడిపిస్తున్నారు. సామాగ్రిని కొనడానికి వచ్చిన వారు రోడ్ల పై వారి యొక్క వాహనాలు నిలపడముతో ప్రజలు రోడ్లపై వెలుదామన్నా దారి సరిగ్గా లేక తిరగడానికి ఇబ్బందులు పడుతున్నారు. దానివల్ల రోడ్ల పై ప్రమాదాలు సంభ విస్తున్నాయి మరికొందరు మునిసిపాల్ నాళాలను కబ్జా చేసుకుని వ్యాపారము కొనసాగిస్తున్నారు. దానివలన ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అందుకని భవాని మందిర్ రోడ్డు నుండి హైవే రోడ్డు వరకు అక్కడి నుండి హనుమాన్ మందిర్ రోడ్డు నుండి మాణిక్ ప్రభు మహిళా రోడ్డు వరకు, బాగా రెడ్డి స్టేడియం నుండి హైవే రోడ్ వరకు మునిసిపల్ నాలాల పై అక్రమ కట్టడాల వలన వర్షాకాలం వచ్చిందంటే వర్షపు నీరు మురికి కాల్వలో నిండుకుని రోడ్లపైకి వచ్చి నిలుస్తున్నాయి రోడ్లపై వర్షం నీరు ఆగడంతో గుంతలు ఎక్కడ ఉన్నాయో తెలియక ప్రజలు ప్రమాదాలకు గురవుతున్నారు. అట్టి కార్యక్రమాన్ని చేపట్టడంతో జహీరాబాద్ పట్టణ ప్రజల సమస్యలను పరిష్కరించినట్లు అవుతుందని అదేవిధంగా పట్టణంలోని పెద్దపెద్ద నాలలను కబ్జా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని నాలాలపై నిర్మించి నటువంటి భవనాలను తొలగించాలని ఆర్య నగర్ పెద్దనాలా మరియు ఎన్జీవోస్ కాలనీ పెద్దనాల లిక్కర్ కోర్టు ప్రక్కనున్న పెద్దనాల కుమార్ హోటల్ వెనుకనున్న పెద్దనాల గడిలో ఉన్న పెద్దనాల మాణిక్ ప్రభు మహిళ ఉన్న పెద్దనాల ఆంధ్ర బ్యాంక్ ముందు ఉన్న పెద్దనాల పీటిపై అక్రమంగా నిర్మించిన షెడ్లను గాని భవనాలను గాని తొలగించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని గతంలో ఉన్న కమిషనర్లకు కూడా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో వినతి పత్రాలు సమర్పించడం జరిగింది. గతంలో కూడా అధికారులకు విన్నవించినప్పుడు అధికారు లు బడా నాయకులకు తలోగ్గి వాటిని తొలగించే కార్యక్రమాల్లో అధికారులు విఫ్లమ య్యారని నాలుగు రోజులకు ముందు హైడ్రా కమీషనర్ కి కూడా పెద్ద నాలాల పై అక్రమ కట్టడాలను తొలగించాలని లేఖ రాయడం జరిగింది. ఎంత పెద్ద నాయకులు గాని పెద్ద పెద్ద లీడర్లు గాని రికామాండే శాన్లు చేసిన అధికారులు తాలొగొద్దని అయన అన్నారు. అందుకని మా యొక్క విన్నపాన్ని విన్నవించి జహీరాబాద్ పట్టణ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల్ని తక్షణమే పరిష్కరించి వారికి ఉపయోగపడే విధంగా వరి సమస్యలకు న్యాయం చేకూర్చాలని ఎంత పెద్ద నాయకులు వచ్చినా వారికి బెదరకుండా ముందుకు సాగుతూ నాలాలపై అక్రమ కట్టడాలను తొల గించి జహీరాబాద్ పట్టణ ప్రజల సమస్యలకు దారి చూపాలని యొక్క మనవి అని అన్నారు.

మా తలరాత రోజు మురికిరోత అంటించు కోవాలి కొంత
– ప్రతిరోజు ఇంతే కనబడదు అధికారులకు ఈ వింత

జహీరాబాద్, అక్టోబర్ 16(ప్రజా జ్యోతి న్యూస్) పట్టణంలో ప్రతిరోజు ఎక్కడో ఒక దగ్గర కోట్ల రూపాయలు పెట్టి మురికి కాల్వని నిర్మాణం చేసిన వాటి మీద అధికారుల ప్రత్యేక పర్యవేక్షణ లేక నిర్లక్ష్యంగా వ్యవహరించి వేలాది మంది రాకపోకలు సాగిస్తూ ఆ మురికిని కొంచెం తమపై చిల్లించుకుంటున్న కూడా అధికారులు మాత్రం చూస్తూ వింతగా నిర్లక్ష్యం వహిస్తున్నారు కావలసినంత పారి శుద్ధ్య కార్మికులు కార్మికులు ఉన్నప్పటికిని కొంతమంది దొరవారి దొడ్లకే పరిమితం అవుతున్నారు. ప్రతిరోజు పురపాలక సంఘం అధికారులు కార్మికులకు హాజరు తీసు కుంటారు హాజరుకి అందరు వస్తారు. కొద్ది సేపటికే కనుమరుగవుతారు. అధికారులు ఇండ్లకు చేరుతారు తర్వాత అంతా కార్మికులు దొరల దొడ్లలో పనికి వెళ్తారు చిన్నపిల్లలను ఎత్తుకుంటారు వారి ముద్దు కడుగుతుంటారు దొరల బట్టలు ఉతుకుతారు. ఇల్లు వాకిళ్లు ఊడుస్తారు.ఉద్యోగం పురపాలక సంఘం పని దొరలది ఇది జహీరాబాద్ పురపాలక సంఘం కార్మికుల దినచర్య అధికారుల నిర్లక్ష్యంతో ఏ మూల మలుపులో చూసిన విపరీతమైన చెత్త అది అక్కడే మురుగుతున్న పట్టించుకోరు వాటిని ఆసరా చేసుకొని ఊర కుక్కలు పందులు వీధి పశువులు కొండముచ్చులు విపరీతంగా పట్టణానికి వలస వస్తున్నాయి. కొన్ని సందర్భాల్లో ప్రజలపై ఎగబడి గాయ పరుస్తున్నాయి ఆయన అధికారులకు పట్టింపు ఉండదు. వాస్తవానికి ప్రజలకు చైతన్యం చేసే మార్గాలు అనేక ఉన్నప్పటికిని పట్టించుకునే పని లేదు. రోజు ఎక్కడపడితే ప్రజలు చేత వేయాలి వేణు వెంటనే పుర పాలక సంఘం కార్మికులు వీలైతే తొలగించాలి లేకపోతే లేదు. ఇది పరిస్థితి జహీరాబాద్ పురపాలక సంఘం దినచర్య నాయకులు ఎవరైనా ఏదైనా పని చెప్తే ఏదైనా సంస్క రణలు తీసుకురమ్మని చెప్తే నేరుగా వెళ్లి కార్మికులు ప్రజలతో పలాని నాయకుడు ఇలా చెప్తున్నాడు కొంచెం సక్రమంగా ఉండండి అని నాయకుల పేరు చెప్తారు. తప్ప మీరు ఇలా చేయకూడదు ఇది చాలా తప్పు అధికారులు తప్పుపడుతున్నారు మీ పైన చర్యలు ఉంటా యని మాత్రం ఏ అధికారి చెప్పడు అధికారుల పూర్తిస్థాయి నిర్లక్ష్యంతో జహీరాబాద్ పట్టణ మంతా మురికి తో మురికి కాలువలు నిండు కుండలాగా తయారై పొంగిపొర్లుతున్నాయి ఏ వీధిలో చూసినా విపరీతమైన దోమలు చిన్న పిల్లలు వృద్ధులు అనేక రకాల వ్యాధులకు గురవుతున్నారు. కనీసం ఆరు నెలలకు ఒకసారి అయినా దోమల మందులు పిచికారి చేసేది లేనేలేదు కనీసం దోమలను పారద్రోలడానికి ఫాగింగ్ లాంటి పొగ చేసేది కూడా లేనేలేదు ప్రజలకు వ్యాధులు వస్తేనే మురికితో ముక్కుపూటలమురికితో ముక్కుపూటలు అదిరిపోతేనే అదిరిపోతేనే ఇవన్నీ మాకేం పట్టవు మాకు అడిగే వారెవరున్నారు. పాలక వర్గం అయితే లేదు ప్రశ్నించినప్పుడు చూద్దాంలే ఇది జహీరాబాద్ పరిస్థితి

పోగొట్టుకున్న దొంగిలించబడిన మొబైల్ ఫోన్లను

సైబరాబాద్ పోలీసులు స్వాధీనం

- 45 రోజుల్లో ? 3.20 కోట్ల విలువైన 1061 దొంగిలించబడిన ఫోన్లు
- మొబైల్ ఫోన్‌లను సంబంధిత యజమానులకు అప్పగించారు
- మొబైల్ రికవరీలో సైబరాబాద్ పోలీసుల కృషిని డీసీపీ క్రైమ్స్ ఎ.ముత్యం రెడ్డి ప్రశంసించారు

శేరిలింగంపల్లి, అక్టోబర్ 16 (ప్రజాజ్యోతి): 9వ దశ రికవరీ ఆపరేషన్లలో భాగంగా, డీసీపీ క్రైమ్స్ ఎ.ముత్యం రెడ్డి నాయకత్వంలో, సైబరాబాద్ సెంట్రల్ క్రైమ్ స్టేషన్ (సీసీఎస్)లోని ఐదు జోన్‌లు 1061 దొంగిలించబడిన, పోగొట్టుకున్న మొబైల్ ఫోన్‌లను విజయవంతంగా స్వాధీనం చేసుకున్నాయి. గత 45 రోజుల్లో, సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ (సీఈఐఆర్) పోర్టల్ ఉపయోగించి సుమారు ? 3.20 కోట్ల విలువైన మొత్తం 1061 మొబైల్ ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నారు. ఈ పరికరాలను ఈరోజు (16.10.2025) సైబరాబాద్ పోలీస్ కమిషనర్ ఆఫీస్ లాన్‌లో జరిగిన కార్యక్రమంలో అధికారికంగా వాటి నిజమైన యజమానులకు అప్పగించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ... డీసీపీ క్రైమ్స్ ఎ. ముత్యం రెడ్డి ఇలా అన్నారు. గత 45 రోజుల్లోనే, మేము 1061 మొబైల్ ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నాము. జోన్ వారీగా రికవరీ వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి: మాదాపూర్ సిసిఎస్ – 240, బాలానగర్ సిసిఎస్ – 188, మేడ్చల్ సిసిఎస్ –195, రాజేంద్రనగర్ సిసిఎస్ – 233, మరియు శంషాబాద్ సిసిఎస్ – 205.పోగొట్టుకున్న లేదా దొంగిలించబడిన మొబైల్ ఫోన్‌లను సమీపంలోని పోలీస్ స్టేషన్‌లో లేదా సిఈఐఆర్ పోర్టల్ ద్వారా వెంటనే నివేదించడం యొక్క ప్రాముఖ్యతను ఆయన నొక్కి చెప్పారు.మొబైల్ ఫోన్‌లలో తరచుగా సున్నితమైన వ్యక్తిగత డేటా,భావోద్వేగ విలువ ఉంటాయి,ఇది సకాలంలో రికవరీని కీలకంగా మారుస్తుందని ఆయన గుర్తించారు. దుర్వినియోగాన్ని నిరోధించడంలో వేగవంతమైన రికవరీలను నిర్ధారించడంలో సిఈఐఆర్ పోర్టల్ కీలక పాత్ర పోషిస్తుంది.క్రైమ్స్ ఏడిసిపి కె. రామ్ కుమార్ మాట్లాడుతూ... మొబైల్ ఫోన్‌లు మన దైనందిన జీవితంలో చాలా ముఖ్యమైనవి మరియు వ్యక్తిగత, వ్యాపార మరియు ఆర్థిక సమాచారాన్ని కలిగి ఉంటాయి. ఫోన్ దొంగతనాలు పెరుగుతున్నందున, ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలి. మీ ఫోన్ పోయినా లేదా దొంగిలించబడినా, వెంటనే సమీపంలోని పోలీస్ స్టేషన్‌లో లేదా సిఈఐఆర్ పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లో నివేదించండి. సిఈఐఆర్ వ్యవస్థ దాని ఐఎంఈఐ నంబర్‌ను ఉపయోగించి మీ ఫోన్‌ను బ్లాక్ చేయగలదు,కాబట్టి ఎవరూ దానిని దుర్వినియోగం చేయలేరు.మీ ఫోన్ దొరికినప్పుడు, దానిని అన్‌బ్లాక్ చేసి మళ్ళీ ఉపయోగించవచ్చు. 2023 నుండి, సైబరాబాద్ పోలీసులు సిసిఎస్ సైబరాబాద్ ఐటి సిఈఎల్ ఎల్ సహాయంతో సిఈఐఆర్ పోర్టల్ ద్వారా 1,061 ఫోన్‌లతో సహా 13,423 ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నారు. దేశంలో మొబైల్ రికవరీలలో తెలంగాణ పోలీసులు ముందంజలో ఉన్నారు.దొంగిలించబడిన ఫోన్‌లను తిరిగి పొందడంలో పోలీసులకు సహాయం చేయడానికి ప్రజల మద్దతు చాలా ముఖ్యం.గచ్చిబౌలికి చెందిన ఒక ఐటీ ఉద్యోగి తన ఫోన్‌ను పండ్ల మార్కెట్‌లో పోగొట్టుకున్నాడు, ఆ తర్వాత దొంగలు సైబర్ నేరం కింద అతని ఖాతా నుండి ?2 లక్షలు విత్‌డ్రా చేయడానికి ప్రయత్నించారు. అతను వెంటనే సైబరాబాద్ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌ను సంప్రదించి ఫిర్యాదు చేశాడు. పోలీసులు అతని ఖాతాలను త్వరగా స్తంభింపజేసి, మరిన్ని విత్‌డ్రాలను నిరోధించారు, తరువాత ఫోన్‌ను ట్రాక్ చేసి తిరిగి పొందారు. సైబరాబాద్ పోలీసుల వేగవంతమైన మరియు సమర్థవంతమైన చర్యను బాధితుడు అభినందించాడు.ఈ ఆపరేషన్‌లో అత్యుత్తమంగా పనిచేసిన క్రైమ్స్-1 ఎడిసిపి రామ్ కుమార్, సిసిఎస్ ఎసిపి కె. నాగేశ్వర్ రావు, మాదాపూర్ సిసిఎస్ ఇన్‌స్పెక్టర్ సంజీవ్, శంషాబాద్ సిసిఎస్ ఇన్‌స్పెక్టర్ కె.రవి కుమార్, బాలానగర్ సిసిఎస్ ఇన్‌స్పెక్టర్ ఎ.రవికుమార్, మేడ్చల్ సిసిఎస్ ఇన్‌స్పెక్టర్ దాలినాయుడు, రాజేంద్రనగర్ సిసిఎస్ ఇన్‌స్పెక్టర్ పి.రాజేష్‌తో పాటు వారి ఎఎస్ఐలు, హెడ్ కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లు, మొత్తం సిసిఎస్ బృందం యొక్క అంకితభావ కృషిని డీసీపీ క్రైమ్స్ ఎ.ముత్యం రెడ్డి ప్రశంసించారు.

బిసి బంద్‌కు సగర సంఘం మద్దతు

- 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయకుండా ఎన్నికలకు పోతే సహించేది లేదు
- సగర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శేఖర్ సగర

శేరిలింగంపల్లి, అక్టోబర్ 16 (ప్రజాజ్యోతి) : తెలంగాణ రాష్ట్రంలో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 18వ తేదీన తెలంగాణ బిసి జేఏసీ ఇచ్చిన బంద్‌కు తమ సంపూర్ణ మద్దతును ప్రకటిస్తున్నామని తెలంగాణ సగర సంఘం రాష్ట్ర కమిటీ స్పష్టం చేసింది. గురువారం గచ్చిబౌలి లోని సగర సంఘం కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో రాష్ట్ర నాయకులు మాట్లాడారు. రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పరి శేఖర్ సగర మాట్లాడుతూ... రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించనున్న ఈ బంద్ ద్వారా బిసి ల చైతన్యం ప్రదర్శించాలని పిలుపునిచ్చారు. 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయకుండా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తే సహించేది లేదని అన్నారు. రాజ్యాంగ సవరణ చేసి చట్ట పరంగా నే రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాజకీయ, విద్య, ఉద్యోగాలలో జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సగరులు బంద్ లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

కోడంగల్ బంద్ విజయవంతం

- స్వచ్ఛందంగా బంద్ పాటించిన వ్యాపారస్తులు
- బంద్‌కు మద్దతు ఇచ్చి బందులో పాల్గొన్న వారందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపిన కెడిపి జేఏసీ

కోడంగల్ అక్టోబర్ 16 ప్రజాజ్యోతి : మెడికల్ కళాశాల, సమీకృత గురుకులాలను ఇతర ప్రాంతాలకు తరలించవద్దని కెడిపి జేఏసీ ఆధ్వర్యంలో కొడంగల్‌లో తలపెట్టిన బంద్ సంపూర్ణంగా విజయవంతమైంది, కెడిపి జెఏసి ఆధ్వర్యంలో గురువారం కోడంగల్ బంద్ స్వచ్ఛందంగా నిర్వహించారు,ఈ సందర్భంగా కెడిపి జెఏసి కన్వీనర్ లక్ష్మీనారాయణ గుప్తా, కో కన్వీనర్ లు గంటి సురేష్ కుమార్, ఎరన్ పల్లి శ్రీనివాస్, రమేష్ బాబు, కెడిపి సలహాదారులు దామోదర్ రెడ్డి, మధుసూదన్ యాదవులు మాట్లాడుతూ కోడంగల్ నుండి ఎమ్మెల్యేగా కొనసాగుతున్నప్పటి నుండి కోడంగల్ ప్రాంతాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామని చెప్పి రాష్ట్ర ముఖ్యమంత్రి అయిన తర్వాత మెడికల్ కళాశాల, సమీకృత గురుకులాలను ఏర్పాటు చేస్తామని చెప్పి ఇతర ప్రాంతాలకు తరలించడం చూస్తుంటే ఈ ప్రాంతం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్తశుద్ధి అర్థమవుతుందన్నారు, కొడంగల్ ప్రాంతం అనేక రోజులుగా వెనుకబాటుకు గురవుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి కావడంతో ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని అనేక ఆశలతో ఉన్న కోడంగల్ ప్రజల ఆశలను వమ్ము చేశారన్నారు, మెడికల్ కళాశాల, సమీకృత గురుకులాల తరలింపును వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు, ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొడంగల్ ప్రాంతానికి తీసుకువస్తామన్న మెడికల్ కళాశాల, సమీకృత గురుకులాల పాఠశాలను కొడంగల్‌లో ఏర్పాటు చేస్తామని చెప్పారో అదే ప్రాంతంలో ఏర్పాటు చేస్తే ఎప్పటిలాగే గుండెల్లో పెట్టుకోని చూసుకుంటామన్నారు, ఈ ప్రాంతం నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి అయిన తర్వాత కూడా అభివృద్ధికి నోచుకోకపోతే కోడంగల్ పరిస్థితి ఎప్పటికీ మారదన్నారు, మెడికల్ కళాశాల, సమీకృత గురుకులాలతో పాటు అనేక పరిశ్రమలు తీసుకువచ్చి ప్రాంత అభివృద్ధికి కృషి చేయాలన్నారు, వారం రోజులుగా ఉద్యమాన్ని కొనసాగిస్తున్న ప్రభుత్వం నుండి ఎటువంటి ప్రకటన చెయ్యకపోవడం చూస్తుంటే ఈ ప్రాంత ప్రజల మనోభావాలతో అవసరం లేదా అన్నారు, ఇప్పటికైనా ప్రభుత్వం నుండి స్పష్టమైన ప్రకటన రావాలన్నారు, లేనిపక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామన్నారు, ఈ కార్యక్రమంలో బుస చంద్రయ్య. నవాజ్. రమేష్ బాబు. వెంకట్ రామ్ రెడ్డి.మాసాని వెంకటయ్య.అనిల్. నందరం రాజెందర్. ప్రవీణ్. పవన్. శాంత్ కుమార్. భీమ్ రాజు.రవీందర్ నాయక్. మురళీధర్ రెడ్డి. నజర్. సూర్య నాయక్.ఓం. భాను తదితరులు పాల్గొన్నారు.

నిత్యం వ్యాయామం ఆరోగ్యం పదిలం

- తాండూరులో 2కే రన్ విజవంతం
- విద్యతో పాటు వ్యాయామం అంతే అవసరం
- పాఠశాల ఎజియం వెంకట్

తాండూరు అక్టోబర్ 16 ప్రజాజ్యోతి : నిత్య వ్యాయామంతో అందరం ఆరోగ్య వంతంగా ఉంటామని శ్రీ చైతన్య పాఠశాల ఎజీయం వెంకట్ పేర్కొన్నారు. గురువారం రోజు తాండూరు పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాల రెండవ బ్రాంచ్ నందు పాఠశాల ప్రిన్సిపల్ ఇమ్రాన్ భాష ఆధ్వర్యంలో 2కే రన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పతంజని యోగా బృందం సభ్యుడు ప్రవీణ్, పాఠశాల ఎజియం వెంకట్, జోనల్ కో ఆర్డినేటర్ అలీ, పాఠశాల డీన్ నజీర్ మియలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల నిర్వహణలో భాగంగా స్మార్ట్ లీవింగ్ ప్రోగ్రామ్‌ను ప్రతి విద్యార్థి సంవత్సరంలో నిర్వహిస్తామని చెప్పారు. అలాగే ఫిట్ ఇండియా కార్యక్రమాన్ని పురస్కరించుకుని విద్యార్థుల వ్యక్తిగత ఆరోగ్యం విషయంలో ఉపయోగపడే అనేక కార్యక్రమాలు కూడ నిర్వహిస్తున్నమన్నారు. విద్యార్థులకు విద్య ఎంత అవసరమో వ్యాయామం కూడా అంతే అవసరం అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పిఈటి గ్యామ్ సుందర్, మహేష్, ఎఓ మురళి, జగన్, జనార్దన్, రామ్, స్థానిక ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

అకస్మిక గుండెపోటుకు గురైన వ్యక్తులకు

సిపిఆర్‌తో ప్రాణాలు రక్షించవచ్చు

- ప్రతి ఒక్కరు అవగాహన కల్పించుకోవాలి - జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

వికారాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 16(ప్రజాజ్యోతి) : ఆకస్మిక గుండెపోటుకు గురైన వ్యక్తులకు సకాలంలో సీపీఆర్ చేసి ప్రాణాలను రక్షించవచ్చని, దీనిపై ప్రతి ఒక్కరికీ అవగహన అవసరమని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. గురువారం ఐడిఓసి సమావేశము హాలు నందు జిల్లా వైద్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సిపిఆర్(కార్డియో పల్మోనరీ రిససిటేషన్) సి పి ఆర్ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సీపీఆర్ పట్ల ప్రతీ ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని,ప్రజల జీవితంలో అకస్మాత్తుగా కొందరికి గుండెపోటు వచ్చి ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని, అలాంటి వారికి సీపీఆర్‌తో ప్రథమ చికిత్స అందజేస్తే ప్రాణా పాయ స్థితి నుండి బయట పడుతారన్నారు. ఓ వ్యక్తికి ఆకస్మిక కార్డియాక్ అరెస్ట్ అయినప్పుడు, వైద్య సహాయం అందేలోపు ఛాతీని 120 సార్లు నొక్కి, 2 శ్వాసలు ఇవ్వడం (120:2 రేషియో) ద్వారా గుండెను సాధారణ స్థితికి తీసుకు రావచ్చని తెలిపారు. కార్డియాక్ హెల్త్ కేర్ వ్యవస్థను పటిష్టం చేసేందుకు జిల్లాలో ఈనెల 13 నుంచి 17 వరకు వారం రోజులపాటు సిపిఆర్ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ విధానంపై గ్రామాలలో మరియు పట్టణాలలో అందరిలోనూ సి పి ఆర్ పై అవగాహన పెంచేందుకు కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ స్వయంగా చేతులతో సీపీఆర్ విధానాన్ని చేసి చూపించారు. దీని ప్రాధాన్యతను అధికారులకు వివరించారు. అనంతరం మాస్టర్ ట్రైనర్స్ డాక్టర్ నిఖిల్ ,డాక్టర్ నిరోషా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించి ప్రయోగపూర్వకంగా సిపిఆర్ ఎలా చేయాలో క్షుణ్ణంగా వివరించారు. అవగాహన కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులతో కలెక్టర్, వైద్యాధికారులు సిపిఆర్ ఆవశ్యకతపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఆర్ డి ఓ మంగీ లాల్ , జిల్లా వైద్య అధికారి డాక్టర్ పవిత్ర , డిప్యూటీ డిఎంహెచ్ఓ రవీందర్ యాదవ్, వివిధ శాఖల జిల్లా అధికారులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

యజమానులను మోసం చేసి వాహనాలు విక్రయించిన

నిందితులను అరెస్ట్ చేసిన చిలకలగూడ పోలీసులు

- రూ.80 లక్షల విలువైన 7 వాహనాలు స్వాధీనం - ప్రధాన నిందితుడు ప్రవీణ్ కుమార్ రిమాండ్‌కు తరలింపు

సికింద్రాబాద్, అక్టోబర్ 16 (ప్రజాజ్యోతి) : యజమానులను మోసం చేసి వాహనాలను అక్రమంగా విక్రయించిన నిందితుడు ప్రవీణ్ కుమార్ చిలకలగూడ పోలీసులు పట్టుకున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు దర్యాప్తు చెసి రూ.80 లక్షల విలువైన ఏడు వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల వివరాల ప్రకారం, సంగిశెట్టి ప్రవీణ్ కుమార్ అనే వ్యక్తి శ్రీ లక్ష్మి లాజిస్టిక్స్ కంపెనీలో డ్రైవర్‌గా పనిచేస్తూ వేర్వేరు యజమానుల వద్ద నుండి వాహనాలను తీసుకొని తిరిగి ఇవ్వకుండా దుర్వినియోగం చేశాడు అని తెలిపారు. ఆ వాహనాలను తన స్నేహితులు మహ్మద్ రిజ్వాన్, జి.అమరేందర్‌లకు విక్రయించి మొత్తం రూ. 9.10 లక్షలు తీసుకున్నట్లు విచారణలో నిందితుడు ఒప్పుకున్నాడు. బాధితుల ఫిర్యాదుతో చిలకలగూడ పోలీసులు వెంటనే దర్యాప్తు ప్రారంభించి ఆధారాలను సేకరించారు. నామలగుండు పరిసర ప్రాంతంలో నిందితుడు ప్రవీణ్ కుమార్‌ను అదుపులోకి తీసుకొని విచారించగా నేరాన్ని అంగీకరించాడు. అనంతరం అతని సహచరుడు అమరేందర్‌ను కూడా అరెస్ట్ చేశారు. మరో నిందితుడు రిజ్వాన్ పరారీలో ఉన్నారు తెలిపారు. ఈ కేసు దర్యాప్తు ఈస్ట్ జోన్ డీసీపీ బి.బాలస్వామి, ఐపీఎస్ పర్యవేక్షణలో, అదనపు డీసీపీ జె.నర్సయ్య, ఏసీపీ చిలకలగూడ కె.శశాంక్ రెడ్డి సూచనలతో చిలకలగూడ సీఐ అనుదీప్, ఎస్సై ఆంజనేయులు వారి బృందం విజయవంతంగా పూర్తిచేశారు. దర్యాప్తులో చురుకైన పాత్ర పోషించిన పోలీసు బృందాన్ని అభినందించిన ఈస్ట్ జోన్ డీసీపీ బాలస్వామి, వారికి ప్రత్యేక బహుమతులు ప్రకటించారు.

పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

కొడంగల్ అక్టోబర్ 16 ప్రజాజ్యోతి : కొడంగల్ నియోజకవర్గ కేంద్రంలోని పశు వైద్యశాలలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయడం జరిగిందని డాక్టర్ సోహ తెలిపారు. డాక్టర్ సోహ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈనెల 15వ తేదీ నుండి వచ్చేనెల వరకు ప్రతి గ్రామంలో ని పశువులన్నింటికీ గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయడం జరుగుతుందని తెలిపారు కార్యక్రమంలో జె వి ఓ వెంకటయ్య, ఎల్ ఎస్ ఏ శేఖర్ అయ్యా, వి.ఏ.జహీర్, శివ గోపాలమిత్ర సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

డిప్యూటీ కలెక్టర్‌గా పదోన్నతి పొందిన వాసు చంద్ర

- మర్యాద పూర్వకంగా కలిసిన సిద్ధాంతి పార్థసారథి పంతులు

పరిగి, అక్టోబర్ 16 (ప్రజాజ్యోతి) : వికారాబాద్ ఆర్డీవో గా ఉన్న వాసు చంద్ర డిప్యూటీ కలెక్టర్‌గా పదోన్నతి పొందిన సందర్భంగా వారి కార్యాలయంలో పరిగి పట్టణములోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర దేవస్థానం చైర్మన్ సిద్ధాంతి పార్థసారథి పంతులు గురువారం మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేస్తూ వారికి పూల మాలతో అలాగే శాలువ కప్పి సన్మానించారు. అదేవిధంగా సిద్ధాంతి పార్థసారథి పంతులు డిప్యూటీ కలెక్టర్ వాసు చంద్ర కు భవిష్యత్తులో ఇంకా ఉన్నత పదవులు పొందాలని అలాగే ఆయురారోగ్యంతో వుండాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిద్ధాంతి అభిరామ్ పంతులు, కుదుముల వెంకటేష్, కార్యాలయ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

జిల్లా ఆస్పత్రిలో మెరుగైన వైద్య సేవలు అందించాలి

- సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలి
- జిల్లా ఆసుపత్రిని తనిఖీ చేసిన ఎమ్మెల్యే బిఎంఆర్

తాండూరు అక్టోబర్ 16 ప్రజాజ్యోతి : తాండూరు జిల్లా ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ ఆసుపత్రి వైద్య సిబ్బందిని ఆదేశించారు. గురువారం రోజు తాండూరు పట్టణంలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని ఆయన ఆకస్మితంగా తనిఖీ చేసి డాక్టర్లకు పలు సూచనలు చేశారు. అలాగే ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న వైద్యులు, ఇతర ఉద్యోగుల హాజరు రిజిస్టర్ ను పరిశీలించారు. అనంతరం వివిధ వార్డులలో చికిత్స పొందుతున్న రోగుల వద్దకు వెళ్లిన ఎమ్మెల్యే రోగులతో నేరుగా మాట్లాడి వైద్యసేవలు ఎలా అందుతు న్నా యని ఆరాతీశారు. రోగులకు వైద్య సేవలు అందించడంలో ఏమైనా సమస్యలున్నాయా అనే దానిపై డాక్టర్లు, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.సమస్యలు ఏమైనా ఉంటే నేరుగా తనతో చెప్పవచ్చని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సూపరిం డెంట్ విజయ్ కుమార్, డాక్టర్లు,ప్రజాప్రతినిధులు, నాయ కులు పాల్గొన్నారు.

మధ్యానికి అలవాటు పడి వ్యక్తి ఆత్మహత్య

- వివరాలు తెలిపిన ఎస్ఐ విఠల్ రెడ్డి

యాలాల్ అక్టోబర్ 16 (ప్రజాజ్యోతి) : వికారాబాద్ జిల్లా యాలాల్ మండలం కోకట్ గ్రామానికి చెందిన బ్యాగరి రమేష్ అనే వ్యక్తి ఆత్మ హత్యకు పాల్పడినాడు.యాలాల్ ఎస్ఐ విఠల్ రెడ్డి,తెలిపిన వివరాల ప్రకారం కోకట్ గ్రామానికి చెందిన బ్యాగరి రమేష్ అనే వ్యక్తి తన భార్య తనను వదిలి పుట్టింటికి వెళ్లిందని మద్యానికి భానిసై ఎటువంటి పని చేయకుండా ఇంటి వద్దనే ఉంటున్నాడు. మద్యం త్రాగడానికి డబ్బులు లేక తీవ్ర మనస్తాపం చెంది ఈ నెల 15న రాత్రి తన పశువుల కొట్టంలో ఉరి వేసుకుని చెనిపోయాడని తెలిపారు. ఇట్టి విషయమై తన కుమారుడి మరణం పై ఎటువంటి అనుమానం లేదని రమేష్ తల్లి యశోద పోలీసులకు తెలిపింది.ఈ విషయమై తల్లీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ జరుపుతామని యాలాల్ ఎస్ఐ విఠల్ రెడ్డి, తెలిపారు.

కలెక్టర్ ఆదేశాలతో ఇసుక రీచ్ పాయింట్స్‌లను పరిశీలించిన డీపీవో జయసుధ

యాలాల్ అక్టోబర్ 16 (ప్రజాజ్యోతి) : వికారాబాద్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గురువారం డీపీవో జయసుధ మరియు రెవెన్యూ శాఖ,మిషన్ భగీరథ,జీయలజిస్ట్, మైన్స్, ఇరిగేషన్,ఎంపీడీఓ శాఖ లతో కలిసి యాలాల మండలంలో ఇసుక రీచ్ పాయింట్స్ గుర్తించడానికి కోకట్,బెన్నూర్ వాగు, సంగేమ్ ఖుర్దు, గోవిందరావు పేట్, విశ్వనాథ్ పూర్ వాగు దేవనూరు వాగు లలో కమిటీ సభ్యులు అందరూ కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా డీపీవో జయసుధ మాట్లాడుతూ.... ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణానికి అవసరమయ్యే వరకు లబ్ధిదారులకు ఇసుక రవాణా పాయింట్స్ ను గుర్తించి కలెక్టర్ కు నివేదిక అందజేస్తామని తెలిపారు.ఇసుక రీచ్ లను పరిశీలించిన వారిలో డీపీవో జయసుధ,తో పాటు యాలాల తహసీల్దార్ వెంకట స్వామీ, ఎంపీడీఓ పుష్పలీల, ఎంపీవో యాదయ్య, మిషన్ భగీరథ ఈఈ రవికుమార్, ఏఈ ప్రభాకర్ రావు, జియాలజిస్ట్ వజీరుద్దీన్,మైన్స్ డిపార్ట్మెంట్ నుండి రాయల్టీ ఇన్స్పెక్టర్ నిర్మల, ఆర్.ఐ.లు వేణు, శివచరణ్, తదితరులు పాల్గొన్నారు.

కిశోర బాలికల ఆరోగ్యంపై అవగాహన

కొడిమ్యాల,అక్టోబర్ 16,(ప్రజాజ్యోతి):

మండలంలోని సంద్రాలపల్లి కేజీబీవీ స్కూల్లో సీడీపీఓ అరవింద కిశోర బాలికలకు రక్తహీనత,జంక్ ఫుడ్,పోషకాహారంపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా బాలికలకు రక్తహీనత పరీక్షలు చేసి తదనంతరం పోషకాహారంపై వ్యాసరచన పోటీలు నిర్వహించి

బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారులు నరేష్,పరమేశ్వరి,సిహెచ్ఓ రాజశేఖర్,హెల్త్ సూపర్వైజర్ వెంకట నర్సమ్మ,అంగన్వాడీ సూపర్వైజర్ సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

విద్యా ఉద్యోగ ఉపాధి రంగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలి

బీసీ నాయకుల డిమాండ్

ముస్తాబాద్: అక్టోబర్ 16 (ప్రజా జ్యోతి)

ముస్తాబాద్ లో బీసీల ఐక్యవేదిక సమావేశం స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు సాధించుకునేందుకు బీసీ సంఘాల నాయకులు గురువారం రోజున కార్యాచరణను రూపొందించారు. స్థానిక సంస్థల తోపాటు విద్యా ఉద్యోగ ఉపాధి రంగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్

చేశారు.ఈనెల 18న బీసీ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించబోయే తెలంగాణ బందును విజయవంతం చేయాలని కోరారు.వస్త్ర వ్యాపార వాణిజ్య సముదాయాలతో పాటు విద్యాసంస్థలను మూసివేసి సహకరించాలని కోరారు.ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ కార్యదర్శి పిడుగురాళ్ల సురేష్.జిల్లా మాజీ అధ్యక్షుడు యాదగిరి గౌడ్. యూత్ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీలం స్వామి,జేఏసీ నాయకులు సత్తయ్య గౌడ్, గుండెల్లి. శ్రీనివాస్ బాలకృష్ణ గూడూరి భరత్,పిట్ల విట్టల్, గజ్జల రాజు, శ్రీనివాస్ శంకర్ పుల్లూరి రవి , తదితరులు పాల్గొన్నారు.

కపాస్ కిసాన్ పై పత్తి రైతులకు అవగాహన

రైతులు డౌన్ లోడ్ చేసుకుని, వివరాలు నమోదు చేసుకోవాలి

జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 15 (ప్రజా జ్యోతి)

జిల్లాలోని పత్తి రైతులకు కపాస్ కిసాన్ పై అవగాహన కల్పిస్తున్నామని జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం తెలిపారు. పత్తి సాగు చేసే రైతులకు సీసీఐ అందించే మద్దతు పొందేందుకు కపాస్ కిసాన్ యాప్ సిద్ధం చేసిందని వెల్లడించారు. ఈ అప్లికేషన్ లో రైతుల వివరాలు నమోదు చేసుకుంటేనే తమ పత్తి సీసీఐ కొనుగోలు కేంద్రాల్లో విక్రయించే అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు.పత్తి నాణ్యత ఆధారంగా క్వింటాలుకు రూ. 7689 నుంచి 8110 మద్దతు ధర ఉందని వెల్లడించారు. రైతులు తమ సమీపంలోని ఆయా సీసీఐ కొనుగోలు కేంద్రాల్లో పత్తి విక్రయించి మద్దతు పొందాలని పిలుపు నిచ్చారు. జిల్లాలోని ఆయా మండలాల్లో తమ శాఖ అధికారులు రైతులకు యాప్ డౌన్ లోడ్ చేసుకునే విధానం, వివరాల నమోదు, స్లాట్ బుకింగ్ తదితర అంశాలపై అవగాహన కల్పిస్తున్నారని డీఏఓ తెలిపారు. జిల్లాలోని పత్తి సాగు చేసే రైతులు తప్పనిసరిగా కపాస్ కిసాన్ యాప్ డౌన్ లోడ్ చేసుకోవాలని సూచించారు. సీసీఐ మద్దతు ధర పొందాలని

గూడూరు గ్రామంలో కాంగ్రెస్ బాకీ కార్డులు ఇంటింటికి పంపిణి..

బి గ్రామ శాఖ అధ్యక్షులు తాటాకర్ల ప్రభాకర్ ఆధ్వర్యంలో

ముస్తాబాద్: అక్టోబర్ 16 (ప్రజా జ్యోతి)

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం గూడూరు గ్రామంలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు తాటాకర్ల ప్రభాకర్ ఆధ్వర్యంలో గురువారం రోజునకాంగ్రెస్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ఎన్నికల్లో ప్రజలు మభ్యే పెట్టి ఎన్నికల్లో గెలిచి ప్రజలకు బాకీగా మిగిలిపోయారని అన్నారు, ఈ సందర్భంగా కాంగ్రెస్ బాకీ కార్డులు ఇంటి ఇంటికి పంపిణి చేయడం జరిగింది అని అన్నారు,ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎదునూరి శ్రీనివాస్. కేటీఆర్ సేన ముస్తాబాద్ మండల అధ్యక్షులు వంగూరి దిలీప్. పార్టీ గ్రామ ఉపాధ్యక్షులు పుల్లూరి సంతోష్. కేటీఆర్ సేన గ్రామ అధ్యక్షులు చెక్కెపెల్లి వెంకటేష్.యూత్ ప్రధాన కార్యదర్శి కోడూరి మనీష్ మెరుగు వెంకటేష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు...

అంజన్న సాక్షిగా అధికారులే కారణం

- **కొండగట్టుగుట్టపై అపశృతి**
- **విద్యుత్ ఘాతంతో వృద్ధ భక్తురాలు మృతి**
- **ఆలయ అధికారులపై మృతురాలి కొడుకు ఫిర్యాదు**

మల్యాల, అక్టోబర్ 16, ప్రజా జ్యోతి:

కొండగట్టు అంజన్న దర్శనానికి వచ్చిన తన తల్లి విద్యుత్ ఘాతంతో మృతి చెందాడానికి అంజన్న సాక్షిగా అధికారులే కారణం అంటూ స్థానిక పోలీస్ స్టేషన్లో ఒక వ్యక్తి ఫిర్యాదు చేశాడు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కోరిన కోర్కెలు తీర్చి కొంగు భాగారమయ్యే అంజన్న సన్నిధి కి మొక్కులు చెల్లించడానికి గోదావరిఖని కి చెందిన వెనగంటి సత్యనారాయణ తన కుటుంబ సభ్యులతో వేములవాడ రాజన్న దర్శనం పూర్తిచేసుకుని గురువారం ఉదయం కొండగట్టు చేరుకున్నారు. అంజన్న దర్శనానికి వెళ్లడానికి కాలకృత్యాలు తీర్చుకోవడానికి వెళ్లిన వేణు గంటి రాజేశ్వరి ,వేనుగంటి సరిత కోనేరు పక్కనున్న టాయిలెట్ దగ్గర ఇనుప

జాలిని ముట్టుకోగా పక్కనే ఉన్న ఇనుప స్తంభం నుంచి విద్యుత్ ఘాతం తగిలి ఇద్దరు మహిళలు ప్రమాదానికి గురయ్యారు. సమీపంలో ఉన్న వెనుగంటి సత్యనారాయణ తల్లిని భార్యను వెంటనే కారులో జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లగా అక్కడ డాక్టర్ పరిశీలించి అప్పటికే రాజేశ్వరి చనిపోయిందని నిర్ధారించారు. తన భార్య సరిత చికిత్స పొందుతుండగా తన తల్లి మరణానికి కారణం కొండగట్టు దేవాలయ ఈవో మరియు సంబంధిత అధికారుల నిర్లక్ష్యమే ముఖ్య కారణమని మృతురాలి పెద్ద కొడుకు వెనుగంటి సత్యనారాయణ స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. ఇట్టి కేసును నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు మల్యాల ఎస్సై నరేష్ కుమార్ తెలిపారు. గతంలో కొన్ని రోజుల క్రితం ఇదే స్థలంలో వేరొకరికి విద్యుత్ ఘాతం తగిలినట్లు వినికిడి. అయినా అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో నిండు ప్రాణం బలి కొన్నట్లు అధికారుల అలసత్వంపై భక్తులు మండిపడుతున్నారు.

క్రిప్టో, రెక్సోర్స్ యాప్ పేరుతో ఘరానా మోసం

- **జగిత్యాల జిల్లాలో ఘరానా మోసగాళ్లు జనాల నుండి లక్షల్లో కాజేసిన కేటుగాళ్ళు**
- **సెల్ రిపేర్ ముసుగులో నయాదందా**
- **డబ్బులు ఇస్తామంటూ నెలలు గడుస్తున్న ఇవ్వకుండా తపించుకు తిరుగుతున్నా నిర్వాహకులు.**
- **పెట్టుబడి పేరుతో కోట్ల రూపాయల మోసం**
- **భారత రాజ్యాంగంలోని నూతన భారతీయ న్యాయ స్మృతి ప్రకారం తీవ్రమైన శిక్షలు**

జగిత్యాల, అక్టోబర్ 16, ప్రజాజ్యోతి

దేశంలోని యువత జాగ్రత్తగా ఉండవలసిన అవసరం ఉంది ఇటీవలి కాలంలో డిజిటల్ పెట్టుబడి అనే పేరుతో క్రిప్టో కరెన్సీ అనే కొత్త మోసపు వ్యాపారం దేశవ్యాప్తంగా విస్తరిస్తోంది. ఈ మోసపు దందా ఇప్పుడు తెలంగాణ రాష్ట్రంలోనూ, ముఖ్యంగా జగిత్యాల జిల్లాలో విస్తరించి, వందలాది మంది మూసివేయబడింది అని చెప్పుకచ్చారు ఆ తరువాత బాధితులు మోసగాళ్లను సంప్రదించినప్పుడు మాకు ఏం సంబంధం లేదు పైనుండి రావడం లేదు అని బెదిరింపులకు పాలుపడ్డారు డబ్బులు వస్తాయి అనే ఆశతో ఎంతోమంది ఇళ్లు తాకట్టు పెట్టి వాటిపై వచ్చిన డబ్బులను

వీటి పై పెట్టుబడి పెట్టారు చివరికి డబ్బులు రాకపోవడంతో వీరి కలలన్నీ భగ్నమయ్యాయి దీనితో ఇందులో డబ్బులు పెట్టినవారు రోడ్డు మీద పడ్డారు ఈలాంటి సంఘటనలలో జగిత్యాలలో వందలాది మంది మోసపోయి ఆందోళనలో దిక్కు తోచని పరిస్థితులలో ఉన్నారు.క్రిప్టో మోసం వెనుక ఉన్న చట్టపరమైన వాస్తవాలు క్రిప్టో కరెన్సీ పెట్టుబడులు ప్రస్తుతానికి భారత రిజర్వు

ప్రజలను ఆర్థికంగా దెబ్బతీసింది. జగిత్యాలకు చెందిన కొందరు వారిలో సెల్ రిపేర్, ఇంకొకరు అకౌంట్స్ చూస్తూ వీరు వారికి పరిచయస్తులతో లక్షల రూపాయలను యాప్ లలో పెట్టిస్తూ, అధిక మొత్తం లో డబ్బులు వస్తాయి అని చెబుతూ అందినకాడికి దండుకుంటున్న కొందరు కేటుగాళ్లు. అత్యాశతో డబ్బులు లేకున్నా కానీ అప్పులు చేసి ఇంటి పేపర్లు తాకట్టు పెట్టి యాప్ లలో లక్షల్లో పెట్టుబడి పెట్టి డబ్బులు వస్తాయి అని చూశారు. తీరా చూస్తే పెట్టిన డబ్బులు కూడా రాకపోవడంతో బాధితులు లబోదిబో అని అంటున్నారు. ఏకంగా వీరితో డబ్బులు పెట్టిచ్చిన వారు అయితే లగ్జరీ లైఫ్ అనుభవిస్తూ లగ్జరీ కారులు లో ఎంజాయ్ చేస్తున్నారు.ప్రజల కష్టార్జిత ధనాన్ని ఆకర్షణీయ వాగ్దానాలతో వలలో వేసి, ఒక యాప్ ద్వారా ఒక లక్ష రూపాయలు పెట్టుబడి పెట్టండి మీకు మూడు లక్షలు వస్తాయి అని మోసగాళ్లు ప్రచారం చేశారు. అంతేకాదు, మరిన్ని మందిని జాయిన్ చేస్తే విదేశీ యాత్రలు ఉచితం అని చెప్పి గొలుసుకట్టు వ్యాపారం రూపంలో అమాయకులను దోచుకున్నారు మొదట ఎక్కువ లాభం చూపించి నమ్మకం కలిగించారు. కొన్ని నెలల తరువాత పెట్టుబడిదారుల సంఖ్య పెరిగినప్పుడు యాప్ అకస్మాత్తుగా బ్యాంకు లేదా ఏ ప్రభుత్వ సంస్థ ఆధీనంలో లేవు. వీటిని ప్రైవేటు వేదికలు నిర్వహిస్తున్నందున వీటిపై నమ్మకం పెట్టుకోవడం ప్రమాదకరం. ఈ నేపథ్యంలో మోసాలు జరిగితే బాధితులు సాక్ష్యాలు సేకరించి స్థానిక పోలీసు శాఖ లేదా సైబర్ నేర విభాగానికి ఫిర్యాదు చేయవచ్చు.

భారతీయ న్యాయ స్మృతి ప్రకారం శిక్షలు

మోసం నేరం ధారా 316:
ఎవరైనా తప్పుడు వాగ్దానాలు, తప్పుడు నమ్మకాలు కలిగించి ఇతరుల వద్ద నుండి డబ్బు లేదా ఆస్తి పొందితే వారికి ఏడు సంవత్సరాల వరకు కారాగార శిక్ష లేదా దండన లేదా రెండూ విధించవచ్చు.

కుట్ర ద్వారా మోసం ధారా 61:
మూడు లేదా అంతకంటే ఎక్కువ మంది కలిసి ప్రజలను మోసం చేసే కుట్ర పన్నితే వారందరికీ ఏడు సంవత్సరాల వరకు కారాగార శిక్ష విధించవచ్చు.

నిధుల దుర్వినియోగం ధారా 316(2):
పెట్టుబడి పేరుతో సేకరించిన ధనాన్ని తప్పుడు మార్గంలో వినియోగిస్తే పది సంవత్సరాల వరకు కారాగార శిక్ష దండన విధించబడుతుంది.

ఆన్లైన్ మోసం సమాచార సాంకేతిక చట్టం ప్రకారం ధారా 66-డి:
ఇంటర్నెట్ లేదా మొబైల్ వేదికల ద్వారా ప్రజలను మోసం చేసినవారికి మూడు సంవత్సరాల వరకు జైలు శిక్ష ఒక లక్ష రూపాయల వరకు దండన విధించబడుతుంది.

చెల్లని ఆర్థిక పథకాలు ధారా 111:
ప్రభుత్వ అనుమతులు లేకుండా ప్రజల నుండి పెట్టుబడులు సేకరించడం చట్ట విరుద్ధం. దీనికి ఏడు సంవత్సరాల వరకు కారాగార శిక్ష సంపాదించిన ఆస్తుల స్వాధీనం విధించబడుతుంది.

బాధితుల వేదన మోసపు బారిన పడిన జీవితం
జగిత్యాలలోనే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా అనేక మంది యువకులు, మహిళలు తమ కష్టార్జిత సొమ్మును కోల్పోయారు. కొందరు ఉద్యోగాలు వదిలి పెట్టుబడులు పెట్టగా, మరికొందరు రుణాలు తీసుకుని ఇళ్లు తాకట్టు పెట్టారు. మొదట లాభాలు వస్తున్నాయని నమ్మి మరిన్ని డబ్బులు పెట్టారు. కానీ చివరికి ఆ కంపెనీ యాప్ మూసివేయడంతో అన్నీ కోల్పోయారు. కొందరు ఈ దెబ్బను తట్టుకోలేక మానసికంగా కుంగిపోతున్నారు.ఇలాంటి ఘటనలపై పోలీసులు స్వయంగా కేసులు నమోదు చేసి సైబర్ నేర విభాగం ద్వారా లోతైన దర్యాప్తు చేపట్టాలి. మల్టీ లెవల్ మార్కెటింగ్ పేరుతో జరుగుతున్న ఈ దందాను గుర్తించి దాని వెనుక ఉన్న నెట్వర్కును బయట పెట్టాలి. బాధితులు భయపడకుండా తమ హక్కులను రక్షించుకోవడానికి హెల్ప్ లైన్ నంబర్ ద్వారా ఫిర్యాదు చేయాలి.తక్కువ సమయంలో ఎక్కువ లాభం అనే మాట మోసగాళ్ల ప్రధాన ఆయుధం. పెట్టుబడి పెట్టేముందు ఆ సంస్థ ప్రభుత్వం గుర్తించినదేనా లేదా అని తప్పక పరిశీలించాలి. లైసెన్సు లేని డిజిటల్ యాప్లలో డబ్బు పెట్టడం ప్రమాదకరం. భారత చట్టం ప్రకారం ఇలాంటి చట్టవిరుద్ధ పథకాలలో పాల్గొనడం కూడా నేరమే.ధనం సంపాదించడం జీవనావసరం అయినా అది ధర్మబద్ధమైన మార్గంలో రావాలి. సులభంగా వచ్చిన ధనం సులభంగా పోతుంది. మన సంస్కృతిలో ధనం ధర్మార్జితం కావాలని గ్రంథాలు బోధిస్తున్నాయి. క్రిప్టో మోసాలు ఈ సూత్రానికి విరుద్ధం. ప్రజలు తమ కష్టార్జిత ధనాన్ని పెట్టుబడిగా పెట్టేముందు ప్రభుత్వ గుర్తింపు ఉన్న సంస్థలను మాత్రమే నమ్మాలి. క్రిప్టో కరెన్సీ మోసాలు ఆధునిక యుగంలోని అత్యంత ప్రమాదకర ఆర్థిక నేరాలు. ఇవి కేవలం డబ్బును మాత్రమే కాదు, సమాజంలో నమ్మకాన్ని కూడా నాశనం చేస్తున్నాయి. ప్రతి పౌరుడు చట్ట అవగాహన కలిగి ఉండి ఇలాంటి మోసాల నుండి దూరంగా ఉండాలి. భారతీయ న్యాయ స్మృతి ప్రకారం ఇలాంటి నేరాలకు కఠినమైన శిక్షలు తప్పవు. చిన్న ఆశ కూడా జీవితాన్ని నాశనం చేయగలదని గుర్తుంచుకోండి చట్ట అవగాహన ప్రజల రక్షణకు మొదటి అడుగు.

70 గ్రాముల గంజాయి పట్టివేత..

మల్లాపూర్ అక్టోబర్ 16,ప్రజాజ్యోతి:

మండలంలోని గొర్రెపల్లి గ్రామ శివారులో 70 గ్రాముల గంజాయిని పట్టుకున్నట్లుగా మల్లాపూర్ ఎస్సై రాజు తెలిపారు. వివరాల్లోకి వెళితే గొర్రెపల్లి గ్రామ శివారులో వెకిల్ చెకింగ్ చేస్తున్న సమయంలో ఓ వ్యక్తి అనుమానాస్పదంగా కనిపించడంతో అతనిని సోదా చేయగా 70 గ్రాముల గంజాయి లభ్యమయింది.గంజాయిని తరలిస్తున్న వ్యక్తిని ఆరా తీయగా రాయికల్ మండలంలోని కుమ్మరపల్లి గ్రామానికి చెందిన వ్యక్తి వద్ద నుండి కొనుగోలు చేసి గొర్రెపల్లి గ్రామంలో అమ్ముతున్నట్లుగా తెలుస్తోంది. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. గంజాయి విక్రయించిన వారికి సహకరించిన వారిపై చట్టరీత్య చర్యలు తీసుకుంటామని ఎస్ఐ రాజు హెచ్చరించారు.

సౌభాగ్య డిపాజిట్ పథకంతో సౌభాగ్యం మీ ఇంటికి

సహకార బ్యాంకులో మహిళలకు ప్రత్యేక డిపాజిట్ పథకం

మంథని బ్రాంచ్ మేనేజర్ ఉదయశ్రీ

మంథని, అక్టోబర్ 16 (ప్రజా జ్యోతి):

ది కరీంనగర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ద్వారా దీపావళి కానుకగా మహిళలకు అందిస్తున్న సౌభాగ్యలక్ష్మీ ప్రత్యేక డిపాజిట్ పథకంతో మహిళల ఇంటికి సౌభాగ్యం చేకూరుతుందని మంథని బ్రాంచ్ మేనేజర్ ఉదయశ్రీ అన్నారు. డిపాజిట్ సేకరణలో భాగంగా గురువారం మంథని పట్టణంలోని పలు వీధుల్లో సహకార

బ్యాంకు మేనేజర్ ఉదయశ్రీ, బ్యాంకు, సహకార సంఘం సిబ్బంది ఇంటింటికి తిరుగుతూ డిపాజిట్ల పై ప్రచారం చేస్తూ డిపాజిట్ల సేకరణ చేశారు. ఈ సందర్భంగా సహకార బ్యాంకు మేనేజర్ ఉదయశ్రీ మాట్లాడుతూ సహకార బ్యాంకులో సాధారణ పౌరులకు 8శాతం వడ్డీ రేటు, సీనియర్ సిటిజెన్లు, మహిళలకు 8.5శాతం వడ్డీ రేటు కల్పిస్తున్నామని తెలిపారు. పరిమిత కాలం ఉండే ఈ సదా అవకాశాన్ని బ్యాంకు ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు డీఈ సందేబోయిన శ్రీనివాస్, అసిస్టెంట్ మేనేజర్లు పోతరాజు సతీష్ కుమార్, బూడిద వసంత, సహకార సంఘం కార్యదర్శి మామిడాల అశోక్ కుమార్, బ్యాంకు సిబ్బంది అమరేందర్, మహేందర్, మహేశ్వరి, సాయి, సంఘ సిబ్బంది దుబ్బాక సదాశివ్, నారమల్ల విద్యాసాగర్, బొద్దుల సమ్మయ్య, కొత్త స్వప్న, సంగినవేని నరేష్, పైడాకుల రాకేష్, గుడెల్లి మధుమోహన్, రాగం అశోక్, మోత్కూరి సాగర్ లు పాల్గొన్నారు.

18న రాష్ట్ర బంద్ ను జయప్రదం చేయండి

బీసీల 42 శాతం రిజర్వేషన్లపై హైకోర్టు ఇచ్చిన స్టే కు నిరసనగా రాష్ట్ర బంద్

అన్ని సంస్థలు రాష్ట్ర బంద్ కు సహకరించాలి
బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్న హన్మాండ్లు

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 15 (ప్రజా జ్యోతి)బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై హైకోర్టు ఇచ్చిన స్టే కు వ్యతిరేకంగా తేదీ 18 అక్టోబర్ శనివారం రోజున రాష్ట్ర బంద్ నిర్వహిస్తున్నట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్న హన్మాండ్లు తెలిపారు గురువారం రోజున సిరిసిల్ల ప్రెస్ క్లబ్లో బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంఘాలతో అఖిలపక్ష సమావేశం పర్న హన్మాండ్లు ఆధ్వర్యంలో నిర్వహించారు, ఈ సమావేశంలో అక్టోబర్ 18న జరిగే రాష్ట్ర బంద్ మద్దతిస్తున్నట్లు అన్ని ప్రజా సంఘాలు తెలియజేశాయి, ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్న హన్మాండ్లు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా

ఈనెల 18న జరిగే రాష్ట్ర బంద్ కురాష్ట్ర వ్యాప్తం గా బిజెపి, బి ఆర్ యస్, టీ జె యస్,సిపిఐ, సిపిఎం, సిపిఐ, ఎంఎల్ న్యూడెమోక్రసీ, ఎంఆర్పిఎస్ సంఘాలు సంపూర్ణ మద్దతు ప్రకటించాయాని అందులో భాగంగా రాష్ట్ర బంద్ లో భాగం గా సిరిసిల్ల జిల్లా బంద్ కు రాజన్న సిరిసిల్ల జిల్లాలోని అంబేద్కర్ సంఘాలు, అన్ని బీసీ కుల సంఘాలు, ఎమ్మార్పీఎస్, అన్ని రాజకీయ పార్టీలు వద్ద తెలిపాయని ఈ సందర్భంగా పర్న హన్మాండ్లు తెలిపారు, శనివారం రోజు జరిగే బంద్ కు రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంతోపాటు జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాలలో ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాలలు , కళాశాలలు, మిగతా విద్యాసంస్థలు, ఆర్టీసీ, హోటల్స్ అన్ని వ్యాపార సంస్థలు మూసివేసి బందుకు సహకరించాలని ఈ సందర్భంగా అఖిలపక్ష ప్రతినిధులు పిలుపునిచ్చారు ,అగ్రవర్ణాలకు మేము వ్యతిరేకం కాదని ఒకరిద్దరూ అగ్రవర్ణ వ్యక్తులు చేయడం వలన బీసీల నోటికాడి ముద్దను ఎత్తుకుపోయే ప్రమాదం ఏర్పడిందన్నారు, అటువంటి వ్యక్తుల వలన సమాజంలో కులాల మధ్య విద్వేషాలు ఏర్పడతాయన్నారు, అటువంటి వ్యక్తులను ఆ కుల సమాజం నియంత్రించాలి అని ప్రతినిధులు పిలుపునిచ్చారు, హైకోర్టు సుప్రీంకోర్టులో వేసిన కేసులను వెంటనే ఆ వ్యక్తులు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు, రిజర్వేషన్లు సాధించుకునే వరకు జేఏసీగా ఏర్పడి పోరాటం చేయాలని ఉద్యమ బాట పట్టాలని ఈ సమావేశంలో తీర్మానించారు, ఈ సమావేశంలో జేఏసీ ప్రతినిధులు కత్తెర దేవదాస్ బొజ్జ కనకయ్య, బొప్ప దేవయ్య, చొక్కాల రామ్, భిక్షపతి, మల్లేశం, అంజయ్య లతో పాటు నాయకులు తడుక కమలాకర్, కందుకూరి రామాగౌడ్ ,బండారి బాల్ రెడ్డి ,బోయిన శ్రీనివాస్, తోట్ల మల్లేశం యాదవ్ ,కంచర్ల రాజు, చొక్కి కైలాసం, ఇల్లంతకుంట తిరుపతి, కుసుమ ప్రభాకర్ ,బూర ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

సత్తుపల్లి డిస్పెన్సరీలో గైనకాలజిస్టును నియమించాలి

ఐఎన్ టియుసి నాయకుడు తీగల క్రాంతి కుమార్

సత్తుపల్లి, అక్టోబర్16(ప్రజాజ్యోతి):
స్థానిక సత్తుపల్లి పట్టణం సింగరేణి డిస్పెన్సరీని అన్ని వసతులతో ఆధునికరించి గైనకాలజిస్ట్ డాక్టర్ ని నియమించాలని కోరారు. ఐఎన్ టియుసి నాయకుడు తీగల క్రాంతి కుమార్ మాట్లాడుతూ సత్తుపల్లిలో సింగరేణి సంస్థ మరియు అనుబంధ ప్రైవేట్ ఓబీ కంపెనీలలో సుమారు 3500 మంది కార్మికులు వారి కుటుంబ సభ్యులు నివసిస్తున్నారు.సత్తుపల్లిలో

వున్న సింగరేణి డిస్పెన్సరీ నందు 'గైనకాలజిస్టు' లేకపోవడం వల్ల కార్మికుల కుటుంబాలలో ఎవరైనా డెలివరీకి వెళ్ళాలంటే అనేక ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు. డెలివరీ మెయిన్ ఆసుపత్రిలో చేసినప్పటికీ, గర్భిణిగా ఉ న్న సమయంలో తరచూ గైనకాలజిస్టు సలహా ప్రకారం నడుచుకోవలసి వుంటుంది. గైనకాలజిస్టు సలహా మరియు సూచనల కొరకు సత్తుపల్లి నుండి సుమారు 90 కి.మీ.ల దూరంలో వున్న కొత్తగూడెం మెయిన్ ఆసుపత్రికి తరచూ వెళ్ళడానికి గర్భిణీ స్త్రీలు అనేక వ్యయ ప్రయాసలకు గురవుతున్నారు.కార్మికుల కుటుంబాలలో వున్న 10 సం.ముల లోపు పిల్లలకు అత్యవసర చికిత్సకు స్థానిక డిస్పెన్సరీలో పిల్లల డాక్టరు, ఐ.సి.యు లేకపోవడం వల్ల కార్మికుల కుటుంబాలు అనేక సందర్భాలలో ఆందోళనకు గురవుతున్నారు.సింగరేణి సంస్థకే తలమానికంగా సత్తుపల్లి నుండి సుమారు 16 మిలియన్ టన్నులకు ఉత్పత్తి మరియు రవాణా చేస్తున్న సందర్భంగా ఉ ద్యోగుల సంక్షేమానికి కృషి చేయాలని కోరారు.సింగరేణి యాజమాన్యం , అధికారులు స్పందించి డిస్పెన్సరిని అన్ని వసతులతో ఆధునికరించి , గైనకాలజిస్ట్,చిల్డ్రన్ స్పెషలిస్ట్ డాక్టర్లను నియమించి ఉద్యోగుల సంక్షేమనికి కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సంక్షేమ అధికారి దేవదాస్ , ఐఎన్టీయూసీ బ్రాంచ్ జాయింట్ సెక్రెటరీ నాగ ప్రకాష్,రామారావు (ఫిట్ సెక్రటరీ,జె.వి.ఆర్ ఓసి) బాలాజీ (ఫిట్ సెక్రటరీ కిష్టారం ఓసి) నాగేశ్వరరావు (ఫిట్ సెక్రటరీ,జే.వి.ఆర్ సి.హెచ్.పి) అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీలు కోటి ,సురేష్, నాయకులు రషీద్,రఫీ, దావుద్,సదానందం,పొట్టి కిరణ్,శ్రీధర్,వెంకటేశ్వర్లు, ఉప్పలయ్య ,రాజేందర్, సదానందం,మురళి, హఫీజ్, కట్ట కృష్ణ ,రవి కాంత్, రామంచి రాజయ్య ,కే.రవి ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు,ఉద్యోగులు పాల్గొన్నారు.

విద్యార్థి దశలో పోతురాజు చూపిన ప్రతిభ ప్రశంసనీయం: ఎమ్మెల్యే రాగమయి

సత్తుపల్లి, అక్టోబర్16(ప్రజాజ్యోతి):
సత్తుపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతూ విద్యార్థి దశలోనే అద్భుతమైన కథలు రాసి ఆవుల పోతురాజు నేటి విద్యార్థులకు స్ఫూర్తిగా నిలిచాడని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్

అన్నారు.గురువారం సత్తుపల్లిలో గార్లపాటి-బొల్లేపల్లి ట్రస్ట్ ప్రచురించిన పోతురాజు బాల సాహిత్య రచన 'నాన్నే నాహీరో'పుస్తకాన్ని ఎమ్మెల్యే దంపతులు రాగమయి దయానంద్ ఆవిష్క రించారు.పిల్లల లోని ప్రతిభను గుర్తించి ప్రోత్సహించినట్లయితే పోతురాజు వంటి ఆణిముత్యాలు సమాజానికి అందుతారని ఆమె పేర్కొన్నారు.పేదరికం సృజనాత్మక శక్తికి అడ్డు కాదని,గుడారంలో నివసించినా తన రచనా ప్రతిభను సమాజం గుర్తించేలా పోతురాజు కృషిచేసాడని అభినందించారు.ప్రతిభ గల పేద విద్యార్థులకు ప్రభుత్వ పరంగా అండగా ఉంటామని తెలిపారు.పోతురాజును తల్లి తిరుపత మ్మను,పోతురాజును ప్రోత్సహించిన తెలుగు ఉపాధ్యాయిని ఎం.రమాదేవి, ఎన్.సి.హెచ్. వెంకటాచార్యులు దంపతులను,ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సోందు షేక్,ప్రచురణ చేసిన గార్లపాటి-బొల్లేపల్లి ట్రస్ట్ నిర్వాహకులు రామకృష్ణ, మధుసూదన రాజు లను ఎమ్మెల్యే శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆషా డైరక్టర్ రామిశెట్టి శ్రీనివాస రావు,పసుపులేటి నాగేశ్వరరావు,మహమ్మద్ షాకీర్ హుస్సేన్, గోలి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ పోషకాహారం తీసుకోవాలి

సూపర్వైజర్ గీతా బాయ్

కారేపల్లి, అక్టోబర్ 16, ప్రజాజ్యోతి:
సింగరేణి మండల పరిధిలోని కొమ్ముగూడెం అంగన్వాడి సెంటర్ లో పోషణ మాసం కార్యక్రమం లో భాగంగా గురువారం గ్రామంలోని తల్లుల

సమావేశం ఏర్పాటు చేసి ప్రతి ఒక్కరూ పోషకాహారం తీసుకోవాలని సూపర్వైజర్ టి గీతాబాయి ఆధ్వర్యంలో ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు పౌష్టి కరమైన ఆహారం తీసుకోవాలి, 7 నెలలు నుంచి పిల్లలకి ఆహారం తినిపించాలని ఏ విధమైన ఆహారం పెట్టాలి ఏ విధంగా తినిపించాలి అనే విషయంపై తల్లులకి అవగాహన కల్పించడం జరిగింది. తక్కువ ఖర్చుతో ఆకుకూరలతో, కూరగాయలతో పోషకాహారాలు తీసుకోవాలి. అదేవిధంగా 7 నెలల నుండి మూడు సంవత్సరాల పిల్లల వరకు అంగన్వాడి కేంద్రంలో ఇస్తున్న బాలామృతం పిల్లలకి తినిపించాలి, మునగాకు కరివేపాకు పొడి ఎలా తయారు చేసుకోవాలో చెప్పటం జరిగింది, పోషకాహార ప్రదర్శన ఏర్పాటు చేసి తల్లులకి చూపించడం జరిగింది. అనంతరం గ్రామములో త ల్లులతో గ్రామములో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గర్భిణీలు, బాలింతలు, తల్లులు, అంగన్వాడి టీచర్లు పాల్గొనడం జరిగింది.

తిరుమల వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి స్థలం అప్పగింతకు చర్యలు

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

జిల్లాలో తిరుమల వేంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణ స్థలంపై సమీక్షించిన జిల్లా కలెక్టర్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
స్థానిక జిల్లాలో తిరుమల వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి స్థల అప్పగింత చర్యలు వెంటనే చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. గురువారం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్, తెలంగాణ దేవాదాయ శాఖ స్థపతి ఎన్. వాళ్ళినాయగం, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డిలతో కలిసి సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఖమ్మం అర్బన్ మండలంలోని అల్లీపురం వద్ద 20 ఎకరాల స్థలం గుర్తించి, తిరుమల వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి కేటాయించినట్లు తెలిపారు. ఆలయ నిర్మాణం, విడిది, అన్ని వసతులకు అనువుగా స్థల సేకరణ చేశామన్నారు. వేద పాఠశాల, కళ్యాణ మండపం, కళాక్షేత్రం, భజన మండపం తదితర అన్ని సౌకర్యాల కల్పనకు ఆగమ శాస్త్ర ప్రకారం చర్యలు తీసుకోవాలని అన్నారు.

రాష్ట్రపతి, ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి ప్రముఖుల సందర్శనకు విడిది, హెలీప్యాడ్ సౌకర్యాల కల్పనకు ప్రణాళిక చేయాలన్నారు.తిరుమల వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణంతో జిల్లా ఆధ్యాత్మిక శోభతో పాటు పర్యాటకంగా, ఉపాధి పరంగా అభివృద్ధి చెందుతుందని కలెక్టర్ తెలిపారు.

ఈ సమీక్ష లో ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, దేవాదాయ శాఖ సహాయ కమీషనర్ ఎం.వీరస్వామి, డిఇ రమేష్ బాబు,ఖమ్మం అర్బన్ తహసీల్దార్ సైదులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

స్లాట్ బుకింగ్ పద్ధతుల్లో పత్తి కొనుగోళ్లు

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

రైతులు కపాస్ కిసాన్ యాప్ ను డౌన్ లోడ్ చేసుకోవాలి

పత్తి కొనుగోళ్లపై పత్రికా ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
పత్తి రైతులకు దళారుల సమస్యలు లేకుండా ఇక నుంచి నేరుగా స్లాట్ బుకింగ్ పద్ధతిలో పత్తి పంటను విక్రయించే అవకాశం ప్రభుత్వం కల్పించిందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.కేంద్ర ప్రభుత్వం కపాస్ కిసాన్ యాప్ ను ప్రవేశ పెట్టిందని, ఈ యాప్ ను రైతులు స్మార్ట్ ఫోన్ లో డౌన్ లోడ్ చేసుకోవాలని సూచించారు. ఈ యాప్ ద్వారా సమీపంలోని ఏ జిన్నింగ్ మిల్లులో పత్తి విక్రయించాలనుకుంటే ఆ రోజు స్లాట్ బుకింగ్ చేసుకోవచ్చని, ఈ యాప్ వల్ల రైతులకు మేలు జరుగుతుందని అన్నారు.కపాస్ కిసాన్ యాప్ ను గూగుల్ ప్లే స్టోర్ నుంచి డౌన్ లోడ్ చేసుకోవాలని అన్నారు. ఆధార్ సంఖ్యను

జత పరిచిన మొబైల్ నెంబర్ ను నమోదు చేసి స్లాట్ బుకింగ్ చేసుకోవచ్చని అన్నారు. పత్తి నాణ్యత ప్రమాణాలు ఉంటే (8 నుంచి 12 శాతం తేమ) ఉంటే స్లాట్ బుకింగ్ రోజుకు కొనుగోలు కేంద్రాలకి తీసుకుని వెళ్లాలని, 12 శాతం మించి తేమ ఉంటే సిసిఐ వారు కొనుగోలు చేయరని అన్నారు.8 శాతం తేమ శాతం ఉంటే రూ. 8110/-, 12 శాతం ఉంటే రూ. 7786/- మద్దతు ధర లభిస్తుందని, స్లాట్ బుక్ చేసుకున్న రోజు వెళ్లలేని పక్షంలో అట్టి స్లాట్ ను 24 గంటల ముందు రద్దు చేసుకోవాలని, ఒక రైతు మూడుసార్లు వరకు మాత్రమే స్లాట్ రద్దు చేసుకునే అవకాశం ఉంటుందని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

బీసీ సంఘాల రాష్ట్ర బంద్ ను జయప్రదం చేయండి

ఇల్లందు, అక్టోబర్ 16, ప్రజాజ్యోతి:
బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని ఈనెల 18న బీసీ సంఘాలు చేపట్టిన రాష్ట్ర బంద్ కు రాష్ట్రవ్యాప్తంగా బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు, ఇల్లందు మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ ల సూచనల మేరకు బీసీ బంద్ కు తాము

ఉన్న అన్ని వర్గాల ప్రజలు సహకరించి జయప్రదం చేయాలని బిఆర్ఎస్ నాయకులు సిలివేరు సత్యనారాయణ, పరుచూరి వెంకటేశ్వర్లు, దాస్యం ప్రమోద్ కుమార్, శీలం రమేష్, దేవీలాల్ నాయక్, బండారి శ్రీను, నెమలి ధనలక్ష్మి లు కోరారు. గురువారం స్థానిక బిఆర్ఎస్ నియోజకవర్గ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తెచ్చిన జీవో-9 పై హైకోర్టు స్టే ఇవ్వడంతో బీసీలకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్, బిజెపి పార్టీలు కలిసి బీసీలను తీవ్రంగా మోసం చేశాయని ఆరోపించారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు సహకరించడం జరుగుతుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెనెక్కినప్పటి నుండి డైవర్షన్ రాజకీయాలు చేస్తూ ఒక్కొక్క ఎన్నికకు ఒక్కొక్క డ్రామాకు తెర లేపుతూ ఓట్ల కోసమే కాంగ్రెస్ ఎత్తుగడగా రాజకీయ లబ్ధి కోసమే బిసి రిజర్వేషన్ అంటూ బీసీ ప్రజలను పూర్తిగా వంచించిందని చెల్లని జీవో ఇచ్చి బీసీలకి తీవ్ర ద్రోహం చేసిందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు కామారెడ్డి డిక్లరేషన్ లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇచ్చి తీరుతామని ప్రకటించడం జరిగిందని, ఇచ్చిన మాట ప్రకారం రిజర్వేషన్ ఇచ్చి తీరాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు ప్రకారం రిజర్వేషన్లు 50 శాతానికి మించి ఉండకూడదని తెలిసి కూడా కాంగ్రెస్ ప్రభుత్వం రిజర్వేషన్ల పేరుతో కొత్త డ్రామాలు తెరమీదకి తీసుకొని వచ్చిందని, ఒకవేళ రిజర్వేషన్లు సాధ్యం అవ్వాలంటే ఆ బిల్లులను కేంద్రం ఆమోదించి 9వ షెడ్యూల్ లో చేర్చాలని డిమాండ్ ను ఎందుకు ఎత్తుకోవడం లేదని ప్రశ్నించారు. గవర్నర్ వద్ద పెండింగ్ లో ఉన్న బిల్లులపై ప్రభుత్వం ఎలాంటి నిర్ణయాలు తీసుకోకూడదని, ఒకవేళ తీసుకున్న కూడా అవి చెల్లబోవని తెలిసి కూడా ఎలక్షన్ల నోటిఫికేషన్ ఎలా ఇస్తారని ప్రశ్నించారు.
ఒకవేళ ఎన్నికల నిర్వహిస్తే మహారాష్ట్రలో ఏర్పడిన పరిస్థితి ఏర్పడి ఎన్నికలను కూడా రద్దు చేసే అవకాశం ఉ ందన్నారు. ఈ సమావేశంలో మాజీ కౌన్సిలర్లు తోట లలిత శారద, కటకం పద్మావతి, చీమల సుజాత, నాయకులు లాల్ సింగ్, కొక్కు సరిత, నారాయణమ్మ, దేరంగుల పోశం, గిన్నారపు రాజేష్, సత్తాల హరికృష్ణ, కాసాని హరిప్రసాద్ యాదవ్, నీలం రాజశేఖర్, కొంటూ రవి కాంత్, కుంట నవాబ్, పాబోలు మణి కిరణ్, దుంపటి కృష్ణ, బజారు సత్యనారాయణ, మీర్జా బేగ్, వార రమేష్, బొడ్డుపల్లి సతీష్, మద్ది మల్లేష్, శ్రీరామ్, ఇంతియాజ్, వేమూరి కుమారి, మూడు హనుమా, తాండ్ర నాగరాజు, ముస్తఫా, సదరం మహేష్, సయ్యద్ బాబా, మంకిని కృష్ణ, బండ పోశం, శ్రీహరి, రోహిత్, రాసవంటి శ్రీను, కరీం, పూర్ణ, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

గిరిజన గురుకుల విద్యార్థుల సమగ్ర అభివృద్ధే లక్ష్యం : జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్

కొత్తగూడెం కలెక్టరేట్,
అక్టోబర్ 16, ప్రజాజ్యోతి:
జిల్లాలో గిరిజన విద్యార్థుల సమగ్ర అభివృద్ధి, విద్యా ప్రమాణాల పెంపు, మౌలిక వసతుల కల్పించడమే ప్రధాన లక్ష్యమని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు, గురువారం పాల్వంచ మండల పరిధిలోని కిన్నెరసాని గిరిజన గురుకుల పాఠశాల (బాలుర) ను సందర్శించిన ఆయన, పాఠశాల విద్యా కార్యక్రమాలు, వసతుల పరిస్థితి, విద్యార్థుల సౌకర్యాలను పరిశీలించారు, ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాల ప్రిన్సిపాల్ శ్యామ్‌కుమార్

నుండి విద్యార్థుల హాజరు, వసతి గృహాలు, భోజనశాల, క్రీడా వసతులు , అవసరమైన మౌలిక సదుపాయాలపై పాఠశాల సిబ్బంది నుండి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పాఠశాల ఆవరణలో ఖాళీగా ఉన్న భూమిని సద్వినియోగం చేసుకుని కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేయాలని సూచించారు. విద్యార్థులు స్వయంగా మొక్కలు నాటి, వాటిని పరిరక్షించడం ద్వారా పర్యావరణ స్ఫూర్తిని పెంపొందించుకోవాలని సూచించారు. కిచెన్ గార్డెన్ ద్వారా పాఠశాల భోజనశాలకు తాజా కూరగాయలు లభిస్తాయని సూచించారు, పాఠశాల పరిసర భద్రత దృష్ట్యా కాంపౌండ్ వాల్ నిర్మాణానికి అవసరమైన చర్యలు తీసుకుంటానని కలెక్టర్ హామీ ఇచ్చారు. అదేవిధంగా పాఠశాల మైదానాన్ని ఆటల కోసం అభివృద్ధి చేయాలని, విద్యార్థుల క్రీడా ప్రతిభను వెలికితీసే దిశగా తగిన సదుపాయాలు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.
అదేవిధంగా జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ డి ఎస్ ఏ తరఫున విద్యార్థులకు టేబుల్ టెన్నిస్ టేబుల్, ఆట సామాగ్రి, క్రీడా పరికరాలను అందజేశారు. అనంతరం కలెక్టర్ విద్యార్థులతో టేబుల్ టెన్నిస్ ఆడి ఉత్సాహపరిచారు.
ప్రభుత్వం అందిస్తున్న గురుకుల విద్యా విధానం గ్రామీణ, గిరిజన ప్రాంతాల విద్యార్థుల భవిష్యత్తును మారుస్తోందని, జిల్లా యంత్రాంగం విద్యార్థుల అభివృద్ధికి అవసరమైన ప్రతి సదుపాయం కల్పించేందుకు కట్టుబడి ఉందని ఉందన్నారు, ఈ కార్యక్రమంలో ఖమ్మం%-%భద్రాద్రి రీజినల్ కోఆర్డినేటర్ అరుణ కుమారి, జిల్లా క్రీడా శాఖ అధికారి పరంధామ రెడ్డి, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థులు , సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన పోషణ మాసం ఉత్సవాలు

కల్లూరు అక్టోబర్16(ప్రజా జ్యోతి):
ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నెల రోజులుగా నిర్వహిస్తున్న పోషణ మాసం ఉత్సవాలు గురువారం చివరి రోజు ముగింపు ఉత్సవాలను నిర్వహిం చినట్లు కల్లూరు సెక్టార్ సూపర్వైజర్ సంధ్యారాణి తెలిపారు. కల్లూరు మండల పరిధిలోని తూర్పు లోకవరం, పడమర లోకవరం

అంగన్వాడీ కేంద్రాల్లో నిర్వహించిన పోషణ మాసం కార్యక్రమంలో సంధ్యారాణి మాట్లాడుతూ గ్రామపంచాయతీ పరిధిలో అంగన్వాడీ కేంద్రాలలో, సెక్టార్ పరిధిలోని కేంద్రాలలో గర్భిణీలు, బాలింతలు, తల్లులకు పోషకాహారం పై గృహ సందర్శనలు, ర్యాలీలు నిర్వహించి అవగాహన కల్పించామన్నారు. టీచర్లు స్వయంగా తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలు తయారు చేసి స్టాల్స్ లో ప్రదర్శించి చేసుకునే విధానం వివరించారు. చిన్నారులకు సామూహిక అన్నప్రాసన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యా యులు బద్రు నాయక్, ఉ పాధ్యాయులు షరీఫ్ అంగన్వాడీ టీచర్లు శ్రీ లక్ష్మీ,రుక్మిణి,లక్ష్మీ ఆయాలు రేఖా,మరియమ్మ తదితరులు పాల్గొన్నారు

డ్రగ్స్ రహిత సమాజానికి ప్రతి ఒక్కరూ సహకరించాలి

ఇల్లెందు, అక్టోబర్ 16, ప్రజాజ్యోతి:
భవిష్యత్తు తరానికి డ్రగ్స్ రహిత సమాజాన్ని అందించేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని ఇల్లెందు డిఎస్పి ఎన్.

చంద్రబాను కోరారు. గురువారం ఇల్లెందు పట్టణంలో పోలీస్ సబ్ డివిజన్ ఆధ్వర్యంలో డ్రగ్స్ పై యుద్ధం అనే నినాదంతో గోవింద్ సెంటర్ నుంచి జగదాంబ సెంటర్ వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ సమాజంలో డ్రగ్స్ తో యువత జీవితాలను నాశనం చేసుకుంటున్నారన్నారు. డ్రగ్స్ కు బానిసలై ఎంతోమంది తమ బంగారు భవిష్యత్తు, జీవితాలను అంధకారంగా మార్చుకున్నారని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు డ్రగ్స్ నివారణకు కఠినమైన చర్యలు తీసుకుంటున్నాయని, డ్రగ్స్ రవాణా, వాడకం నేరమని తెలిపారు. పాఠశాలలు, కళాశాలలో ఉపాధ్యాయులు, అధ్యాపకులు విద్యార్థుల నడవడికను ఎప్పటికప్పుడు గమనించి డ్రగ్స్ మహమ్మారికి బానిసలు కాకుండా అవగాహన కల్పించాలని, తల్లిదండ్రులు సైతం విద్యార్థుల పట్ల శ్రద్ధ వహించాలని సూచించారు. ఎక్కడైనా డ్రగ్స్ అమ్మకాలు, సేవిస్తున్నట్లు తెలిస్తే పోలీస్ అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు, టేకులపల్లి, గుండాల సిఐలు తాటిపాముల సురేష్, బత్తుల సత్యనారాయణ, టి. రవీందర్, ఎస్ఐలు సూర్య, హసీనా, రాజేందర్, శ్రీనివాస్ రెడ్డి, ఇల్లెందు మాజీ మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మడుగు సాంబమూర్తి, మండల రాము, భోళ్ల సూర్యం, నాయకులు జాఫర్, ఈసం లక్ష్మణ్, బండి ఆనంద్, సుమిత్ కోరి, అంకెపాక నవీన్, అరేం కిరణ్ కుమార్, సిపిఐ మండల కార్యదర్శి బొప్పిశెట్టి సత్యనారాయణ, నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మధ్యహ్నం భోజనంలో పురుగులు.. మఖ్తల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ముందు విద్యార్థులు నిరసన

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, అక్టోబర్ 16 (ప్రజా జ్యోతి):

మధ్యహ్నం భోజనంలో పురుగులు రావడంతో బంగారు అన్నం మీకా.. పురుగుల అన్నం మాకు అంటూ విద్యార్థినీ విద్యార్థులు, ఏబీవీపీ నాయకులు మఖ్తల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ముందు నిరసనకు దిగారు. నారాయణపేట జిల్లా మఖ్తల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మధ్యహ్నం భోజనంలో పురుగులు రావడంతో విద్యార్థులు అన్నాన్ని చెత్త కుప్పలో పారబోసి,నాణ్యమైన పురుగులు లేని ఆహారం తమకు అందించాలని డిమాండు చేస్తూ పాఠశాల ముందు ఏబీవీపీ నాయకులతో కలిసి బైఠాయించి విద్యార్థులు నిరసన

చేపట్టారు. తమకు నిన్న కూడా పురుగుల అన్నం వడ్డించారని, ఈరోజు కూడా యదావిధిగా పురుగుల అన్నం వడ్డిస్తే తాము ఆహారం ఎలా తీసుకోవాలని గంటన్నర పాటు పాఠశాల ముందు బైఠాయించి నిరసన కార్యక్రమం చేపట్టారు. అన్నంలో పురుగులు రావడం ఏంటని మధ్యాహ్న భోజనం కాంట్రాక్టర్ ను హెడ్మాస్టర్ ను అడగగా రెండు పురుగులకే ఇంత రాద్ధాంతం చేస్తే ఎలా అని కొట్టిపారేస్తున్నారని, విద్యార్థుల పట్ల అధికార యంత్రాంగం ఎంత నిర్లక్ష్యంగా ఉందో అన్న దానికి ఉదాహరణ ఈ పాఠశాల నిర్వాహకం చూస్తే తెలుస్తుందని, పాఠశాలలో గత రెండు రోజులుగా ఇలానే పురుగుల అన్నం, ఉడికి ఉడకని కూరలతో భోజనం పెడుతున్నారని విద్యార్థులు తమకు తెలిపేందుకు వస్తుంటే పాఠశాల ఉపాధ్యాయులు లోపలకు వెళ్ళండి అని విద్యార్థులను భయపెడుతున్నారని ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వినయ్ కుమార్ తెలిపారు. అన్నంలో పురుగులు రావడంతో పాఠశాల ముందు విద్యార్థులు నిరసన చేస్తున్నది తెలుసుకున్న మఖ్తల్ తహసీల్దార్ సతీష్ కుమార్,డీఎంసిఎస్ సైదులు పాఠశాల వద్దకు చేరుకొని అన్నను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని ఎందుకు అందించడం లేదని, పురుగుల అన్నం తినలేక విద్యార్థులు ఇబ్బంది పడుతుంటే వారిని ఉపాధ్యాయులు భయపెట్టడం ఏంటని పాఠశాల వద్దకు చేరుకున్న మఖ్తల్ తహసీల్దార్ సతీష్ కుమార్ డీఎంసిఎస్ సైదులుతో ఎబివిపి నాయకులు వాగ్వాదానికి

దిగారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన అధికారులు మరోసారి ఇలాంటివి పునరావృతం కాకుండా నాణ్యమైన పురుగులు లేని ఆహారాన్ని విద్యార్థులకు అందిస్తామని హామీ ఇవ్వడంతో విద్యార్థులు నిరసన విరమించారు.

18న తెలంగాణ బంద్‌ను బీసీలు విజయవంతం చేయాలి

నాంపల్లి, అక్టోబర్,16(ప్రజా జ్యోతి):

భారత రాజ్యాంగం ప్రసాదించిన హక్కులను నేటికి పొందలేకపోతున్న వర్గం బీసీ సామాజిక వర్గం, జనాభాలో ఎక్కువ మొత్తం 56శాతం ఉ

న్న బీసీలకు ఇంకా రాజ్యాంగ ఫలాలు అందకపోవడం దారుణమైన విషయమని బీజేవైఎం మండల అధ్యక్షుడు నాంపల్లి సతీష్ అన్నారు. విద్యా, ఉద్యోగ, రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా అన్ని రంగాలలో వెనుకబాటు తనం స్పష్టంగా కనిపిస్తుందన్నారు. ఈ పరిస్థితిని ఎవరో వచ్చి మార్చలేరు. "మేమెంతో మాకంత" అనే గళంతో మరో ఉద్యమానికి శ్రీకారం చుట్టడానికి సిద్ధం కావాలన్నారు.మన హక్కులను ప్రభుత్వాలకు తెలియజేయాల్సిన అవసరం వుంది. విద్యా , రవాణా, వ్యాపార సంస్థలు మన సమంజసమైన స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు మద్దతు పలుకుతూ సహకరించాలని కోరారు.

అక్టోబర్ 22 లోపు టీచింగ్ పోస్టులకు దరఖాస్తు సమర్పించాలి

జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి ముజాహిద్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జిల్లాలో నడుస్తున్న మైనార్టీ గురుకుల పాఠశాలలు, కళాశాలల నందు ఖాళీగా ఉన్న టీచింగ్ పోస్టులకు ఔట్ సోర్సింగ్ ప్రాతిపదికన పని చేయుటకు ఆసక్తి గల వారు అక్టోబర్ 22

లోపు దరఖాస్తు సమర్పించాలని జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి ఎం.డి. ముజాహిద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.సత్తుపల్లి బాయ్స్ నందు జనరల్ టిజిటి హిందీ, ఖమ్మం బాయ్స్ నందు జనరల్ జెఎల్ జువాలజీ, స్త్రీ అభ్యర్థులు మాత్రమే దరఖాస్తు చేసుకునేలా ఖమ్మం బాలికల జూనియర్ కళాశాల నందు జె.ఎల్. ఫిజిక్స్ పోస్ట్ లు ఖాళీగా ఉన్నాయని అన్నారు.జె.ఎల్, పిజిటి పోస్టులకు సంబంధిత సబ్జెక్టులో పీజీ 50 శాతం మార్కులతో పాటు బీ.ఈడీ. లో 50 శాతం మార్కులు, టి.జి.టి. హిందీ పోస్టుకు గ్రాడ్యుయేషన్ లో 50 శాతం, హెచ్.పి.టి. లో ఉత్తీర్ణత, టెట్ తప్పనిసరని, బోధన అనుభవం 3 సంవత్సరాలు ఉండి, అభ్యర్థులు ఖమ్మం జిల్లాకు చెందిన వారై ఉండాలని అన్నారు.అభ్యర్థుల తమ పూర్తి బయోడేటా, విద్యార్హతల సర్టిఫికెట్ ఫోటో కాపీలు, ఇతర పత్రాలతో సంబంధిత మైనారిటీ గురుకుల పాఠశాలలు, కళాశాలల నందు అక్టోబర్ 17 నుంచి అక్టోబర్ 22 సాయంత్రం 4.00 గంటల లోపు దరఖాస్తులు సమర్పించాలని, షార్ట్ లిస్ట్ అయినా అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించబడతాయని తెలిపారు.ఈ నియామకాలు పూర్తిగా ఔట్ సోర్సింగ్ ప్రాతిపదికన తాత్కాలికంగా ఉంటాయని,నియామక అధికారుల నిర్ణయం తుది నిర్ణయం అవుతుందని, అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

విలువలు మరిచి..

మొదటిపేజీ తరువాయి..

ఎంతవరకు సమంజసమని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. మైనర్లతో కొన్ని యూట్యూబ్ ఛానళ్లు చేస్తున్న ఇంటర్వ్యూలను ఉద్దేశిస్తూ ఎక్స్‌లో సజ్జనార్ పోస్ట్ పెట్టారు. చిన్నారులతో అసభ్యకరమైన కంటెంట్ చేస్తూ సభ్య సమాజానికి ఏం సందేశం ఇస్తున్నారని నిలదీశారు. చిన్నారులు, యువతకి స్ఫూర్తినిచ్చే, ఆదర్శంగా నిలిచే వ్యక్తులను ఇంటర్వ్యూలు చేసి సమాజాభివృద్ధికి దోహదం చేయండి. అంతేకానీ.. ఇలాంటి వీడియోలు



వారితో చేసి పిల్లలను పెడదోవ పట్టించవద్దు. గుర్తు పెట్టుకోండి.. ఇది బాలల హక్కుల ఉల్లంఘనే కాదు.. చట్టరీత్యా నేరం. ఇటువంటి చర్యలు పోక్సో, జువైనల్ జస్టిస్ చట్టాలను ఉల్లంఘించడమే అవుతుందని హెచ్చరించారు. పిల్లలను ఇలాంటి కంటెంట్‌లో భాగం చేయడం వారిని వేధించడం కిందికే వస్తుంది. మైనర్లతో ఈ తరహా కంటెంట్ చేసే వారిపట్ల పోలీస్‌శాఖ కఠినంగా వ్యవహరిస్తుంది. బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటుంది. తక్షణమే వీటిని తొలగించకున్నా.. భవిష్యత్తులో ఇలాంటి కంటెంట్ అప్‌లోడ్ చేసినా చట్టప్రకారం కేసులు నమోదు చేస్తాం అని కూడా హెచ్చరించారు. సోషల్ మీడియాలో ఇలాంటి వీడియోలు మీ దృష్టికి వస్తే వెంటనే రిపోర్టు చేయండి. స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వండి. హెల్ప్‌లైన్ నంబర్ 1930కి గానీ.. జాతీయ సైబర్ క్రైమ్ పోర్టల్‌లో ఫిర్యాదు చేయండని సూచించారు. తల్లిదండ్రులుగా పిల్లలను పెంచడం మాత్రమే కాదు.. వారి బాల్యం, మానసిక ఆరోగ్యం, భవిష్యత్తును కాపాడటం కూడా మీ బాధ్యతే అనే విషయం మరిచిపోవద్దని సజ్జనార్ పేర్కొన్నారు.

పెండింగ్ ఓటర్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి
- బి.ఎల్.ఓ. లకు గుర్తింపు కార్డులు పంపిణీ చేయాలి
- ఓటర్ ఐడి కార్డుల పంపిణీ వెంటనే పూర్తి చేయాలి
- ఓటరు జాబితా సంబంధించి పలు అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించిన సీఈఓ

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:

పెండింగ్ ఓటర్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి అన్నారు.జిల్లా కలెక్టర్లతో గురువారం రాష్ట్ర సీఈఓ సుదర్శన్ రెడ్డి, ఓటర్ జాబితా సంబంధించి పలు అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి ఇట్టి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.బూత్ స్థాయి అధికారుల నియామకం, నూతన ఓటర్లకు ఓటర్ కార్డుల పంపిణీ వంటి పలు అంశాలపై

కలెక్టర్ లకు సీఈఓ పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఓటర్ జాబితా సంబంధించి పెండింగ్ దరఖాస్తులు ఎక్కడైనా ఉంటే కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ పెట్టి వెంటనే పరిష్కరించాలని అన్నారు. ఎన్నికల కమీషన్ జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం పెండింగ్ ఫారం 6, 7, 8 దరఖాస్తులకు సంబంధించి, నోటీస్ పీరియడ్ జారీ చేసిన 7 రోజుల లోగా పరిష్కరించాలని అన్నారు. జిల్లాలో ప్రతి పోలింగ్ బూత్ కు బూత్ స్థాయి అధికారి (బి.ఎల్.ఓ.) నియామకం పూర్తి కావాలని, బిఎల్ఓ లకు ఐడి కార్డులు జారీ చేయాలని అన్నారు. నూతన ఓటర్లకు ఓటర్ ఐడి కార్డుల పంపిణీ ప్రక్రియ త్వరితగతిన పూర్తిచేయాలని అన్నారువీసీ అనంతరం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధికారులతో మాట్లాడుతూ స్పెషల్ ఇంటెన్సీవ్ రివిజన్ 2002 లో పేరు నమోదు కాకుండా మిస్ అయిన ఓటర్లు జిల్లాలో ఎంతమంది ఉంటారో పరిశీలించి నివేదిక తయారు చేయాలని అన్నారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ క్యాటగిరి బి, సి, డి ఫీల్డ్ లెవల్ పరిశీలించి రిక్వెస్ట్ చేసుకోవాలని అన్నారు.ఈ సమావేశంలో ఖమ్మం రెవెన్యూ డివిజన్ అధికారి నరసింహారావు, వైరా తహసీల్దార్ కెవి. శ్రీనివాసరావు, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ ఎం.ఏ. రాజు, డి.టి. అన్సారీ,అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

ఏకాభిప్రాయంతోనే డీసీసీ అధ్యక్షుడి ఎన్నిక అనిల్ కుమార్ యాదవ్

శేరిలింగంపల్లి,అక్టోబర్ 16 (ప్రజాజ్యోతి):

కాంగ్రెస్ పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసే దిశగా డీసీసీ అధ్యక్షుల నియామక ప్రక్రియ పూర్తిచేసే దిశగా సంఘటన్ సృజన్

అభియాన్ కార్యక్రమం శేరిలింగంపల్లి సమన్వయ కమిటీ సమావేశం ఎం. ఎస్.పి కన్వెన్షన్ హాల్ లో రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చల్లా నరసింహ రెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది, ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐసీసీ అబ్జర్వర్లు తమిళ్నాడు ఎం పి. రాబర్ట్ బ్రూస్,టీపీసీసీ ఉపాధ్యక్షులు కోటింరెడ్డి వినయ్ రెడ్డి,రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివ చరణ్ రెడ్డి, శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు అనిల్ కుమార్ యాదవ్,తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏఐసీసీ, టీపీసీసీ అబ్జర్వర్లు మాట్లాడుతూ జిల్లా కాంగ్రెస్ పార్టీ (డిసిసి) కొత్త అధ్యక్షుడి ఎంపిక కోసం అభిప్రాయాలు సేకరించేందుకు ఈ సమావేశానికి విచ్చేసామని తెలియజేశారు, నాయకుల, కార్యకర్తల అభిప్రాయాలను

సేకరించి ఈ నెల 22 న ఏఐసీసీకి నివేదిక అందిస్తామని తెలిపారు. అనంతరం సీనియర్ కాంగ్రెస్ నాయకులు అనిల్ కుమార్ యాదవ్ గారు మీడియాతో మాట్లాడుతూ... జిల్లా అధ్యక్షుడి ఎంపిక పూర్తి పారదర్శకంగా, అందరి అభిప్రాయం మేరకు, అన్ని అంశాలను పరిగణలకు తీసుకుని ఏఐసీసీ డీసీసీ అధ్యక్షుడి నియామకంపై తుది నిర్ణయం తీసుకుంటుందని తెలియజేశారు. అదేవిధంగా ఓట్ చోరీ అంశానికి సంబంధించి మాట్లాడుతూ...ఇప్పటికే లోక్ సభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ ఓట్ చోరీకి సంబంధించి ఆధారాలు బయటపెట్టిన, ఎలక్షన్ కమిషన్ చర్యలు తీసుకోకుండా బిజెపి కనుసన్నల్లో ఎన్నికల సంఘం పనిచేస్తుందన్నారు.2024 లోక్సభ ఎన్నికల్లో భాగంగా కర్ణాటక రాష్ట్రంలోని బెంగుళూరు సెంట్రల్ లోక్ సభ స్థానంలోని మహాదేవపుర అసెంబ్లీ సెగ్మెంట్లో ఒక లక్ష 250 ఓట్లు దొంగ ఓట్ల దొంగతనం జరిగిందని రాహుల్ గాంధీ ఆధారాలను బయటపెట్టిన, ఎన్నికల సంఘం చర్యలు తీసుకోకుండా, ఓట్ చోరిని బయటపెట్టిన రాహుల్ గాంధీ ని క్షమాపణ చెప్పాలని, అఫిడవిట్ ఇవ్వాలని ఎన్నికల సంఘం కోరడం దుర్మార్గమన్నారు, స్వయం ప్రతిపత్తి కలిగిన ఎన్నికల సంఘం బిజెపి చెప్పు చేతల్లో పనిచేస్తూ, ప్రజాస్వామ్యాన్ని కూనీ చేస్తుందన్నారు.బీసీ రిజర్వేషన్ల పై మాట్లాడుతూ... బిసి రిజర్వేషన్లను అడ్డుకోవడంలో ప్రధాన ముద్దాయిలు బిఆర్ఎస్ - బిజెపి పార్టీలని ధ్వజమెత్తారు, కులగణన చారిత్రాత్మక నిర్ణయమని, పారదర్శకంగా నిర్వహించామని, బిజెపి బిఆర్ఎస్ కలిసి బిసి రిజర్వేషన్లను అడ్డుకునే కుట్ర చేస్తున్నాయని విమర్శలు గుప్పించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో చేసిన బిల్లు గవర్నర్ దగ్గర పెండింగ్ లో ఉందని, తెలంగాణ శాసన సభ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపిన బిల్లును గవర్నర్ వద్ద ఆపింది బిజెపి ప్రభుత్వం కాదా అంటూ కిషన్ రెడ్డిని సూటిగా నిలదీశారు.

మీడియాకు ఎక్కి రచ్చ చేయవద్దు

మొదటిపేజీ తరువాయి..

సమాచారం. ఈ పరిణామాల నేపథ్యంలో హైదరాబాద్‌లో కొండా సురేఖ ఇంటికి పోలీసులు వెళ్లారు. సురేఖ నివాసంలో ఆమె మాజీ ఓఎస్డీ సుమంత్ ఉన్నారన్న సమాచారంతో మఫ్టీలో ఉన్న పోలీసులు అక్కడికి చేరుకున్నారు. మంత్రి కుమార్తె సుస్మిత వారిని ప్రశ్నించారు. ఈ క్రమంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ తమపై బురదజల్లేందుకు కాంగ్రెస్ పార్టీ పెద్దలే ఇవన్నీ చేయిస్తున్నారని ఆరోపించారు. తన తల్లిదండ్రులనే లక్ష్యంగా చేసుకుని కుట్రలు పన్నుతున్నారని అన్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో కొండా సురేఖతో మీనాక్షి నటరాజన్ మాట్లాడినట్లు తెలిసింది. ఈ వ్యవహారాన్ని ఇంతటితో సమసిపోయేట్లు చూద్దామని ఆమె చెప్పినట్లు సమాచారం. తాజా పరిణామాలపై కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్‌తో మంత్రి కొండా సురేఖ, ఆమె కుమార్తె సుస్మిత చర్చించారు. గత కొన్ని రోజులుగా తనకు సంబంధించి చోటు చేసుకుంటున్న పరిణామాలను వివరించారు. నిన్న రాత్రి తన ఇంటి వద్దకు పోలీసులు వచ్చిన సమయంలో చోటు చేసుకున్న డ్రామాను వారికి వివరించారు. భేటీ అనంతరం కొండా సురేఖ మీడియాతో మాట్లాడారు. నా సమస్య పరిష్కరించే దుకు ప్రయత్నిస్తామని హామీ ఇచ్చారు. సెటిల్ చేస్తామని పార్టీ పెద్దలు చెప్పారు. మిగిలిన విషయాలు వారే చూసుకుంటారని భరోసాతో వెళ్తున్నా అని మంత్రి సురేఖ తెలిపారు. గత కొన్ని రోజులుగా తనను, తన కుటుంబాన్ని టార్గెట్ చేసుకుని ఇబ్బంది పెడుతున్నారని నేతల వద్ద ప్రస్తావించినట్టు సమాచారం. దెక్కన్ సిమెంట్ యాజమాన్యం వ్యవహారంలో జరిగిన పరిణామాలు, వారితో జరిగిన చర్చలు, ఆ సంస్థ అక్రమాలు తదితర విషయాలన్నీ వివరించినట్లు తెలుస్తోంది. మీనాక్షి నటరాజన్‌ని తాను ఇవాళ కలిశానని చెప్పుకొచ్చారు మంత్రి సురేఖ. తాను చెప్పాల్సింది చెప్పానని తెలిపారు. జరుగుతున్న విషయాల గురించి కాంగ్రెస్ పెద్దలకు వివరించినట్లు చెప్పుకొచ్చారు. వాళ్లు ఏ నిర్ణయం తీసుకున్నా సరే పాటిస్తానని స్పష్టం చేశారు. తన ఆలోచనలు, ఇబ్బందులని కాంగ్రెస్ పెద్దలకు చెప్పానని వివరించారు మంత్రి కొండా సురేఖ.పార్టీ పెద్దలు కూర్చొని మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు మంత్రి పేర్కొన్నారు. జరిగిన విషయాలన్నింటినీ మీనాక్షి నటరాజన్ దృష్టికి తీసుకెళ్లానని.. భారం అంతా పార్టీ పెద్దలపైనే ఉంచానని స్పష్టం చేశారు. విచారణ చేసి త్వరలో నిర్ణయం చెబుతామని పార్టీ పెద్దలు చెప్పారని పేర్కొన్నారు. పెద్దలు ఏ నిర్ణయం తీసుకున్నా.. వారు ఇచ్చే ఆదేశాలను పాటిస్తానని మంత్రి కొండా సురేఖ స్పష్టం చేశారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్ పదవికి పోటీ చేస్తా

గ్రామ ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా పనిచేస్తా మాజీ ఉపసర్పంచ్ రమేష్ ముదిరాజ్

వర్గల్ ప్రజా జ్యోతి: వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో జిల్లా కాంగ్రెస్ అధిష్టానం సర్పంచ్ పోటీకి అవకాశం కల్పిస్తే తాను సర్పంచ్ పదవికి పోటీ చేశానని మాజీ ఉప సర్పంచ్ రమేష్ ముదిరాజ్ అన్నారు గురువారం వర్గల్ మండల కేంద్రంలో మాజీ ఉపసర్పంచ్

రమేష్ ముదిరాజ్ ప్రజా జ్యోతి ప్రతినిధితో మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా గ్రామంలో తనకున్న సంపాదనలు కొంత భాగం నిరు పేదలైన ఆడపిల్లల పెళ్లిళ్లకు పుస్తె మట్టెలు అనారోగ్యం పాలైన వారికి ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని అంతేకాకుండా నూతన దేవాలయ నిర్మాణానికి మరియు దేవాలయ వార్షికోత్సవం లకు తనకు తోచిన విధంగా ఆర్థిక సాయం చేశానని అన్నారు వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మరియు మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి తనకి సర్పంచ్ పదవికి టికెట్ కేటాయిస్తే సర్పంచ్ పదవికి పోటీ చేస్తానని ఆయన అన్నారు గత ఐదు సంవత్సరాలు ఉప సర్పంచ్ గా పనిచేసిన అనుభవం ఉందన్నారు గ్రామ ప్రతి సమస్యను తమసమస్యగా భావించి సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేస్తానని తెలిపారు ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం రెండు సంవత్సరాల పాలనలో రాష్ట్రాన్ని ఎంతో అభివృద్ధి వైపు కృషి చేస్తుందని ఆయన కొనియాడారు ఆరు గ్యారెంటీ పథకాలు అమలు చేయడం వల్ల తెలంగాణ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని వారన్నారు.

ట్రంప్‌కు లొంగిపోయిన మోడీ

పదేపదే ప్రశంసలే ఇందుకు నిదర్శనం ఎక్స్ వేదికగా విపక్షనేత రాహుల్ విమర్శలు

న్యూఢిల్లీ,అక్టోబర్16(ప్రజాజ్యోతి):

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హెచ్చరికలకు ప్రధాని మోడీ లొంగిపోయారని విపక్షనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. భారత్ రష్యా నుంచి చమురు కొనుగోలు చేయొద్దని, చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిస్తున్నా, మోడీ నుంచి సమాధానం లేదన్నారు. ఈ బెదిరింపు చర్యల్లో భాగంగానే అమెరికా భారత్‌పై పెద్దఎత్తున సుంకాల్ని విధించిన సంగతి తెలిసిందేనన్నారు. ఈ నేపథ్యంలో భారత్ అమెరికాకు తలొగ్గి రష్యా నుంచి ఆయిల్‌ని కొనుగోలును నిలిపివేస్తున్నట్లు తనకు హామీ ఇచ్చిందని అమెరికా అధ్యక్షుడు వ్యాఖ్యానించారు. ట్రంప్ వ్యాఖ్యలపై లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ అభ్యంతరం వ్యక్తం చేశారు. ట్రంప్‌కి మోడీ భయపడిపోయారని రాహుల్ ఆరోపించారు. దీనికి తాజా సంఘటనలే తార్కాణమని రాహుల్ ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. భారత్ రష్యా నుంచి ఆయిల్ కొనుగోలు చేయదని ట్రంప్ నిర్ణయానికి మోడీ అనుమతించడం,. భారత్‌పై వివాదాస్పద వ్యాఖ్యలు ట్రంప్ చేస్తున్నప్పటికీ.. ప్రధాని మోడీ ట్రంప్‌కి పదేపదే అభినందనలు తెలుపుతూ సందేశాలు పంపడం ఏమిటన్నారు. ఆర్థికమంత్రి అమెరికా పర్యటనను రద్దు చేసుకోవడం, ఈజిప్ట్ షర్మ్ ఎల్ షేక్‌లో జరిగిన గాజా శాంతి శిఖరాగ్ర సమావేశానికి హాజరుకాకపోవడం,ఆపరేషన్ సింధూర్ సమయంలో ట్రంప్ జోక్యం చేసుకుని యుద్ధాన్ని ఆపానని చెబుతున్నప్పటికీ మోడీ నోరెత్తకపోవడం... ఆ వ్యాఖ్యల్ని విభేదించకపోవడం వంటి చర్యల్ని చూస్తే.. మోడీ ట్రంప్‌కి భయపడిపోయారని తెలుస్తోందని రాహుల్ ఎక్స్ పోస్టులో ప్రధానిని విమర్శించారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industria
Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967